
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 114, పేజీలు : 12 వెల : 6.50

బైడెన్ హత్యకు ఆరు నెలలుగా ప్లాన్?

మణిపూర్‌లో మళ్లీ హింస : ఒకరు మృతి

9లో



## కొత్తపార్లమెంట్‌లో రాజదండం

**న్యూఢిల్లీ, మే 24:** ఆదివారం ప్రారంభం కానున్న కొత్త పార్లమెంట్ భవనం సరికొత్త ప్రత్యేకతను సంతరించుకోనుంది. ఆ ప్రారంభోత్సవ వేడుకలో భాగంగా ప్రధాని మోడీ ఒక బంగారు రాజదండాన్ని స్పీకర్ కుర్చీ సమీపంలో ఆవిష్కరించనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెల్లడించారు. అలాగే దానికున్న చారిత్రక ప్రాధాన్యతను వెల్లడించారు. బ్రిటిషర్లు, భారతీయు మధ్య జరిగిన అధికార బదిలీకి ఆ రాజదండం నిదర్శనమని గుర్తుచేశారు. దానిని బ్రిటిష్ ఇండియా చివరి వైస్రాయ్ అయిన లార్డ్ మౌంట్‌బాటెన్, స్వతంత్ర భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు అందించారని చెప్పారు. ఆ రాజదండాన్ని సెంగోల్ అంటారన్నారు. తమిళ పదమైన సెమ్మాయ్ నుంచి వచ్చిందని వెల్లడించారు. ఆంగ్లేయుల పాలన ముగిసి, భారత్‌కు స్వాతంత్ర్యం ప్రకటించే ముందు మౌంట్‌బాటెన్, ≫2

## తెలుగు రాష్ట్రాల్లో ఐటి సోదాలు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో బుధవారం నాడు ఐటి సోదాలు జరిగాయి. రియల్ ఎస్టేట్, ఫార్మా కంపెనీలలో అక్రమాలను టార్గెట్ చేసిన ఐటి అధికారులు ఈసోదాలు నిర్వహించారు. తెలంగాణలో కోహినూర్ ఇన్‌ఫ్రా అనే రియల్ ఎస్టేట్ కంపెనీపై ఒడిషా, తెలంగాణకు చెందిన ఐటి అధికారులు 30 బృందాలుగావిడిపోయి సోదాలు నిర్వహించారు. శివార్లలోని అత్తాపూర్‌లో ఈ సంస్థకు ప్రధాన కార్యాలయంవుంది. నిర్మాణ రంగంలో ఈ సంస్థ పలు కీలక ప్రాజెక్టులను చేబట్టింది. అయితే ఆదాయపు పన్ను చెల్లించడంలో ఈ సంస్థ అవకతవకలకు పాల్పడినట్లు తేలడంతో ఐటి అధికారులు దాడులు నిర్వహించినట్లు తెలిసింది. ఇదే సమయంలో ఈ సంస్థలో అనేక ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు కూడా ఐటి అధికారులు గుర్తించారు. ఈ సంస్థకు అత్తాపూర్‌తోపాటు కొండాపూర్, శాస్త్రీపురం, బంజారాహిల్స్, శంషాబాద్‌లలో కార్యాలయాలు వుండగా అక్కడ కూడా ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల సందర్భంగా ఐటి అధికారులు పెద్ద ఎత్తున డాక్యుమెంట్లను జప్తు చేశారు. దీంతో పాటు కొంత నగదును కూడా జప్తు చేసినట్లు తెలిసింది.

**వైజాగ్‌లో ఫార్మా కంపెనీలపై దాడులు**

ఇదిలావుండగా తెలంగాణలో కోహినూర్ రియల్ ఎస్టేట్ కంపెనీపై దాడులు చేసిన ఐటి అధి కారులు వైజాగ్‌లో ఫార్మా కంపెనిలో సోదాలు చేశారు. వైజాగ్‌లోపి పలు ఫార్మా కంపెనీలలో అవకతవకలు జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు ఐటి అధికారులు దాడులు నిర్వహించారు. ఫార్మా కంపెనీలతో పాటు వాటి డైరక్టర్ల ఇళ్లలోనూ ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు.

## దాడికి మరో మహమ్మారి రెడీ!

**న్యూయార్క్, మే 24:** మరో మహమ్మారిని ఎదుర్కోవడానికి ప్రపంచం సిద్ధంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అధ్నామ్ ఘ్యాబ్రియోసిస్ హెచ్చరికలు చేశారు. రాబోయే మహమ్మారి కొవిడ్ 19 కంటే ఘోరమైంది కావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. కరోనా కేసులు ప్రపంచవ్యాప్తంగా కొంత తగ్గుముఖం పట్టిన సమయంలో డబ్ల్యుహెచ్ఒ అధ్యక్షుడు ఇటువంటి హెచ్చరికలు చేయడం గమనార్హం. అయితే కరోనాను గ్లోబల్ హెల్త్ ఎమరెజన్సీ పరిధి నుంచి తొలగించినా కొవిడ్ ముప్పు ముగిసిపోలేదని ఆయన హెచ్చరించారు. 76వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సందర్భంగా నివేదికను సమర్పించిన డబ్ల్యుహెచ్ఒ చీఫ్ కొవిడ్ 19 గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీకి ముగింపు ప్రపంచ ఆరోగ్యానికి ముప్పుగా ఉన్న కరోనాకు ముగింపు కాదు. కొత్తగా వైరస్ వ్యాప్తి, మరణాల పెరుగుదలకు కారణమయ్యే మరో వేరియంట్ ముప్పు ఇంకా మిగిలే ఉంది. ప్రాణాంతకమైన సంభావ్య ≫2



బుధవారం సిడ్నీలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్

## టి20 వేగంతో మన మైత్రీ బంధం

### ఉమ్మడి మీడియా సమావేశంలో ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా పిఎం ఆల్బనీస్

### ప్రపంచకప్ టోర్నమెంట్‌కు రావాలని ఆల్బనీస్‌ను ఆహ్వానించిన మోడీ

**సిడ్నీ,మే 24:** భారత్ ఆస్ట్రేలియా మధ్య సంబంధాలు టి20 తరహాలో వేగంగా వృద్ధిచెందుతున్నాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఆస్ట్రేలియాలో తన చివరిరోజు పర్యటన సందర్భంగా జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో మోడీతోపాటుగా ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోని ఆల్బనీస్‌కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగ ఆమోడీ మాట్లాడుతూ రెండుదేశాల సంబంధాలు టి20 తరహాలో శరవేగంగా వృద్ధిచెందుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రధానిమోడీ ఆస్ట్రేలియా ప్రధానిని భారత్‌కు ఆహ్వానించారు. ఈ ఏడాది భారత్‌లో నిర్వహించనున్న ప్రపంచ కప్ టోర్నమెంట్‌కు ప్రధానితోపాటు ఆసీస్ ఫ్యాన్స్ కూడా రావాలని ఆయన విజ్ఞప్తిచేసారు. ఆస్ట్రేలియా ప్రధాని భారత్‌లో పర్యటించిన రెండునెలలకే తాను ఆస్ట్రేలియాకు వచ్చానని, ఈదేశప్రధానితో తాను ఆరోసారి భేటీ అవుతున్నట్లు తెలిపారు. రెండు దేశాలమధ్య విస్తృత ప్రాతిపదికన జరుగుతున్న చర్చలు, సంబంధాలకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచక్రికెట్‌టోర్నీని వీక్షించడంతో పాటు భారత్‌లో అట్టహాసంగా జరిగే దీపావళి వేడుకలు కూడా వీక్షించవచ్చని మోడీ పిలుపునిచ్చారు.

రెండుదేశాలమధ్య సంబంధాలు కేవలం తమకు మాత్రమే పరిమితం కాలేదని, ప్రాంతీయ స్థిరత్వం, శాంతి, ప్రపంచ సంక్షేమం శ్రేయస్సును కూడా కాంక్షించేవిధంగా ఉన్నాయన్నారు. గత ఏడాదే భారత్ ఆస్ట్రేలియాలు ఆర్థిక సహకారం, వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేసాయి. అలాగే రెండు వైపులా సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంపైనా కసరత్తులుచేస్తున్నాయని మోడీ చెప్పారు. రెండు దేశాల మిలిటరీస్థావరాలను రవాణాకు అనుగుణంగా వినియోగించుకునేందుకు ≫2

# టార్గెట్ 175/175

### ప్రజలమధ్య సమన్వయం, జవాబుదారీతనంతో ఉండండి

### రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలకు సిఎం జగన్ కీలక ఆదేశాలు

### ప్రజలకు అభివృద్ధిని వివరించండి, విపక్షాల ఎత్తుగడలను తిప్పికొట్టండి

### దేశంలో అత్యంత పెద్ద ఆర్థిక నేరం స్కిల్‌డెవలప్‌మెంట్ స్కాం

### ఈ కుంభకోణానికి కీలక సూత్రదారి చంద్రబాబు



**విజయవాడ,మే24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల మధ్యలో ఉన్నప్పుడు రాష్ట్ర మంత్రులు,ఎంఎల్‌ఏలు అత్యంత సమన్వయంతో వ్యవహరించాలని సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు, ప్రారంభోత్సవాలు, పరామర్శల సందర్భంలో సహనంతో ప్రజలు అడిగే ప్రశ్నలకు జవాబుదారీతనంతో ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. విపక్షాలు, వాటి అనుకూల మాధ్యమాలు వేసే ఎత్తుగడలను సమర్ధవంతంగా తిప్పికొట్టాలన్నారు. గత ప్రభుత్వ హయంలో జరిగిన అక్రమాలు, మోసాలు ఆర్థిక నేరాలను ప్రజలకు వివరించాలన్నారు.ఇప్పటికే వారు చేసిన కుంభ కోణాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్న క్రమంలో మనం ప్రజలకు ఈ అంశాలను వివరించాలన్నారు.గడప,గడపకు కార్యక్రమం,జగనన్నకు చెబుదాం వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామన్నారు.ఈ సందర్భంలో విపక్షాలు కొన్ని చోట్ల వ్యవహరించిన తీరును గుర్తుంచుకోవాలన్నారు.మనం ప్రజలను నమ్ముకున్నాం,వారికి ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాం,అందుకు వారికి మనపై విశ్వసనీయత ఉందన్నారు. ఎపిలో గత సార్వత్రిక ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి,నిన్నటికి నాలుగేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా సిఎం జగన్ ట్విటరు వేదికగా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ నేపథ్యంలోనే ఆయన ప్రత్యేకంగా ఎంఎల్‌ఏలను, మంత్రులకు సందేశాలను పంపుతున్నారు. వారి బాధ్యతలను వివరిస్తున్నారు.ప్రతి ఎంఎల్‌ఏ,మంత్రి,ఎంపీ,ఎంఎల్‌సీకి ఈ సందేశం అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్గాలు తెలిపాయి.

సిఎం జగన్ తనసందేశంలో గత ఎన్నికల్లో ప్రజలు మన పక్షాన నిలిచారు.మనం నవరత్నాలను ఎన్నికల ప్రణాళికగా ప్రజల ముందు ఉంచాం, పాదయాత్రలో ఒక్క అవకాశం ఇస్తే పరిపాలన ఎలా ఉంటుందో చేసి చూపిస్తామని తెలిపామన్నారు. దేవునిదయ, ప్రజల దీవెనతో 175 స్థానాల్లో ఏకంగా 151 అసెంబ్లీ స్థానాలను, 22 ఏంపీ సీట్లును సాధించామన్నారు. ఇప్పుడు మనం వారికిచ్చిన వాగ్దానాలల్లో 98.4శాతం హామీలను అమలు చేసామన్నారు. ప్రజలు మన నుంచి ఇంకా మంచి జరుగుతుందని చూస్తారు.వారి అండతో చేద్దాం, మనం చేస్తాం కాబట్టే అడుగుతారు.ఈ సందర్భాల్లో మనం జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి లబ్దిదారుడి,మనం ప్రయోజనం కలిగించామన్నారు.ఎవ్వరైనా మిగిలి ఉంటే వారి అవకాశం కల్పిస్తున్నామన్నారు.మనం మంచి చేసాం కాబట్టే ధైర్యంగా ప్రతి గడపకు వెళ్లి, ధైర్యంగా మనం చేసిన పనులను,అందించిన పథకాలను వివరిస్తున్నామన్నారు.ప్రజలు నుంచి అపూర్వమైన మద్దతు లభిస్తుందన్నారు.గతంలో అభివృద్ధి పేరిట ప్రజలను వంచించిన దుష్టశక్తులు మనపై విషప్రచారానికి దిగుతున్నాయి.వాటిని తిప్పికొట్టాలన్నారు. అమరావతి భూముల వ్యవహరంలో వారు చేసిన అరాచకాలు ప్రజలు గమనించారన్నారు. అక్కడ మనం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే న్యాయస్థానాలకు వెళ్లి చెంపదెబ్బలు తిన్నారన్నారు. కులం,మతం,పార్టీ అనే తేడా లేకుండా సంక్షేమ పథకాలను అర్హులైన అందరికి అందిస్తున్నామన్నారు. అందుకే వారు మనలను అభినందిస్తున్నారన్నారు. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో జరిగిన అన్యాయాలు వారు మరువలేదన్నారు. వచ్చే జనవరి1 నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ.3000లకు పెంచుతామన్నారు. బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు కీలక రాజకీయ పదవులు కట్టబెట్టిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు.ఈ విషయం ప్రజలకు గట్టిగా చెప్పాలన్నారు.

రాష్ట్రానికి కీలకమైన పోలవరం ప్రాజెక్టును మనం నిర్మిస్తున్నామన్నారు.కచ్చితంగా మన ప్రభుత్వమే ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తుందన్నారు.కడప స్టీల్ ప్లాంట్‌ను, బోగాపురం ఎయిర్ పోర్టు, మచిలీపట్టణం, రామయపట్టణం,మూలపేట పోర్టులను మనం అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. దేశంలోఅత్యంత ప్రయోజనాత్మక కార్యక్రమంగా గ్రామ, వార్డు సచివాలయ ≫2



బుధవారం కొవ్వూరులో విద్యాదీవెన కార్యక్రమంలో విద్యార్థులను ఆశీర్వదిస్తున్న సిఎం జగన్

## పేద విద్యార్థుల భవితకు కొత్త దిశ

- 9.95 లక్షల మంది విద్యార్థులకు రూ. 703 కోట్లు
- పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్
- కొవ్వూరులో బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో జమ

**రాజమహేంద్రవరం బ్యూరో, మే 24, ప్రభాతవార్త:** మే నెలలో మండే ఎండలోనూ, చెక్కుచెదరని చిరునవ్వులతో, చక్కటి ఆప్యాయతల మధ్య ఇంతటి ప్రేమానురాగాలు చూపిస్తున్న ప్రతీ అక్కకూ, చెల్లెమ్మకూ, ప్రతీ అవ్వకూ, తాతకూ, ప్రతీ స్నేహితుడికి, సోదరుడికి హృదయ పూర్వక కృతజ్ఞతలు. ఈ రోజు దేవుడి దయ మీ అందరి చల్లని దీవెనలతతో కొవ్వూరులో మరో మంచి కార్యక్రమం జరుపుకుంటున్నాం. దాదాపుగా 9.95 లక్షల మంది పిల్లలకు వారి పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్ డబ్బు దాదాపు రూ.703 కోట్లను 8,91,180 మంది వారి తల్లుల ఖాతాల్లోకి నేరుగా జమచేస్తున్నాం అని జగనన్న విద్యా దీవెన.. వసతి దీవెనతో పేద విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగిన రాష్ట్ర వ్యాప్త జగనన్న విద్యాదీవెన పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

**పేదరికాన్ని జయించాలన్నదే నా తపన..**

మన సమాజంలో తరతరాలుగా పేదరికంలో మగ్గిపోతున్న కుటుంబాలు చాలా ఉన్నాయన్నారు. తరతరాలుగా పేదరికంతో మగ్గిపోతున్న వెనుకబడిన కులాల కుటుంబాల తలరాతలు మారాలని, ఆ కుటుంబాలు పేదరికం నుంచి బయటకు రావాలని, ఆ ప్రతి కుటుంబం నుంచి ఒక ఇంజనీర్, ఒక డాక్టర్ , ఒక కలెక్టర్ వంటి పెద్ద చదువులతో పిల్లలు బయటకు రావాలని, మంచి ఉద్యోగాలు చేసి పేదరికం సంకెళ్ల తెరచుకుని దాన్నుంచి బయటపడాలని, దానికి చదువు ఒక్కటే మార్గమని ఈ నాలుగేళ్ల మన పాలనలో మీ వాడిగా అడుగులు వేశానన్నారు. పేదరికంలో మగ్గిపోతున్న నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నా నిరుపేద వర్గాలు సామాజి కంగానూ, ఆర్థికంగానూ గట్టిగా నిలబడాలంటే వారి పట్ల ఉన్న వివక్ష సంకెళ్లను తెరచుకోవాలంటే అందుకు చదువు ఒక్కటే మార్గమని, గతంలో చాలా మంది గొప్పవాళ్లు చెప్పారు.. బాబా సాహెబ్ అంబేద్కర్, సావిత్రి బాయి పూలే, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఇలా ఏ గొప్ప వ్యక్తిని తీసుకున్నా వారి నోటిలోంచి వచ్చే మాట. వివక్ష పోవాలన్నా, పేదరికం పోవాలన్నా చదువు అనేది గొప్ప అస్త్రం అన్నమాట వినిపిస్తుందన్నారు. ఈ రోజు అలాంటి చదువులు విప్లవం దిశగా మార్పులు వచ్చేటట్టుగా మన రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా అడుగులు వేశామన్నారు. జనవరి-ఫిబ్రవరి- మార్చి త్రైమాసికానికి సంబంధించి 9.95 లక్షల మంది పిల్లలకు పూర్తి ఫీజు ≫2



## బెయిలా.. జైలా?

### అవినాష్ కేసులో నేడు కీలక పరిణామాలు

### తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ విచారణ

### బెయిల్ వస్తుందన్న ధీమాలో అవినాష్ వర్గం

### బెయిల్ రాకపోతే అరెస్ట్ తప్పదంటున్న అధికారులు

### అవినాష్ తప్పు చేయలేదంటున్న వైయస్ సోదరి విమలమ్మ

**కర్నూలు, మే 24, ప్రభాతవార్త :** అవినాష్ రెడ్డి జైలుకు వెళ్తాడా.. బెయిల్ పై బయట తిరుగుతాడా అన్న విషయానికి గురువారంతో స్పష్టత రానుంది. సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలతోనే బెయిల్‌పై అవినాష్ వర్గంలో ఆశలు పెరిగాయి. అరెస్టు విషయంలో సిబిఐ అధికారుల వెనక్కి తగ్గారు. ఇప్పటి వరకు అవినాష్ రెడ్డిని అరెస్టు కాకుండా అడ్డుపడిన వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు చిన్నగా ఇంటిముఖం పడుతున్నారు. అంతేగాక గురువారం మధ్యాహ్నానికి బెయిల్ వచ్చేస్తుంది. ఈ హైడ్రామాకు తెరపడుతుంది అన్న కోణంలో ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి సోదరి విమలమ్మ కర్నూలుకు వచ్చారు. ప్రెస్‌మీట్‌పెట్టి విలేకరులతో మాట్లాడారు. తమ కుటుంబం సమస్యల్లో ఉందన్నారు. వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారు బయట తురుగుతున్నారని అవినాష్ కుటుంబాన్ని బలి చేస్తున్నారని ఆమె వాపోయారు. ఇక ఆస్పత్రి వద్ద తమ స్వామి భక్తి ప్రదిర్శిచుకుంటున్న నాయకులు సైతం సిబీఐ పట్ల వ్యతిరేకత చూపుతూ మాట్లా డారు. కర్నూలు నగర మేయర్ ఒకడుగు ముందుకు వేసి మీడియా చేసిన అనవ ≫11



## బహిష్కరిస్తున్నాం

### 19 విపక్షాల ఉమ్మడి ప్రకటన


### వివాదంగా మారిన కొత్త పార్లమెంటు ప్రారంభోత్సవ కార్యక్రమం

**న్యూఢిల్లీ, మే 24:** పార్లమెంట్ నూతన భవనాన్ని రాజ్యాంగ అధినేతగా రాష్ట్రపతి కాకుండా ప్రధానమంత్రి ప్రారంభించడాన్ని ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. దీనిపై మొదలైన రాజకీయ రగడ మరోస్థాయికి చేరింది. ఈ నెల 28న జరగబోయే ప్రారంభోత్సవాన్ని బహిష్కరిస్తూ 19 విపక్ష పార్టీలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. పార్లమెంట్ కొత్త భవనాన్ని రాష్ట్రపతితో కాకుండా ప్రధాని మోడీ ప్రారంభించనుండటం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే. ఈ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని ఉల్లంఘించడం కిందికే వస్తుంది. ఈ అప్రజాస్వామిక చర్యలు ప్రధాని మోడీకి కొత్తేం కాదు. పార్లమెంట్‌లో విపక్ష నేతలు భారత ప్రజల సమస్యలను లేవనెత్తిన ≫2

## బిసిల అజెండాతో ముందుకు


### అమరావతి అభివృద్ధిపై చిత్తశుద్ధితో పని చేస్తున్నాం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



**అనంతపురం, మే 24 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో అమరావతి ప్రాంతంపై కమిట్‌మెంట్‌తో పని చేస్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతాపార్టీ మాత్రమేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా అనంతపురం నగరానికి విచ్చేసిన ఆయన నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిసి కార్పోరేషన్ల ద్వారా బిసిలకు చేకూరిన అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్థిక అభివృద్ధి కోసమై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 10వేల కోట్ల ఆర్థిక ప్యాకేజీలలో బిసి కార్పోరేషన్లకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి ఆర్థిక బలోపేతంచేయాలని ఆయన సూచించారు. అంతేకాకుండా బిసి కార్పోరేషన్ల ద్వారా హాస్టళ్లకు కోడిగుడ్ల, నిత్యవసర సరఫరాల వంటి కాంట్రాక్టులను బిసి కార్పోరేషన్ ద్వారాచేపట్టడం వల్ల బిసి కార్పోరేషన్లు బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. అదే విధంగా మైనార్టీల కోసం ప్రత్యేకంగా రిజర్వేషన్లు అమలు చేయడం వల్ల బిసిలకు నష్టం చేకూరుతోందన్నారు. రాష్ట్రంలో కడపతోపాటు పలు ప్రాతాల్లో బిసిలకు రిజర్వేషన్లు అయిన స్థానాల్లో మైనార్టీలకు అవకాశం కల్పించారని, తద్వారా బిసిలకు రాజకీయ ప్రాధాన్యత తగ్గిందని ఆయన అన్నారు.

బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని సవరించాలని మైనార్టీలను సంతృప్తి పరిచేందుకు బిసిలకు అన్యాయం చేయడం తగదన్నారు. అలాగే సంచార జాతుల కులగణన చేపట్టి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిధులువిడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమరావతి రాజధాని ఉండాలన్న భావనతో రాష్ట్రంలోని పార్టీలు ఆందోళనలు పోరాటాలు చేస్తున్నాయన్నారు. అయితే అమరావతి రాజధానిపై కమిట్‌మెంట్‌తో పని చేస్తున్నది భారతీయ జనతాపార్టీ మాత్రమే ≫2



బుధవారం సిడ్నీలో ఆస్ట్రేలియా గవర్నర్ జనరల్ డేవిడ్ హర్లీతో భేటీ అయిన ప్రధాని మోడీ

## టార్గెట్ 175/175

≫ వ్యవస్థను తీసుకుని వచ్చామన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే తెచ్చామన్నారు. వార్డు సచివాలయ కార్యకర్తల వ్యవస్థ ప్రయోజనకరంగా నిలిచింద న్నారు. జిల్లా పునర్వ్యవస్థీకరణతో పరిపాలన వికేంద్రీకరణ జరుగుతుందన్నారు. ప్రజ లకు మరింతగా సేవలు అందాలంటే పరి పాలనా వికేంద్రీకరణ ముఖ్యమని మనం భావించామ న్నారు. ప్రజలకు గతంలో జరిగిన అన్యాయం మళ్లీ జరుగకూడదన్నారు. పరిపాలన వికేంద్రీకరణ మన ప్రభుత్వ లక్ష్యమన్నారు. మూడు రాజధానుల నినాదంతోనే మనం ప్రజల మధ్యకు వెళ్తామన్నారు. ఇలా ఎందుకు మనం నిర్ణయం తీసుకున్నామో ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మన లక్ష్యం 175కి 175 సీట్లు సాధించడం, ఆ దిశలోనే ముందుకు సాగుదామన్నారు. ప్రజలతో నాయ కులకు, మంత్రులకు అత్యంత చనువు ఉండవచ్చు, వారితో ఆ చనువుతో మాట్లాడే సందర్భంలో కొన్ని గుంట నక్కల వంటి శక్తులు వాటిని వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయి. వాటిని గమనించుకుంటూ ముందుకు పోవాలన్నారు. గత ప్రభుత్వంలో అమరావతి భూములస్కామ్‌తో పాటు అనేక అక్రమాలు జరిగాయన్నారు. వారి అవినీతికి నిదర్శనంగా స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ఒక్కటి చాలు ప్రజలకు వివరించడానికి, ఈ స్కామ్‌లో ప్రభుత్వ సొమ్ము రూ.371కోట్లు దోచుకున్నార న్నారు, దేశ చరిత్రలోను ఈ స్కామ్ అతి పెద్దదన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు దోపిడి విజన్ కనిపిస్తోందన్నారు.

## రాజదండం

≫ నెహ్రూకు మధ్య జరిగిన చర్చ ఈ రాజదండం ఏర్పాటుకు దారితీసింది. బ్రిటిషర్ల నుంచి భారతీయులకు అధికార బదిలీకి గుర్తుగా ఏం చేద్దామని మౌంట్‌బాటెన్ నెహ్రూను ప్రశ్నించారట. వెంటనే నెహ్రూ పక్కనే ఉన్న రాజగోపాలాచారి భారతదేశమపు మొదటి, చివరి భారతీయ గవర్నర్ జనరల్ వైపు తిరిగి సలహా కోరారు. అప్పుడు రాజాజీ తమిళ సంప్రదాయంలో ఉన్న ఒక విధానాన్ని వివరించారు. కొత్త రాజు బాధ్యతలు చేపట్టే సమయంలో ప్రధాన పూజారి దానిని ఆయనకు అందచేసే సంప్రదాయం ఉందని తెలి పారు. చోళులు దానిని అనుసరించారని వెల్లడిం చారు. దాంతో ఆ రాజదండాన్ని తయారుచేసే పనిని నెహ్రూ రాజాజీకి అప్పగిం చారు. అందు కోసం రాజగోపాలాచారి తిరువడుతురై అధీనంను సంప్రదించారు. రాజదండం తయారీలో సహకరిం చేందుకు అంగీకరించిన మఠాధిపతులు మద్రాస్ లోని స్వర్ణకారుడి చేత దానిని సిద్ధం చేయిం చారు. దాని పొడవు అయిదు అడుగులు ఉండగా పై భాగంలో నంది చిహ్నాన్ని అమర్చారు. న్యాయా నికి ప్రతీకంగా ఈ ఏర్పాటు చేశారు. ఆ మఠానికి చెందిన స్వామిజీ ఒకరు ఆ దండాన్ని మొదట మౌంట్‌బాటెన్‌కు అందించి దానిని తిరిగి వెనక్కి తీసుకున్నారట. ఆ తర్వాత గంగాజలంతో శుద్ధిచేసి, నెహ్రూ వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారట. అర్ధరాత్రి స్వాతంత్ర్య ప్రకటన చేయడానికి 15 నిమిషాల ముందు దానిని భారత నూతన ప్రధానికి అందచేశారట. ఆ ప్రక్రియ జరుగుతున్నంతసేపు ప్రత్యేకంగా రూపొందించిన ఒక పాటను ఆలపిం చారట. ఈ రాజదండం చరిత్ర, ప్రాధాన్యత చాలా మందికి తెలియదని అమిత్ షా అన్నారు.

# పేద విద్యార్థుల భవితకు కొత్త దిశ

≫ రియంబర్స్‌మెంట్ డబ్బులు రూ.703 కోట్లను 8.91 లక్షల మంది తల్లుల ఖాతాల్లోకి ఇప్పుడు డబ్బు జమచేస్తున్నామన్నారు. లంచాలు లేకుండా, వివక్ష లేకుండా నేరుగా తల్లుల ఖాతాల్లోకి జమచేస్తున్నామన్నారు. ఈ రోజు జమ చేస్తున్న రూ.703 కోట్లు కలుపుకుంటే ఈ ఒక్క జగనన్న విద్యాదీవెన పథకానికే ఏకంగా రూ.10,636 కోట్లు ఇచ్చామన్నారు.

**జగనన్న విద్యాదీవెన ద్వారా 26.98 లక్షల మందికి ప్రయోజనం..**

జగనన్న విద్యాదీవెన వల్ల 26.98లక్షల మంది ప్రయోజనం పొందినట్లు తెలిపారు. మీ అందరికీ గుర్తు ఉండే ఉంటుంది.. చంద్రబాబు ప్రభుత్వంలో అరకొరగా ఫీజులు ఇచ్చారు. 2017 నుంచి రూ.1,777 కోట్ల రూపాయలు చంద్రబాబు బకాయి పెట్టాడు. ఆడబ్బును కూడా మన ప్రభుత్వమే చిరునవ్వుతో చెల్లించిందన్నారు. పిల్లలు వంద శాతం ఫీజులు మాత్రమే ఇస్తే సరిపోదు, వారి బోర్డింగ్, లాడ్జింగ్ ఫీజులు చెల్లించడం కోసం ఇబ్బంది పడే పరిస్థితులు రాకూడదని, వారి కోసం చదువు ఆగిపోయే పరిస్థితులు రాకూడదని జగనన్న వసతి దీవెన అనే కార్యక్రమం ద్వారా ఆ బోర్డింగ్ ఫీజులను కూడా ప్రభుత్వమే చెల్లిస్తోందన్నారు. ఐటిఐ చదువుతున్న పిల్లలకు రూ.10వేలు, పాలిటెక్నిక్ పిల్లలకు రూ.15వేలు, డిగ్రీ, ఇంజ నీరింగ్, మెడిసిన్ చదువుతున్న పిల్లలకు రూ.20వేలు ప్రతీ ఏటా వసతి దీవెన కింద రెండు మార్లు తల్లుల ఖాతాల్లోకి జమచేస్తున్నామన్నారు. దీన్ని అక్షరాల 25.17 లక్షలమందికి పైగా వర్తింపు చేస్తున్నామన్నారు. నాలుగేళ్లలో కేవలం ఒక్క ఈ పథకానికే రూ.4,275.76 ఖర్చు చేశామన్నారు. పిల్లలు బాగా చదవాలని వారి ఉన్నత విద్య కోసం జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యాదీవెన అనే రెండే రెండు పథకాలు కోసం రూ. 14,912 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ డబ్బులన్నీ నేరుగా నా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్తున్నాయ న్నారు. ఈ డబ్బులు అందుకున్న తర్వాత తల్లులు వారం పదిరోజుల తర్వాత కళాశాలకు వెళ్లి అక్కడ వసతులన్నీ చూసి పిల్లలు ఎలా చదువుతున్నారని విచారణచేసి, వారికి బాసటగా ఫీజులు కట్టే కార్యక్రమం తల్లులకే అప్పగించామన్నారు.

**విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు..**

ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో నర్సరీ నుంచి, ఉన్నత విద్య వరకూ విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు నాలుగేళ్లలో అడుగులు పడ్డాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. నా చెల్లి హోంమంత్రి వనిత మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కొన్ని ప్రతిపాదనలు చెప్పింది. కొవ్వూరు డిగ్రీ కళాశాల మంజూరు అయ్యిందని, సిబ్బంది మంజూరు అయ్యారన్నారు. భవనాల కోసం రూ.30కోట్లు అడిగిందన్నారు. దాన్ని మంజూరు చేస్తున్నానన్నారు. మూడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల మరమ్మతులు, మూడు అంబేడ్కర్ భవనాలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్, కాపు భవనం, షాదీఖానాతో పాటు కొవ్వాడ కెనాల్‌మీద కల్వర్టు కోసం కూడా అడినట్లు తెలిపారు. వీటన్నింటినీ మంజూరు చేస్తున్నామన్నారు. మీ అందరికీ మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని సిఎం ప్రసంగం ముగించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి, సమాచార పౌర సంబంధాలు, బిసి సంక్షేమం, సినిమా ఆటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేంరాజు, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున, ఉపముఖ్యమంత్రి, దేవాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.జయ లక్ష్మీ, సాంఘిక సంక్షేమశాఖ సంచాలకురాలు విజయ్ కృష్ణన్, శాసనమండలి సభ్యులు పావూరు శ్రీనివాసరావు, మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసి రెడ్డి పద్మ, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, పార్లమెంటు సభ్యులు మిథున్‌రెడ్డి, ఎంపి మార్గాని భరత్‌రామ్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, శాసనసభ్యులు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, జి.శ్రీని వాస్ నాయుడు, సత్తి సూర్యనారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, స్మార్ట్ సిటీ చైర్మన్ చందన నాగేశ్వర్, డిసిఎంఎస్ చైర్మన్ ఎస్.మణి కుమారి, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిళారెడ్డి, కొవ్వూరు పురపాలక చైర్‌పర్సన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ కే.మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్‌భరత్, మున్సిపల్ కమీషనర్ కె.దినేష్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, ఆర్డీవోలు ఏ చరిత్ర వర్షిని, ఎస్ మల్లిబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదా రులు, తదితరులు పాల్గొన్నారు.



బుధవారం న్యూఢిల్లీలో సరిహద్దు భద్రతాదళాల కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌కు మొమెంటో ప్రదానం చేస్తున్న దృశ్యం

### నూతన పార్లమెంటు భవన ప్రారంభ కార్యక్రమానికి

## వైఎస్సార్సీ హాజరవుతుంది: సిఎం జగన్

### రేపు సాయంత్రం సిఎం జగన్ ఢిల్లీకి ప్రయాణం

**విజయవాడ, మే24, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవానికి వైకాంగ్రెస్ పార్లమెంటు ప్రతినిధులు హాజరవుతారని సిఎం జగన్ స్పష్టం చేసారు. భారత ప్రజాస్వామిక చరిత్రలో నూతన పార్లమెంట్ భవన నిర్మాణం ఒక చారిత్రకంశం అన్నారు. నూతన పార్లమెంటు భవన నిర్మాణాన్ని రికార్డు కాలంలో నిర్మించేందుకు ఎంతో కృషి చేసిన ప్రధాని నరేంద్రమోడీకి సిఎం జగన్ అభినందనలు తెలిపారు. పార్లమెంట్ అనేది ప్రజాస్వామ్య దేవాలయం, అది మన దేశం యొక్క ఆత్మను ప్రతిబింబిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్ర మాన్ని బహిష్కరించడం నిజమైన ప్రజాస్వామిక స్ఫూర్తికాదన్నారు. రాజకీయ విభేదాలన్నింటిని పక్కన పెట్టి, ఈ మహత్తర కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరు కావాలని కోరుతున్నాన న్నారు. నిజమైన ప్రజాస్వామిక స్ఫూర్తితో ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి వైకాంగ్రెస్ పార్టీ హాజరవుతుందని తెలిపారు. సిఎం జగన్ ఆమేరకు ట్విటరులో ట్విట్ చేయడంతో పాటు ఒక ప్రకటన విడుదల చేసారు. మన దేశీయ పరిజ్ఞానంతో 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో నూతవ పార్లమెంటు నిర్మాణం ఓ చారిత్రక అవసరమన్నారు. అది నేరవేరిన సందర్భంలో రాజకీయ కారణాలతో 19 విపక్షాలు రాకపోవడం సరికాదన్నారు. ఈ విష యంలో తమ రాజకీయ సైద్ధాంతిక విధానాలు ఎలా ఉన్నా నూతన చట్ట సభకు వైకాంగ్రెస్ కచ్చితంగా వెళ్తుందన్నారు.

సీఎం జగన్ ఈ నెల 26 ఉదయం అమరాతిలో ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తారు. ఆ తరువాత ఆయన సాయంత్రానికి ఢిల్లీ చేరుకుంటారు. మరుసటిరోజు నీతి ఆయోగ్ గవర్నెన్స్ సమా వేశంలో పాల్గొంటారు. 28న పార్లమెంటు నూతన భవన ప్రారంభానికి ఆయన హాజరయ్యే అంశంపై స్పష్టత రావాల్సి వుంది.

## మైత్రీ బంధం

≫ సైతం ఒప్పందంజరిగింది. పరస్పరరవాణా సహకార ఒప్పందం (ఎంఎల్ఎస్ఎ)తో రెండుదేశాల మిలిటరీలు ఒకరి బేస్‌లను మరొకరు మర మ్మతులు, సరఫరా, నిల్వలకు ఉపయోగించుకునే ఆస్కారం కలుగుతోంది. ఇదే సమావేశంలో ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆల్బనీస్ మాట్లాడుతూ రెండు దేశాలమధ్య విస్తృత సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రధానిగా తన మొదటిసంవత్సరాలంలోనే ప్రధానిమోడీని ఆరుసార్లు కలుసుకున్నానని, అనేక అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలుజరిగాయని పేర్కొన్నారు. ఆస్ట్రేలియాలోని భారత సంతతి వ్యక్తులు, కుటుంబాలు అనేక లక్షలమంది ఉన్నారని, రెండుదేశాల మధ్య మరింతగా బంధం బలపడేందుకు నిరంతరం కృషిచేస్తామని పేర్కొ న్నారు. మూడురోజుల పర్యటనగా ఆస్ట్రేలియాను పర్యటించిన మోడీ అంతకుముందు జపాన్, పపువా న్యూగునియా దేశాల్లో కూడా పర్య టించారు.

## దాడికి మరో మహమ్మారి రెడీ!

≫ తతో ఉద్భవించే మరొక మహమ్మారి ముప్పు కూడా పొంచి ఉంది అని స్పష్టం చేశారు. కొనసాగుతున్న వైరస్‌వ్యాప్తి, సంక్షోభాల నేపథ్యంలో మనం ఎదుర్కొంటున్న ఏకైక మహమ్మారి ముప్పు నుంచి చాలా దూరంగా ఉంది అని టెడ్రోస్ తెలిపారు. అన్ని రకాల అత్యవసర పరిస్థితులును పరిష్కరించే ప్రతిస్పందించే ప్రభావవంతమైన ప్రపంచ యంత్రాంగాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. తదుపరి మహమ్మారి తలుపుతడిచే మనం నిర్ణయాత్మకంగా సమిష్టిగా ఉండాలని సలహా ఇచ్చారు. కొవిడ్ 19 గణనీయమైన ప్రభావం చూపిందని టెడ్రోస్ చెప్పారు. అలాగే 2017 ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సమయంలో నిర్దేశించిన మూడు మిలియన్ లక్ష్యాన్ని కూడా మహమ్మారి ప్రభావితం చేసిందన్నారు. అయిదేళ్లలో బిలియన్ మందికి సార్వత్రిక ఆరోగ్య కవరేజి, మరో బిలియన్ మందికి ఆరోగ్య అత్యవసర పరిస్థితుల నుంచి మెరుగైన రక్షణ, మరో బిలియన్ మంది మెరుగైన ఆరోగ్యం, శ్రేయస్సును అందచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. మహమ్మారి మనల్ని దెబ్బతీసింది. అయితే సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ మన లక్ష్యంగా ఉండాలి. మహమ్మారిని ఎదుర్కొన్న ఆవశ్యకత, సంకల్పంతో వాటిని ఎందుకు కొనసాగించాలో ఇది మాకు తెలియజేసింది అని ఆయన అన్నారు.

## బహిష్కరిస్తున్నాం

≫ పుడు వారిపై అనర్హత వేటు వేశారు. సస్పెండ్ చేశారు. వారి మాటలను మ్యూట్ చేశారు. పార్లమెంట్ నుంచి ప్రజాస్వామ్య స్ఫూర్తిని పక్కనపెట్టినప్పుడు ఇక కొత్త భవనంలో మాకు ఏ విలువా కనిపించడం లేదు అని విపక్ష పార్టీలు తమ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశాయి. పార్లమెంట్ కొత్త భవనం ప్రారంభోత్సవంలో పాల్గొనాలా? లేక ఆ కార్యక్రమాన్ని బహిష్కరించాలా? అనే దానిపై తాము రేపు నిర్ణయించుకుంటామని బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావు మీడియాకు తెలిపారు. ఇదిలా ఉంటే తన చర్యను కేంద్ర ప్రభుత్వం సమర్ధించుకుంటోంది. జాతీయ స్ఫూర్తి, దేశ పురోగతిపై గర్వించడమనేది కాంగ్రెస్‌కు కొరవడిందని కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్‌పురి విమర్శించారు. పార్లమెంటు అనుబంధ భవనాన్ని 1975 అక్టోబరు 24న ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని, ఆమె తనయుడు రాజీవ్‌గాంధీ కూడా ప్రధానిగా 1987 ఆగస్టు 15న పార్లమెంటు గ్రంథాలయానికి శంకుస్థాపన చేశారని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. అప్పట్లో ప్రభుత్వాధినేతలు చేయగా లేనిది ఇప్పుడు చేస్తే తప్పేమిటని కాంగ్రెస్‌ని ప్రశ్నించారు. విపక్ష పార్టీలు విడుదల చేసిన సంయుక్త ప్రకటనపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషిస్పందించారు. ఆ పార్టీలు తమ నిర్ణయంపై మరోసారి ఆలోచించుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్, డిఎంకె, ఆప్, శివసేన, సమాజ్‌వాది పార్టీ, సిపిఐ, జెఎంఎం, కేరళ కాంగ్రెస్, విసికె, ఆర్ఎల్‌డి, టిఎంసి, జెడి(యూ), ఎన్‌పిసి, సిపిఎం, ఆర్జెడీ, ఐయూఎంఎల్, నేషనల్ కాన్ఫరెన్స్, ఆర్ఎస్‌పి, ఎండిఎంకె ప్రారంభోత్సవాన్ని బహిష్కరించిన జాబితాలో ఉన్నాయి. ఇదిలా ఉండగా కొత్త పార్లమెంటు భవనాన్ని ఈనెల 28వ తేద ఈప్రధాని నరేంద్రమోడీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాలు ప్రారంభించనున్నట్లు ఆహ్వానపత్రాలు లిఖితపూర్వకంగాను, డిజిటల్‌మోడ్‌లో కూడా అందరు పార్లమెంటుసభ్యులకు పంపిణీచేసారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్‌లు శుభాకాంక్షల సందేశాలు కూడా పంపిస్తారని అంచనా. ప్రస్తుత పార్లమెంటుభవనం 1927లో నిర్మించారు. వందేళ్లను పూర్తిచేసుకుంటోంది. అలాగే ఇపుడు విస్తీర్ణం కూడా తక్కువ ఉన్నందున అవసరాలకు తగినట్లుగా చాలడంలేదు. ఉభయసభల్లోకూడా సభ్యులకు, గ్యాలరీకి కూడా తగినంత విస్తీర్ణం లేదు. అందువల్లనే ఉభయసభల్లో పార్లమెంటు కొత్తభవనం నిర్మించాలని తీర్మానాలు ఆమోదించి ప్రభుత్వానికి పంపించాయి. 2020 డిసెంబరు పదవ తేదీ కొత్తభవనానికి ప్రధాని నరేంద్రమోడీ భూమిపూజ నిర్వహించారు. రికార్డు వ్యవధిలోనే నిర్మాణం పూర్తిచేసుకుని ఇపుడు ప్రారంభోత్సవానికి సిద్ధం అవుతోంది. కొత్తభవనంలో 888 మందిసభ్యులు కూర్చునేందుకు వీలు ఉంది. 543 మంది సభ్యులు లోక్‌సభలోను, 250 మంది రాజ్యసభలోను కూడా సౌకర్యవంతంగా కూర్చునేందుకు అవకాశం కలుగుతోంది. ఉభయసభల సంయుక్త సమావేశం లోక్‌సభ ఛాంబర్‌లో నిర్వహించుకునేందుకువీలుగా విశాలమైన హాలును కూడ నిర్మించారు.

## బిసిల అజెండాతో ముందుకు

≫ నని ఆయన స్పష్టం చేశారు. అమరావతి ప్రాంతానికి పలు ప్రాంతాల నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవేల ఏర్పాటు, ప్రత్యేక రైలు ఏర్పాటు, కడప, కర్నూలు నుంచి విమానాలు ఏర్పాటు ద్వారా రవాణా సౌకర్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అదే విధంగా పలు కేంద్ర సంస్థల కార్యాలయాల నిర్మాణానికి ఇప్పటికే భూ సేకరణ కూడా పూర్తి చేయడం జరిగిందని, స్థానిక పార్టీలు రాజధానిని అభివృద్ధి చేసి ఉంటే కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం పూర్తి చేసి ఉండేదన్నారు. రాష్ట్రంలో ఇళ్లనిర్మాణానికి 50వేల కోట్లు, ఉపాధిహామీకి రూ.51వేల కోట్లు కేటాయించడం జరిగిందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి విడుదలైన నిధులపై ప్రత్యేకంగా కరపత్రాలను ముద్రించి ఇంటింటికీ పంపిణీ చేస్తామన్నారు. అవినాష్‌రెడ్డి అరెస్టుల జాప్యంపై సిబిఐని అడగాలని, రాజకీయ పార్టీల పరిధిలో సిబిఐ పని చేయదని, సిబిఐ స్వతంత్ర్య ప్రతిపత్తి కలిగిన సంస్థ అని గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. బిజెపి బలోపేతంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి స్థానిక నేతలతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విలేకర్ల సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి, పార్టీ నేతలు లలిత్‌కుమార్, అంకాల్‌రెడ్డి, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

**25-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె రోహిణి
షష్ఠి రా.02-55; పుష్యమి సా.04-12
వర్జ్యం లేదు
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** కోర్టు వ్యవహారాలు సాను కూలం. వృథా సంచారం చేస్తారు.

**వృషభం:** శ్రమ అధికం. ఉద్యోగులకు ధన లాభం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** వ్యాపారులకు పోటీ ఏర్పడినా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**కర్కాటకం:** విలువైన వస్తువులు కొనుగోలు. రుణాలు తీరుస్తారు.

**సింహం:** వ్యాపారులకు బాగుంటుంది. కుటుంబం గౌరవం పెంపొందుతుంది.

**కన్య:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉన్నతాధికారం లభిస్తుంది.

**తుల:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలున్నా సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** గృహ లాభం క్రయ-విక్రయాలు లాభదాయకం.

**ధనుస్సు:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా.

**మకరం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. శ్రమ అధికం.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలు. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**మీనం:** విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. శుభ వార్తలు వింటారు.

\- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:24/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 534986
2nd Prize Rs.7000/- 14768
3rd Prize Rs.3500/-
14061 15506 21047 28069 38224
67883 68923 72118 79615 80981
4th Prize Rs.200/-
2407 2618 2640 5554 5594 5797 5899
6292 6571 7294
5th Prize Rs.100/-
1255 1670 2665 3646 4718 5453 5632
6584 7222 8232
6th Prize Rs.50/-
0058 1672 2812 3798 5133 6729 8464
0112 1845 2836 3936 5170 6879 8513
0170 1967 2863 3992 5223 6931 8552
0238 1990 2869 4136 5245 7334 8941
0309 2066 2938 4168 5299 7362 9101
0363 2129 3055 4210 5339 7371 9253
0411 2193 3093 4239 5489 7397 9434
0597 2300 3139 4242 5717 7923 9564
0774 2412 3268 4245 6023 8008 9684
0853 2440 3278 4278 6038 8055 9755
1101 2477 3287 4370 6272 8090
1217 2594 3318 4440 6363 8190
1406 2634 3432 4570 6507 8209
1415 2645 3557 4750 6528 8298
1440 2747 3581 5062 6636 8351

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 173824
2nd Prize Rs.7000/- 18005
3rd Prize Rs.3500/-
11882 15795 33045 36266 44437
56831 59230 65165 71584 95680
4th Prize Rs.200/-
0870 1319 1899 3709 4927 6587 7999
8867 9694 9787
5th Prize Rs.100/-
0570 1095 1823 2722 4780 6206 6877
6894 7042 7898
6th Prize Rs.50/-
0043 1648 2924 4460 6564 7514 9010
0106 1672 3120 4571 6601 7565 9108
0194 1716 3139 4680 6612 7691 9156
0474 1763 3209 4751 6628 7740 9329
0627 1930 3246 4933 6629 7953 9444
0649 2133 3346 4961 6683 7957 9446
0705 2159 3476 5029 6750 8204 9506
0727 2238 3501 5319 6765 8319 9592
1101 2244 3682 5325 6787 8373 9702
1260 2321 3751 5542 6868 8381 9943
1272 2346 3926 5988 6917 8385
1300 2528 3942 6001 6968 8628
1334 2578 4222 6029 7147 8632
1414 2655 4342 6112 7281 8650
1588 2917 4359 6352 7442 8740

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:24/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 224270
2nd Prize Rs.7000/- 32645
3rd Prize Rs.3500/-
14139 19695 26601 49489 55448
65930 79235 87756 93373 95904
4th Prize Rs.200/-
0184 0301 0985 2778 3711 3931 4339
5309 7519 8270
5th Prize Rs.100/-
1028 1703 3308 3438 3867 4783 5268
6516 7857 8475
6th Prize Rs.50/-
0116 1694 2944 4709 5812 6707 8710
0209 1734 2953 4855 5885 7185 8990
0225 1915 2997 4941 5942 7249 9298
0372 1923 3006 5008 6099 7275 9403
0574 2023 3011 5018 6112 7298 9429
0699 2095 3378 5172 6116 7320 9458
0719 2409 3617 5176 6182 7375 9593
0858 2503 3712 5224 6273 7666 9651
1056 2550 3792 5401 6331 7937 9764
1169 2578 3796 5452 6385 8013 9960
1388 2607 3804 5530 6456 8160
1524 2621 4328 5559 6507 8314
1527 2629 4390 5604 6553 8392
1549 2699 4685 5625 6600 8408
1669 2838 4708 5771 6680 8632

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 754303
2nd Prize Rs.7000/- 79703
3rd Prize Rs.3500/-
07011 15062 16268 18384 19315
20718 23564 54562 71769 87794
4th Prize Rs.200/-
1797 2964 4082 5099 5707 6126 7045
7318 9028 9823
5th Prize Rs.100/-
0147 0243 0551 0632 2145 2925 4221
4801 6997 8399
6th Prize Rs.50/-
0127 1934 3000 4289 5620 7488 9407
0428 1971 3055 4347 5631 7528 9467
0524 1976 3154 4427 5668 7739 9505
0716 2055 3172 4462 6005 7990 9553
0726 2095 3180 4555 6261 7997 9603
0736 2121 3239 4720 6388 8006 9652
0893 2204 3294 4812 6665 8036 9697
1092 2425 3300 4911 6747 8133 9705
1230 2584 3461 4943 6775 8317 9746
1262 2665 3586 5041 6955 8408 9878
1339 2705 3726 5110 7114 8635
1529 2838 3864 5284 7197 8797
1593 2854 3877 5306 7211 8919
1668 2976 3905 5409 7290 9386
1744 2980 4088 5604 7421 9390

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:24/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 433664
2nd Prize Rs.7000/- 61831
3rd Prize Rs.3500/-
07826 11450 27092 48607 63943
70989 78745 85379 97153 98181
4th Prize Rs.200/-
0349 2052 3888 4139 4465 4765 5792
7008 8029 8437
5th Prize Rs.100/-
0467 1751 3696 4251 4507 4593 5112
6634 7891 9796
6th Prize Rs.50/-
0289 2750 4149 5398 6550 7921 9328
0551 2785 4397 5483 6594 7922 9359
0555 2861 4420 5587 6707 8103 9382
0735 2862 4609 5630 6766 8153 9424
0887 3086 4653 5709 6796 8226 9520
1187 3298 4755 5729 6880 8340 9562
1198 3328 4821 6007 6901 8520 9705
1226 3403 4831 6135 7038 8648 9791
1808 3448 5093 6230 7089 8670 9834
1828 3459 5200 6316 7113 8792 9850
1956 3562 5211 6321 7341 8846
2214 3898 5228 6334 7531 9141
2233 3944 5241 6430 7674 9212
2579 4066 5262 6505 7844 9218
2593 4077 5298 6527 7889 9228

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 829378
2nd Prize Rs.7000/- 33974
3rd Prize Rs.3500/-
01690 11288 21764 35257 36784
65870 66176 70519 83374 96002
4th Prize Rs.200/-
0777 0913 0976 1076 3437 4730 6362
7135 8112 8129
5th Prize Rs.100/-
0849 2004 3764 4855 5295 6619 7738
7928 9636 9796
6th Prize Rs.50/-
0133 2200 3642 5609 6821 8230 9301
0395 2249 4035 5662 6897 8253 9341
0422 2446 4208 5677 6934 8278 9412
0525 2525 4304 5725 6960 8455 9458
0566 2630 4329 5793 7059 8483 9578
0610 2642 4699 5864 7285 8543 9579
0614 2666 4725 5917 7399 8588 9641
0772 2734 4922 6088 7474 8709 9667
0851 2798 4975 6157 7568 8801 9907
1591 2839 5171 6278 7663 8921 9927
1737 3091 5533 6385 7671 8969
1876 3239 5538 6428 7849 8997
1883 3254 5557 6569 7909 9041
1886 3530 5573 6711 8076 9065
2059 3626 5594 6818 8162 9157

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:24/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 648949
2nd Prize Rs.7000/- 32609
3rd Prize Rs.3500/-
03224 22569 30952 33073 33437
36971 41782 46144 53254 57494
4th Prize Rs.200/-
0590 2451 3853 3875 3945 4262 8022
8318 9408 9986
5th Prize Rs.100/-
0939 1109 1382 4307 4904 7693 8455
8648 9688 9697
6th Prize Rs.50/-
0021 1736 3058 5095 6935 8059 9193
0033 1820 3065 5113 7037 8118 9429
0262 1934 3314 5175 7158 8143 9474
0358 1964 3559 5453 7228 8214 9579
0456 1982 3578 5630 7378 8395 9605
0815 2036 3608 5688 7402 8414 9716
0899 2088 3628 5866 7687 8692 9746
0982 2148 3666 6007 7754 8713 9782
1006 2535 3876 6122 7812 8766 9904
1136 2579 4549 6154 7820 8810 9933
1149 2669 4681 6197 7839 8954
1207 2797 4697 6246 7843 8995
1275 2864 4720 6618 7854 9027
1291 2953 4730 6739 7929 9080
1531 3027 4902 6817 7950 9143

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 454721
2nd Prize Rs.7000/- 25029
3rd Prize Rs.3500/-
01017 03433 11233 35619 46967
51277 73857 82452 89606 95518
4th Prize Rs.200/-
0419 1012 2317 3420 3685 5295 5503
6248 6846 9923
5th Prize Rs.100/-
0196 1689 4328 4806 5024 5545 6022
6664 8657 8972
6th Prize Rs.50/-
0076 1589 3345 4661 6455 7957 9075
0147 1663 3414 4705 6471 8146 9161
0298 1715 3460 4710 6486 8175 9252
0356 1828 3612 4734 6541 8202 9523
0463 1883 3794 4767 6617 8285 9564
0658 1937 3860 4978 6676 8373 9582
0702 2037 4096 5176 7058 8378 9722
0829 2039 4188 5298 7203 8479 9810
1034 2344 4275 5329 7296 8620 9861
1148 2348 4329 5337 7347 8731 9959
1182 2369 4333 5407 7407 8914
1202 2455 4408 5754 7442 8944
1239 2754 4623 5915 7591 8992
1440 2766 4645 6161 7753 9066
1518 2945 4652 6409 7894 9068

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:24/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 427628
2nd Prize Rs.7000/- 64845
3rd Prize Rs.3500/-
01570 02841 09559 11449 11613
16597 23532 40514 56522 88773
4th Prize Rs.200/-
0066 0107 0733 1738 5583 6331 8402
8982 9397 9932
5th Prize Rs.100/-
0478 0569 3311 6337 7028 7503 7745
8060 8267 9310
6th Prize Rs.50/-
0056 1324 2715 4729 6093 7671 8778
0165 1344 2767 4740 6116 7798 8952
0338 1348 2895 4814 6289 7830 9019
0379 1504 2963 5105 6332 7858 9029
0403 1525 3401 5163 6345 7881 9177
0533 1555 3412 5283 6368 7938 9201
0657 1573 3438 5293 6521 7946 9333
0660 1609 3521 5522 6543 7996 9338
0675 1672 3559 5582 6720 8221 9404
0782 1865 4034 5621 6809 8394 9492
0856 1910 4140 5659 6820 8471
0859 2105 4157 5666 7082 8547
1009 2159 4309 5726 7116 8664
1144 2481 4381 5766 7217 8688
1282 2511 4604 5886 7235 8708

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 536525
2nd Prize Rs.7000/- 73247
3rd Prize Rs.3500/-
00631 13943 16468 23020 43170
48056 56382 58023 67349 93932
4th Prize Rs.200/-
0064 0127 0598 0803 0938 4564 5050
7286 9532 9711
5th Prize Rs.100/-
0041 2469 2855 3046 3409 4488 4699
5027 8164 9493
6th Prize Rs.50/-
0165 1371 3322 5359 6959 8112 9113
0262 1414 3490 5382 6982 8117 9228
0341 1721 3543 5608 7105 8138 9336
0421 1791 3769 5710 7207 8172 9406
0467 1853 3848 5738 7433 8182 9550
0468 2039 4227 5750 7483 8254 9598
0515 2073 4256 6023 7487 8307 9728
0529 2074 4346 6116 7589 8451 9747
0553 2223 4429 6143 7622 8478 9820
0688 2643 4602 6151 7765 8480 9864
0914 2720 4742 6194 7787 8522
0929 2942 4866 6437 7879 8525
0950 3013 5105 6441 7889 8712
1044 3179 5211 6595 7939 8840
1046 3211 5234 6829 7971 8879

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:24/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 218902
2nd Prize Rs.7000/- 31207
3rd Prize Rs.3500/-
18527 29645 31807 42732 53420
64289 75828 86137 86763 97690
4th Prize Rs.200/-
1326 3128 3605 4419 7948 8358 8593
9150 9849 9856
5th Prize Rs.100/-
0448 1652 5172 5242 7142 7926 8207
8505 9013 9542
6th Prize Rs.50/-
0026 0827 2532 4260 6081 7602 9100
0039 0877 2707 4376 6107 7715 9172
0103 0888 2721 4461 6249 7824 9231
0112 0908 2729 4576 6275 7914 9622
0138 0992 2765 4588 6301 7966 9652
0157 1206 2806 4631 6434 7985 9770
0280 1362 2990 4905 6450 8166 9781
0314 1380 3298 4975 6516 8208 9786
0318 1461 3473 5200 6690 8216 9791
0319 1476 3522 5207 6718 8243 9942
0482 1795 3752 5209 7052 8320
0552 1902 3834 5313 7213 8427
0619 2131 4018 5351 7329 8561
0648 2334 4101 5402 7521 8824
0660 2414 4216 5583 7573 9084

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 139172
2nd Prize Rs.7000/- 85438
3rd Prize Rs.3500/-
17717 28589 39587 41244 52349
63315 74157 74673 85865 96474
4th Prize Rs.200/-
0819 1291 2158 2802 4612 5145 5224
6899 7857 8515
5th Prize Rs.100/-
0477 2137 2216 3842 4450 5073 5445
6532 6856 9725
6th Prize Rs.50/-
0021 1444 2847 4104 5473 6964 8314
0116 1528 2944 4111 5676 7110 8476
0287 1605 2970 4146 5726 7368 8680
0314 1636 3149 4254 5752 7374 9060
0472 1699 3288 4265 5876 7434 9133
0617 1719 3434 4293 5880 7448 9313
0622 1849 3496 4314 5902 7484 9607
0637 1871 3514 4792 6039 7490 9631
0677 1930 3541 4809 6308 7562 9652
0774 1967 3570 4892 6340 7581 9821
0892 1987 3756 4941 6604 7653
0941 2058 3781 5177 6633 7692
0984 2103 3805 5195 6681 8033
1026 2312 3839 5326 6725 8187
1237 2617 3989 5347 6910 8258

# తిరుమల మొదటి ఘాట్‌లో ఆర్టీసి విద్యుత్ బస్సు బోల్తా



## ఆరుగురికి గాయాలు, తప్పిన పెను ప్రమాదం

**తిరుమల,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల–తిరుపతి మధ్య నడుస్తున్న విద్యుత్‌బస్సుల్లో ఒక బస్సు బుధవారం మధ్యాహ్నం తొలిసారిగా అదుపుతప్పి మొదటిఘాట్‌లో రెయిలింగ్ గోడను ఢీకొని పక్కనే ఉన్న చిన్నపాటిలోయలో బోల్తా పడింది. విద్యుత్‌బస్సు స్టీరింగ్ లాక్‌కావడంతో మొదటిఘాట్‌లో 28–29వ మలుపు మధ్య తిరగలేక బోల్తా పడిందనేది ఆర్టీసి వర్గాల సమాచారం. 29మంది ప్రయాణీకులతో తిరుపతికి దిగుతుండగా జరిగిన ఈ ప్రమాదంలో ఆరుగురు భక్తులకు గాయాలయ్యాయి. తిరుమల–తిరుపతి, తిరుపతి–తిరుమల మధ్య ఆర్టీసి 65వరకు విద్యుత్ బస్సులను నడుపుతోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రవేశపెట్టిన ఒలెక్ట్రా సంస్థకు చెందిన విద్యుత్ బస్సులు తొమ్మిదినెలల కాలంలో ఎటువంటి ప్రమాదాలకు గురవడం,సాంకేతిక లోపం తలెత్తడం జరగలేదు. బుధవారం మధ్యాహ్నం తిరుమలలో రాంభగీచా బస్టాండు నుంచి 29మంది ప్రయాణీకులతో బయల్దేరిన బస్సు మొదటిఘాట్‌లో తిరుపతికి దిగే సమయంలో డ్రైవర్ రెడ్డప్ప వేగంగా నడపడంతో మలుపువద్ద తిప్పలేక అదుపుతప్పి లోయలోబోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణీస్తున్న విజయవాడకు చెందిన రాజశేఖర్; భార్య ఉదయలక్ష్మి, తమిళనాడు తిరుచ్చికి చెందిన ప్రకాష్, నారాయణ, శంకర్,కర్నాటకరాష్ట్రానికి బంగారుపేట భక్తులు అన్బరఢ్బన్‌లకు స్వల్పగాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే విధులు ముగించుకుని తిరుపతికి దిగుతున్న ఎస్‌పిఎఫ్ సిబ్బంది హుటాహుటిన లోయలోకి దిగి బస్సు అద్దాలను తొలగించి భక్తులను బయటకు లాగారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో తిరుపతి రుయాకు తరలించారు. సంఘటన సమాచారం తెలిసిన వెంటనే టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆర్టీసి డిపిటిఒ చెంగల్‌రెడ్డి, తిరుమల డిఎం విశ్వనాధ్, అసిస్టెంట్ మేనేజర్ పుష్పలత రుయా ఆస్పత్రికి చేరుకున్నారు. అనంతరం క్షతగాత్రులను మెరుగైన వైద్యంకోసం బర్డ్ ఆస్పత్రికి తరలించారు. విద్యుత్‌బస్సు ప్రమాదంలో గాయపడిన భక్తులకు ఒక్కొక్కరికి 2వేల రూపాయలు నగదు, భోజన సదుపాయాలు కల్పించారు.

భక్తులను వారివారి స్వగ్రామాలకు పంపాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. విద్యుత్‌బస్సులు నడుపుతున్న ఒలెక్ట్రా సంస్థకు చెందిన ప్రతినిధులతో, ఆర్టీసి అధికారులతో ఇఒ ధర్మారెడ్డి మాట్లాడి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేగాక అలిపిరి డిపో ఆర్టీసి విద్యుత్ బస్సుప్రమాదానికి గురవడం, అందులోని భక్తులందరికీ వైద్యపరీక్షలు నిర్వహించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి స్వస్థలాలకు చేర్చాలని ఆదేశించారు.

కాగా విద్యుత్‌బస్సులను పూర్తిగా సంస్థకు చెందిన శిక్షణ పొందిన డ్రైవర్లే నడుపుతున్నారు.కొందరు డ్రైవర్లు బస్సులను ఘాట్‌లో వేగానికి మించి నడుపుతుండటంతో ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. తిరుమల ట్రాఫిక్ డిఎస్పీ కొండయ్య కేసునమోదు చేశారు.



## శాస్త్రోక్తంగా గోవిందరాజునికి మహాశాంతి తిరుమంజనం

**తిరుపతి,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణలో భాగంగా బుధవారం శాస్త్రోక్తంగా వైదిక కార్యక్రమాలు, మహాశాంతి తిరుమంజనం జరిగాయి. ఆలయంలోని యాగశాలలో హోమగుండాలను వెలిగించి పుణ్యాహవచనం, విశ్వక్సేనారాధన, కుంభారాధన, పంచగవ్యారాధన నిర్వహించారు. ఉదయం జలావాసం,బింబస్థాపన చేపట్టారు. సాయంత్రం ఆలయంలో మహాశాంతి తిరుమంజనం, యాగశాలలో వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేదోక్తంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో పెద జీయర్‌స్వామి, చిన జీయర్ స్వామి, టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు, ఆలయడిప్యూటీ ఇవో శాంతి,ఏఇవో రవి కుమార్, సూపరింటెండెంట్లు మోహన్ రావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 175నియోజకవర్గాల్లో ప్రజాశాంతి పార్టీ పోటీ చేస్తుంది: కెఎ పాల్



**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా) మే 23 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ ఎపిలో 175నియోజకవర్గ స్థానాల్లో పోటీ చేస్తుందని ఆపార్టీ వ్యవస్థాపకులు కెఎ పాల్ అన్నారు. బుధవారం ఆయన రణస్థలం మండలంలోని పైడి భీమవరం గ్రామానికి విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశాంతి పార్టీతో కలివస్తే జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తామన్నామని కాని పవన్‌కల్యాణ్ మాత్రం ముఖ్యమంతి జగన్‌ను ఓడించి లోకేష్‌ను ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించారని ఎద్దేవ చేశారు. అభివృద్ధిని కోరుకుంటే ప్రజాశాంతి పార్టీకి ఓటు వేయాలని ఆయన కోరారు. తాను ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు వేల మంది ఉపాధి అవకాశాలు కల్పించానన్నారు.

పైడిభీమవరంలో సుమారు 20 ఫార్మా కంఫెనీలు ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో వలసలు తగ్గడం లేదన్నారు. స్థానికులకు 75శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని చట్టం ఉన్నప్పటికీ కేవలం 3శాతం మందికి మాత్రం పరిశ్రమల యాజమాన్యాలు ఉపాధి కల్పిం చాయన్నారు. వరిశ్రమలు న్నా ఉపాధి అవకాశాలు లేక ఈ ప్రాంతవాసులంతా హైదరాబాద్ వంటి నగరాలకు ఉపాధి కోసం వలసలు పోతున్నారన్నారు. పరిశ్రమల కాలుష్యం కారణంగా ఈ ప్రాంతంలో తాగునీరు పూర్తిగా కలుషితమైందని ప్రజలు ప్రాణాంతక వ్యాధులైన కిడ్నీ, కేన్సర్ వ్యాధులతో బాధపడుతున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఫార్మా కంఫెనీలపై అమలౌతున్న చట్టాలు మన దేశంలో అమలు కాకపోవడం లేదన్నారు.



## తిరుమలభద్రతకు ఏడు కమిటీలు

### 15రోజులు పరిశీలన: డిఐజి అమ్మిరెడ్డి

**తిరుమల,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రంలో కొలువైన కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవం ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆలయభద్రత, భక్తుల రక్షణకు అనుసరించాల్సిన వ్యూహంపై మరింత కట్టుదిట్టంగా భద్రత కల్పించేందుకు ఎస్‌పి స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఏడు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. ఈ కమిటీలు పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పరిశీలించి 15రోజుల్లో తగిన నివేదిక సమర్పిస్తుందన్నారు. ఈ కమిటీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించి, ఆ తరువాత ప్రభుత్వం ఆదేశాలతో భద్రతను కట్టుదిట్టం చేయడానికి మార్పులు చేపడతామని అన్నారు. ఇప్పటికే తిరుమలక్షేత్ర భద్రత అంశంపై కూలంకుషంగా రాష్ట్రహోంశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరీష్ కుమార్‌గుప్తా ఆధ్వర్యంలో చర్చించినట్లు తెలిపారు. తిరుమలక్షేత్రంలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఘటనలు, నేరాలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్దంచేశామన్నారు. తిరుమలలోనే ఉన్న అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి బుధవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్‌ఒ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య స్వాగతం పలికి వెంకన్న దర్శనం చేయించారు.

## ఆగమశాస్త్రం ప్రకారమే అత్యుత్తమ భద్రత వ్యవస్థ ఏర్పాటు



### తిరుమలలో త్వరలో బాడీస్కానర్స్

#### నిశిత తనిఖీలు చేసిన పోలీసు ఉన్నతాధికారులు

**తిరుమల,మే 24 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలక్షేత్రంపై ఆగమశాస్త్రాననుసరించి ప్రపంచంలోనే అత్యుత్తమ భద్రత వ్యవస్థను ఏర్పాటుచేసే దిశగా రాష్ట్రహోంశాఖ కీలకంగా నిర్ణయించింది. ఇందుకు తిరుమలలో భక్తులు పెద్దసంఖ్యలో ప్రవేశించే వైకుంఠం క్యూకాంప్లెక్స్ క్యూలైన్లు, అదనపు క్యూలైన్లు, ఆలయంలోనికి ప్రవేశించే క్యూలైన్లు, ఆలయంలోపల భద్రత బలగాలు బాడీస్కానర్స్ ఏర్పాటుచేసే దిశగా చర్యలు తీసుకునేందుకు ప్రతిపాదనలు సిద్దం చేశారు. తిరుమల భద్రత విషయంలో ఎక్కడా రాజీలేని ధోరణితో పనిచేసుకెళ్లేందుకు భద్రత విషయమై ఏడు విభాగాలను గుర్తించి ఏడు నిపుణుల కమిటీలు ఏర్పాటుకు సిద్దమయ్యారు. ఈ మేరకు రెండవరోజు బుధవారం ఉదయం కూడా రాష్ట్రహోంశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరీష్‌కుమార్‌గుప్తా, ఐఎస్‌డబ్ల్యు ఐజి శశిధర్‌రెడ్డి, అనంతపురం రేంజ్ డిఐజి ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్‌ఒ నరసింహకిశోర్, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఇంటెలిజెన్స్ ఎస్‌పి సుమిత్, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, విజిఒలు గిరిధర్, బాలిరెడ్డి, మనోహర్, సిబ్బందితో కలసి తిరుమల ఆలయంతో బాటు పరిసరాలు, మాఢవీధులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, రింగురోడ్డు, ఆర్టీసి బస్టాండులు, యాత్రికుల వసతి సముదాయాలు, నారాయణగిరి ఉద్యానవనం, క్యూలైన్లు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.

ప్రస్తుతం అమలవుతున్న భద్రత పరమైన అంశాలను పరిశీలించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించడానికి అవసరమైన మౌళిక సదుపాయాలను, ఇతరత్రా సాంకేతిక పరమైన సామాగ్రి అంశాలపై చర్చించారు. ఏడునిపుణుల కమిటీల సభ్యులు 15రోజులపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి భద్రత కమిటీ ఇచ్చిన సిఫార్సులను పరిగణనలోనికి తీసుకుంటామన్నారు. 15రోజుల తరువాత మళ్ళీ సమావేశమై సాధ్యాసాధ్యాలను బేరీజు వేసుకుని నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. ప్రసిద్ద పుణ్యక్షేత్రం కావడంతో మారుతున్న కాలానుగుణంగా అత్యున్నత ప్రమాణాలున్న సాంకేతిక వ్యవస్థను భద్రతవిషయంలో ఏర్పాటుచేసే దిశగా ఈ సమావేశం, పర్యటనలు ముఖ్య ఉద్దేశ్యమని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. తిరుమలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని అనుసంధానిస్తే సిసి కెమెరాలను ఏర్పాటుచేసి, కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా పర్యవేక్షిస్తూ మరింత బలోపేతంగా భద్రతను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

## దుత్తలూరు తహశీల్దార్ కార్యాలయంపై ఎసిబి దాడులు

### 10 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విఆర్‌ఒ

**నెల్లూరు, మే24, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని దుత్తలూరు తహశీల్దార్ కార్యాలయంపై బుధవారం ఎ.సి.బి అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో సోమలరేగడ ఇన్‌చార్జ్ వి.ఆర్.ఒ షేక్ హజరత్ మస్తాన్ పాసుపుస్తకాలు చేసేందుకు రైతువద్దనుండి 10 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఎ.సి.బి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. బాధిత రైతు రాధాకృష్ణ మాట్లాడుతూ సోమలరేగడ గ్రామంలో సర్వేనంబర్ 141.1లోని 1.36సెంట్ల భూమికి ముటేషన్ చేయాలని అనేకసార్లు దరఖాస్తుచేసుకున్న ప్రతిసారి పలుకారణాలు చూపుతూ లంచం ఇవ్వలేదన్న నేపంతో తిరస్కరించారన్నారు. విధిలేని పరిస్థితులలో 1902 కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. సమాచారం అందుకున్న ఏసీడీ డీఎస్పీ జి.ఆర్.ఆర్ మోహన్, సీఐలు కిరణ్, వేణు పక్కా సమాచారంతో వి.ఆర్.ఒ డిమాండ్‌చేసిన 10వేల రూపాయలు తీసుకుంటుండగా వి.ఆర్.ఒను రెడ్‌హ్యాండడ్‌గా పట్టుకున్నారు.

## ఇంటర్ అర్హతతో మీడియా కోర్సులు

### దర్శకత్వం, సినిమాటోగ్రఫీల్లో ప్రవేశాలు

#### నోటిఫికేషన్ జారీచేసిన ఎఎన్‌యు



డాక్టర్ అనిత

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే 24, ప్రభాతవార్త:** సమాజంలో రోజు రోజుకు మీడియా రంగంలో వినూత్న కోర్సులు ఆవిర్భవిస్తున్న తరుణంలో ఆచార్యనాగార్జున యూనివర్సిటీ కూడా మీడియా కోర్సులను ప్రవేశపెట్టింది. 20ఏళ్ల క్రితం ప్రారంభించిన ఎంఎ జర్నలిజం కోర్సు దినదినాభివృద్ధి చెంది నూరుశాతం ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కలిగిఉంది. ఈక్రమంలో మీడియా రంగంపై ప్రత్యేక దృష్టిసారించి నూతన కోర్సులను, షార్ట్‌టర్మ్ కోర్సులను ప్రారంభించింది. డిప్లమో, సర్టిఫికెట్ విధానంలో కోర్సులను తీసుకువచ్చింది. ఇంటర్మీడియేట్ అర్హతతో ఈ ప్రవేశాలు కల్పించ నున్నారు.

**కోర్సుల వివరాలు:**

డిప్లమో ఇన్ ఫిల్మ్ మేకింగ్, డిప్లమో ఇన్ ఫోటోగ్రఫీ, డిప్లమో ఇన్ ఫిల్మ్ డైరెక్టర్, డిప్లమో ఇన్ యాక్టింగ్, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ స్టోరీ అండ్ స్క్రిప్ట్ రైటింగ్, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ సినిమాటోగ్రఫీ, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ షార్ట్‌ఫిల్మ్ ప్రొడక్షన్, డాక్యుమెంటరీ, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఫిల్మ్ అప్రిసియేషన్ కోర్సులను ప్రారంభించింది. డిప్లమో కోర్సులు ఏడాది కాలంలో, సర్టిఫికెట్ కోర్సులు 6నెలల కాలంతో నిర్వహిస్తారు. ఫిల్మ్ మేకింగ్, ఫిల్మ్ డైరెక్టర్, యాక్టింగ్ కోర్సులకు రూ.30వేలు, స్టోరీ అండ్ స్క్రిప్ట్ రైటింగ్, సినిమాటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ ప్రొడక్షన్, డాక్యుమెంటరీ కోర్సులకు రూ.20వేలు, ఫోటోగ్రఫీ, ఫిల్మ్ అప్రిసియేషన్ కోర్సులకు రూ.10 వేలు చొప్పున ఫీజులను నిర్ణయించారు. వీటితో పాటు దరఖాస్తుకు, ప్రాసెసింగ్‌కు వెయ్యిచొప్పున, మెడికల్ ఫండ్ కింద రూ.240 చెల్లించాల్సి ఉంటుంది. దరకాస్తులను జూన్ 14వ తేదీలోగా సమర్పించాలి, రూ.500 ఫైన్‌తో అదే నెల 24వ తేదీ వరకు సమర్పించుకునే అవకాశం కల్పించినట్లు అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జి.అనిత పేర్కొన్నారు.

## కోటిపల్లి - నర్సాపూర్ మార్గంలో రైల్వేబ్రిడ్జి

**రాజంపేట అర్బన్, మే 24 ప్రభాతవార్త:** దక్షిణమధ్య రైల్వే అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కోటిపల్లి - నర్సాపూర్ రైలుమార్గంలో గౌతమి నదిపై 296.51 కోట్ల రూపాయల వ్యయంతో భారీ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టనుంది. ఈ మేరకు దక్షిణమధ్య రైల్వే నిర్మాణ సంస్థ బుధవారం బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన టెండరు ఉత్తర్వులను జారీ చేసింది. 28 నెలల కాల వ్యవధిలో బ్రిడ్జిని నిర్మించేందుకు షరతు విధించింది. టెండర్ల ప్రక్రియ అనంతరం ఈ యేడాది జులై 26న బిడ్ తెరుస్తారు. కోటిపల్లి - నర్సాపూర్ రైలుమార్గంలో 158 బ్రిడ్జిగా అధికారులు పేర్కొన్నారు. బ్రిడ్జికి ఇరువైపులా 30 మీటర్ల చొప్పున మట్టి పనులు కూడా గుత్తేదారులు చేపట్టాల్సి ఉంది. రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు మార్గం ప్రయాణికులు, సరకుల రవాణా రైళ్లతో ఎంతో రద్దీగా ఉంటుంది. ఈ రద్దీని నివారించేందుకు రైల్వేశాఖ ప్రత్యామ్నాయ మార్గంగా కోటిపల్లి - నర్సాపూర్ రైలుమార్గం చేపట్టింది.

అయితే గౌతమి, వయనతేయ, వశిష్ట నదులపై కూడా బ్రిడ్జిలను నిర్మించాల్సి ఉంది. అందులో భాగంగానే రైల్వేశాఖ బ్రిడ్జిల నిర్మాణం కోసం వందల కోట్ల నిధులను మంజూరు చేస్తోంది. కోటిపల్లి - నర్సాపూర్ రైలుమార్గం పూర్తయితే చెన్నైకి పోర్టులకు అనుసంధానం చేయడం ద్వారా పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి భారీఎత్తున సరకు రవాణా చేయవచ్చని రైల్వేశాఖ భావిస్తోంది. గౌతమి నదిపై నిర్మిస్తున్న ఈ బ్రిడ్జి ఎంతో కీలకమని దక్షిణమధ్య రైల్వే ఇంజనీరింగ్ అధికారి ఒకరు 'వార్త'కు తెలిపారు.

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 24 ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే నేటి నుంచి వివిధ ప్రాంతాల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-తిరుపతి-కాచిగూడ రైళ్లు :**

కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07061 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 25న గురువారం రాత్రి 10:10 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, శుక్రవారం ఉదయం 10:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07062 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 26న శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, శనివారం తెల్లవారుజామున 4:00 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది.

ఈ రైళ్లు మార్గ మధ్యంలో.. షాద్‌నగర్, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు, డ్రోణాచలం (డోన్), గుత్తి, తాడిపత్రి, కడప, రాజంపేట రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**కాచిగూడ-కాకినాడ-కాచిగూడ రైళ్లు :**

కాచిగూడ నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07417 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27న శనివారం రాత్రి 8:45 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, ఆదివారం ఉదయం 8:45 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో.. కాకినాడటౌన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07418 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28న ఆదివారం రాత్రి 9:55 గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 9:45 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు ఖాజీపేట, వరంగల్లు, మహబూబ్‌బాబాద్, ఖమ్మం, రాయనపాడు, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## శ్రీకాళహస్తీశ్వరుని మాస్టర్ ప్లాన్ నత్తనడక

### సర్వేలతో కాలయాపన

### ఏడేళ్లుగా ప్రతిపాదనలకే పరిమితం



దిగువ సన్నిధివీధిలో మాస్టర్‌ప్లాన్‌కు సేకరించిన స్థలం ఇదే

**శ్రీకాళహస్తి,మే 24 ప్రభాతవార్త:** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని మాస్టర్‌ప్లాన్ నత్తనడకలను మరిపిస్తుంది. గత ప్రభుత్వం హైదరాబాదుకు చెందిన మూర్తి అండ్‌మన్యం కన్సల్టెంట్లతో మాస్టర్‌ప్లాన్ అమలును రూపొందించి సుమారు రు.20లక్షలు చెల్లించారు. తరువాత వచ్చిన ప్రభుత్వం ఆ ప్రభుత్వంలోని దేవాదాయశాఖ కమిషనర్, ముఖ్య కార్యదర్శులకు గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన ప్రణాళికలు నచ్చలేదు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద దేవాలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ల ప్రణాళికలను రూపొందించుటకు దేశ వ్యాప్తంగా ఉన్న ఉన్న కన్సల్టెంట్స్‌తో టెండర్లు నిర్వహించారు.ముంబాయికి చెందిన 'ద్రోణ కన్సల్టెంట్స్'కు అప్పగించారు. వారు నమూనాలను, ప్రణాళికలను రూపొందించి ఇస్తారు. అందుకు దేవాదాయశాఖ శ్రీకాళహస్తి దేవస్థానం వారికి రూ.55లక్షలు చెల్లించాల్సి ఉంటుంది.ఈ తతంగం సుమారు 7 సంవత్సరాల నుంచి సాగుతూనే ఉంది.

**మాస్టర్‌ప్లాన్ గమనం ఎలా సాగిందంటే..**

2016లో అప్పటితెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని పెద్ద దేవాలయాలకు భక్తుల తాకిడిని పరిగణలోకి తీసుకొని రాబోవు 50 సంవత్సరాల లోపు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని 'మాస్టర్ ప్లాన్స్‌ను' రూపొందించుటకు హైదరాబాదులోని మూర్తి మరియు మణ్యం కంపెనీకి బాధ్యతలు అప్పగించారు.వారికి రూ.20లక్షలు పారితోషికం చెల్లించారు.వారు మాస్టర్ అమలులో భాగంగా క్యూలైన్లు, షాపింగ్ కాంప్లేక్సులు, బాత్ రూంలు, ఓపెన్ ఏయిర్ థియేటర్‌లను ఎక్కడెక్కడ నిర్మించాలని రూపకల్పన చేసారు.ఈ నేపధ్యంలో ప్రస్తుతం బిక్షాల గాలిగోపురం నుంచి పడమర వైపుగా ఉన్న రోడ్డును మూసివేసి అక్కడ బాత్‌రూంలు, షాపింగ్ కాంప్లేక్సును రూపకల్పన చేసారు. అలాగే స్వర్ణము తీరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు రూపొందించి అందించారు. మొదటి రెండవదశల్లో పనులు చేపట్టుటకు రూ.84 కోట్లతో ప్రణాళికలు అందించారు.దీని ప్రకారం అప్పటిలో దేవాదాయశాఖ ప్లాన్ అప్రూవల్ చేసారు. ఇక టెండర్లు పిలిచే స్థాయిలో ప్రభుత్వం మారింది.దాంతో 'రెడొచ్చే మొదాలెట్టు' అన్న సామెతలా మాస్టర్ ప్లాన్ మారింది.

**నాడు ఆలయ పరిసరాలే!నేడు లోబావి కూడా!!**

2016లో అప్పటి దేవాదాయశాఖ శ్రీకాళహస్తి ఆలయానికి వస్తున్న భక్తులను పరిగణనలోకి తీసుకొని ప్రణాళిక రూపొందించారు. ఆలయానికి పరిసరాల్లో 3.54 ఎకరాల స్థలాన్ని సేకరించారు. అందుకు సుమారు 100 మంది బాధితులకు రూ.100కోట్లు నష్టపరిహారం చెల్లించారు.వారికి ప్రత్యామ్నాయం దుకాణాలు కేటాయించారు. ఇంకొంత మందికి సుమారు ఏడు సంవత్సరాలుగా ప్రత్యామ్నాయం చూపలేదు. అయితే సేకరించిన స్థలాల్లో ఇంకా రెండు లాడ్జిల సమస్య పరిష్కారం కాలేదు. ఒకలాడ్జిలో కొంత భాగాన్ని తీసుకున్నారు. అయితే ఆయనకు సంబంధించి మొత్తం డాక్యుమెంట్లు అప్పగించాలన్న దేవస్థానం అధికారుల తీరుతో పరిష్కరింపబడలేదు.ఇక మరో లాడ్జి సన్నిధివీధిలో నష్టపరిహారం చెల్లింపుల్లో లొల్లి చోటు చేసుకుంది. ఇలా భూసేకరణలో లోసుగులు చోటు చేసుకున్నాయి. గతంలో దేవాలయం పరిసరాల్లోనే మాస్టర్ ప్లాన్ అమలు ఉండగా ప్రస్తుతం ద్రోణా కన్సల్టెన్సీకి దేవస్థానంకు సమీపంలోని లోబావిని కలిపి 175 ఎకరాల్లో మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నారు.దాంతో బడ్జెట్ ఎంత అవుతుందో తెలియటం లేదు. ద్రోణ కంపెనీ ముఖ్యులు పలుమార్లు పరిశీలనలు జరిపారు. సర్వేలు జరిపారు. ప్రణాళిక రూపొందిస్తున్నారు. వారు నివేదికలిచ్చిన తరువాత దానికి దేవాదాయ శాఖ అప్రూవల్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ భకస్తులు సమర్పించిన రూ.,100కోట్లు నష్టపరిహారాల కింద చెల్లించారు. ఇది 2018లో జరిగింది.ఐదేళ్లుగా రూ.వంద కోట్లు చెల్లించి చేతులుముడుచుకొని కూర్చొన్నారు.మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి పాలకుల మాటల్లో స్పీడ్ ఆచరణలో కనబడటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి.

**త్వరలోనే నివేదికలొస్తాయి:ఇఓ**

శ్రీకాళహస్తి మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి జాప్యానికి సంబంధించి ఇఓ వికె సాగర్‌బాబును ప్రభాతవార్త వివరణ కొరగా గతంలో ప్రణాళికలు కొంత వరకు మాత్రమే ఉండేది. ప్రస్తుతం భరద్వాజతీర్థాన్ని కలుపుకొని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు.ఇ ందులో లోబావిలో కళ్యాణ మండపాలు, వ్యక్తిగత గదులు నిర్మాణానికి అనుమతిస్తున్నట్లు వివరించారు.ద్రోణ కన్సల్టెన్సీ దేవాదాయ శాఖ మంత్రితో చర్చించాల్సి ఉందన్నారు. అయితే ఇక్కడ ఒక హోటల్ యజమానికి ప్రస్తుత రేట్ల ప్రకారం నష్టపరిహారం చెల్లించ మని మొండికేసారన్నారు. భూసేకరణకు రెవెన్యూశాఖ చొరవ చూపాల్సి ఉందని సాగర్‌బాబు అభిప్రాయపడ్డారు.

వార్త

రాజకీయాలలో తప్పులుచేస్తే వాటి విషఫలితాలను లక్షలు, కోట్లమంది అనుభవించవలసి వస్తుంది.

-గోథే

# ధరలు అదుపు చేయలేరా?

ప్రదాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసు కన్నా గొప్పది సంకల్పం. మన పాలకుల్లో ఆ సంకల్పలోపం కారణంగానే ప్రజలకు అక్కట్ల మీద ఒక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. ఇతర సమస్యలు ఎలాఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోనికి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం త్రికరణశుద్ధిగా జరగడం లేదనిపిస్తుంది. ధరల నియంత్రణకు సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తున్నారు. కమిటీల మీద కమిటీలు ఏర్పాటుచేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామని హెచ్చరికలు చేస్తున్నా దళారులు పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని పాలకులు ప్రకటించడం, అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం ఒక రివాజుగా మారి పోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటర్లను జైళ్లకు పంపించారు. ప్రభుత్వమన్నా అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ అవి రానురాను తగ్గిపోతున్నాయి. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం, తమ సిఫారసులకు రాజకీయ ఒత్తిడులకు లొంగని సమర్థులైన అధికారుల బదిలీ వేటుతో శంకరగిరిమాన్యాలు పట్టించడం ఏనాడో ఆరంభమయినా రానురాను పెరిగిపోయింది. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పాలి. బిల్లు, బెల్లు అనే తీరులోనే వ్యవహరించేవారే ఎక్కువై పోయారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్రపోషిస్తున్న కొందరు పెద్దలు, మరి కొందరు అక్రమ వ్యాపారులతో మమేకం అవుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులు, కుటుంబ సభ్యులు పేరుతో స్వయంగా వ్యాపారాలు చేస్తున్నవారు కూడా ఉన్నారు. అసలు రాజకీయమే వ్యాపకంగా జీవనసాగించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా ఆలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా ఉందనే విషయం విస్మరించలేం. కొందరు బడా వ్యాపారులు, మరికొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పడడంతో నల్లబజారు వ్యాపారానికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. చివరకు ఆ భారమంతా ప్రజలు భరించక తప్పడం లేదు. దీంతో ఎన్నికేకలు పెట్టినా మరెన్ని హెచ్చరికలు చేసినా ఏమీ చేయలేనే ధీమా అక్రమవ్యాపారుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్య కారణాల్లో ఇదొకటి. ఇక ప్రకృతి వైపరీత్యాలతోపాటు మార్కెట్ మాయాజాలం ఉందనేది నిర్వివాదం. ఇటీవల కాలంలో ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పప్పుదినుసులతో కూడా ప్రజలు నిత్యం వాడే ఉప్పు, కారం, నూనెల వంటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నూనెల ధరల విషయంలో కొంత మేరకు తగ్గినా కల్తీ పెరిగిపోయింది. ఈధరలు పెరుగుదల నియంత్రణపై కమిటీలు పెట్టినా అవి సమీక్షలతోనే కాలం గడుపుతున్నాయి. పప్పుదినుసుల సాగువిధానాలతో తగ్గిపోతున్నమాట వాస్తవమే. ఈ యేడాది అకాల వర్షాలు, వడగండ్ల వానలతో మరింతపడిపోయే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ముందుగానే డిమాండ్‌ను అంచనా వేసుకొని కొందరు దళారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచుకునేందుకు పావులు కదుపుతూనే ఉంటారు. ప్రస్తుతం కంది పప్పు ధర మొన్నటివరకు కిలో వందరూపాయలు ఉంటే ప్రస్తుతం నూటయాభైకి చేరింది. త్వరలో రెండువందలకు చేరే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే కొందరు దళారులు కందిపప్పును నల్లబజారుకు తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతోపాటు మినుములు, పెసర, శనగ, తదితర పప్పు దినుసుల ధరలు పెరిగే అవకాశం ఉంది. కేంద్రప్రభుత్వం కందిపప్పుకు కనీస మద్దతు ధర రూ.6,600గా ప్రకటిస్తే ప్రస్తుతం మార్కెట్లో రూ.13 వేలవరకు ఉంది. మొత్తం మీద రాబోయే రోజుల్లో ఈధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఇలాంటి పరిస్థితులు ముందుగా ఊహించి దీన్ని సొమ్ము చేసుకునేందుకు పావులు కదపడం సహజమేకావొచ్చు. కానీ ఈ విషయంలో పాలకులు ముందు చూపులేక పోవడం దురదృష్టకరం. మరోపక్క ఆటు రైతులకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటువినియోగదారుడు దాన్ని కొనలేక నానాయాతన పడుతున్నారు. ఉత్పత్తులన్నీ ఎక్కడ ఏమవుతున్నాయి? ఎక్కడెక్కడ గోదాముల్లో ఉన్నాయి? అవి ఎవరివి? నిబంధనలను అతిక్రమించి దాచిన అక్రమ నిల్వలు ఎన్ని? తదితర వివరాలు అధికారులకు తెలియకుండా పోయే అవకాశం ఏమాత్రం లేదు. వాటిని బయటపెట్టి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురాగలిగితే కొంతమేరకైనా ధరలు తగ్గే అవకాశాలుంటాయి. అంతేకాదు రైతుల కోసం మార్కెట్ యార్డుల్లో కట్టిన గోదాములను కొందరు దళారులకు కల్పతరువుగా మారిపోయాయి. రైతులు పేరుమీదనే ఆ గోదాముల్లో రైతుల సరుకులనుంచి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని కొన్ని రెట్లు బాగా సొమ్ముచేసుకుంటున్న సంఘటనలు కోకొల్లలు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు అదుపుచేయకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో నిర్దిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసనుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.



జార్జి బెర్నార్డ్ షా

సద్వచనాలు విని ప్రయోజనం లేదు. వాటిని నిత్యజీవితంలో ఎంతవరకు ఆచరణలోకి తెస్తున్నామన్నదే ముఖ్యం.



స్వామి వివేకానంద

# కాంగ్రెస్‌లో స్వేచ్ఛే ఎదుగుదలకు ఆటంకమా?

**కాంగ్రెస్ పార్టీ క్షీణతకు ఇడి,సిబిఐ, ఐ.టి దాడుల ప్రభావంతో కాంగ్రెస్‌వాదులు, నాయకులు తమ ఆస్తులను, అక్రమ సంపాదనపై దాడులు,అరెస్టులు తప్పించుకొనేందుకు ఇతరపార్టీల్లో చేరారు. దానితో కాంగ్రెస్ పాలితరాష్ట్రాలను అధికారంలో ఉన్నపార్టీ అక్రమంగా లాక్కొని తమ ప్రభుత్వాలను ఏర్పరచడంతో కాంగ్రెస్ మరింత బలహీనపడింది. ఆ బలహీనతల నుండి కాంగ్రెస్‌ను విడిపించే నాయకులు కరవైనారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకత్వానికి దూరంకావడంతో తిరిగి సోనియా గాంధీ, పాత కాంగ్రెస్ నాయకులే శరణ్యమని మల్లిఖార్జున ఖార్గేను కాంగ్రెస్‌పార్టీకి అధ్యక్షుడిగా శశిథరూర్‌పై ఆధిక్యం పొందారు. ఖార్గే నాయకత్వం ఐసియులో ఉన్న కాంగ్రెస్‌ను బయటకుతీసుకురాలేకపోగా పాత నాయకత్వం, హైకమాండే కాంగ్రెస్ నిర్ణయాలు తీసుకోవడంతో రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి అతీతంగా, విద్వేషరాజకీయాలకు వ్యతిరేకంగా భారత్‌జోడో యాత్రను కన్యాకుమారి నుండి కాశ్మీరు వరకు పాదయాత్రను జరిపి తన ఇమేజ్‌ను వ్యక్తిగతంగానూ, పార్టీ పరంగానూ పెంచుకొన్నారు.**

డాక్టర్ కె.ఆసయ్య,ఐఐఎస్

కాంగ్రెస్‌లోనున్న స్వేచ్ఛే పార్టీ ఎదుగుదలను హరించివేసింది. అంటే కాంగ్రెస్ పార్టీలో 140 సంవత్సరాల నుండి అంతర్గత ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ ఎక్కువ. ఎప్పుడైనా రావొచ్చు, పోవచ్చు. ఎవరు పట్టించుకోరు అనే నానుడి ఉంది. కాంగ్రెస్‌పైనున్న నాయకత్వం అంతాశిష్టవర్గాలది. వీరికి పార్టీ వాస్తవాలు తెలియవు. ఐదవ తరం నాయకత్వం నడుస్తుంది. ఈ నాయకత్వం బంగారు స్పూన్‌తో నాయకత్వం చేపట్టినవారు. అవసరానికి సమయానుకూలంగా నడిచే తీరులేదు. 2017లో ఈశాన్య రాష్ట్రాలు కాంగ్రెస్ చేజారిపోవడానికి కాంగ్రెస్ హైకమాండే కారణం. అస్సాం ముఖ్యమంత్రి సోనోవాల్‌తో వ్యవహరించిన తీరు, మూకుమ్మడిగా బిజెపి పార్టీలో చేరడానికి కారణమయింది. దానితో అత్యంత అవినీతిపరుడైన ఆరోగ్యమంత్రిని ఆనాడే తొలగించి ఉంటే కాంగ్రెస్ అసోంలో నిలదొక్కుకునేది. సకాలంలో నిర్ణయం తీసుకొనకపోవడంతో ఆరోగ్యమంత్రి పునీతుడై బిజెపికే ముఖ్యమంత్రి అయ్యాడు. ఆ విధంగా హైకమాండ్ తగిన సమయంలో నిర్ణయాలు తీసుకోకపోవడంతో గోవా, మణిపూర్, మధ్యప్రదేశ్‌లలో నిలబడలేకపోయింది. గాంధీ కుటుంబాన్ని నమ్ముకున్న వ్యక్తులే కాంగ్రెస్‌కు ద్రోహం చేయడం కద్దూ. కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ,నాయకులు జయరామ్ రమేష్, దిగ్విజయ్‌సింగ్‌లు అనాలోచితంగా చర్యలు తీసుకొని తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ నిలకడ స్థితిని గమనించకుండా నిర్ణయాలు తీసుకొని కాంగ్రెస్ ఓడిపోవడానికి కారణమయ్యారు. కేవలం తెలంగాణలోనేకాక దాని ప్రభావం దేశం మొత్తం కాంగ్రెస్ మీద పడింది. అంటే కాంగ్రెస్ హైకమాండ్ నమ్ముకొన్నవారే కాంగ్రెస్‌కు ద్రోహం చేయడం వల్లనే ప్రస్తుతం కాంగ్రెస్ క్షీణదశకు చేరుకొంది. 2014లో బిజెపికి ఫైనాన్స్ చేస్తున్న ఒక కంపెనీ కాంగ్రెస్‌పై జి2, రక్షణశాఖలో అవినీతిపై దుష్ప్రచారం చేయడం, ఆ అబద్ధాలను నిజాలుగా సోషల్ మీడియాలో ప్రొజెక్టు చేయడం వలన కాంగ్రెస్ ఓడిపోయింది. ఆనాటి నుండి కాంగ్రెస్ ముక్త్ భారత్‌ను మోడీ-అదానీల ద్వయం ప్రచారంతో కాంగ్రెస్‌కు ఉన్న దేశవ్యాప్త మద్దతు 49 శాతం నుండి 29 శాతానికి పడిపోయింది. 2019 జనరల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ చేసిన ఇండియా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయింది. ఇందుకు రాహుల్ గాంధీ నాయకత్వమే కారణం. కాంగ్రెస్ పార్టీ కూడా రాహుల్‌కు స్వేచ్ఛనీయకుండా సోనియాగాంధీ రాష్ట్రాల నాయకత్వాలను నిర్ణయించడంతో కేంద్ర నాయకత్వం, రాష్ట్రాల నాయకత్వాల మధ్య సమన్వయం లేక కాంగ్రెస్ ఓడిపోయింది. అంతేగాక కొంత మంది స్వార్థపరులైన నాయకులు కాంగ్రెస్‌లోనే ఉంటూ వారికి సేఫ్‌ప్లేస్ చూసుకొని జంప్ అయిపోతున్నారు. ఉదా. కోమటిరెడ్డి బ్రదర్స్ తెలంగాణ. అంటే తెలంగాణ నుండే కాంగ్రెస్ పతనం జరిగింది. దానితో నేటికి కాంగ్రెస్ తిరిగి కోలుకోలేని దెబ్బతింది. దీనికి రాహుల్ గాంధీ అంటిముట్టని కాంగ్రెస్ నాయకత్వమే కారణం. ఆ స్థితి నుండి బయటకు రావడానికి కాంగ్రెస్‌కు మూడు సంవత్సరాలు పట్టింది. అదే సమయంలో కొవిడ్-19 వలన రెండు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని వదులుకుంది. బిజెపి అదనంగా పుంజుకొంది. అదే సమయంలో కాంగ్రెస్ మిత్రపక్షాలైన సిపిఐ, సిపిఐఎంలు, తమ పాపులారిటీ పడిపోగా జాతీయ స్థాయి పార్టీ



హోదాను కోల్పోయాయి. కొవిడ్-19 అధిగమించడానికి గోపూజ, పురాతన వైద్యపద్ధతులు ముందుకు తెచ్చి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ మూఢనమ్మకాలను ప్రజల్లో చొప్పించి లౌకికవాదుల మీద దాడిచేయించడం వల్ల లౌకికవాదపార్టీ కాంగ్రెస్‌కు పెద్ద దెబ్బ తలిగింది. కాంగ్రెస్ పార్టీ క్షీణతకు ఇడి,సిబిఐ, ఐ.టి దాడుల ప్రభావంతో కాంగ్రెస్‌వాదులు, నాయకులు తమ ఆస్తులను, అక్రమ సంపాదనపై దాడులు,అరెస్టులు తప్పించుకొనేందుకు ఇతరపార్టీలో చేరారు. దానితో కాంగ్రెస్ పాలితరాష్ట్రాలను అధికారంలో ఉన్నపార్టీ అక్రమంగా లాక్కొని తమ ప్రభుత్వాలను ఏర్పరచడంతో కాంగ్రెస్ మరింత బలహీనపడింది. ఆ బలహీనతల నుండి కాంగ్రెస్‌ను విడిపించే నాయకులు కరవైనారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకత్వానికి దూరంకావడంతో తిరిగి సోనియా గాంధీ, పాత కాంగ్రెస్ నాయకులే శరణ్యమని మల్లిఖార్జున ఖార్గేను కాంగ్రెస్‌పార్టీకి అధ్యక్షుడిగా శశిథరూర్‌పై ఆధిక్యం పొందారు. ఖార్గే నాయకత్వం ఐసియులో ఉన్న కాంగ్రెస్‌ను బయటకుతీసుకురాలేకపోగా పాత నాయకత్వం, హైకమాండే కాంగ్రెస్ నిర్ణయాలు తీసుకోవడంతో రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి అతీతంగా, విద్వేషరాజకీయాలకు వ్యతిరేకంగా భారత్‌జోడో యాత్రను కన్యాకుమారి నుండి కాశ్మీరు వరకు పాదయాత్రను జరిపి తన ఇమేజ్‌ను వ్యక్తిగతంగానూ, పార్టీ పరంగానూ పెంచుకొన్నారు. ఇదేసమయంలో జరిగిన కొన్నిరాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పుంజుకోలేదు. కానీ దేశ ప్రజలలో భారత్ జోడోయాత్రకు పాపులారిటీని సంపాదించగలిగారు. రాహుల్‌గాంధీ కాంగ్రెస్‌కు ప్రజల మద్దతు పెరిగిందనేది కర్ణాటక ఎన్నికల్లో నిరూపించారు. అదే సమయంలో రాహుల్ గాంధీ బిజెపి పన్నిన వలలో చిక్కుకొని అదాని, మోడీల స్నేహాన్ని బయటికి లాగి 10 లక్షల కోట్లు ఇండియా నష్టపోవడం, రెండువేల కోట్లు మోడీ అదాని కంపెనీలకు దోచిపెట్టిందని పార్లమెంటు, లోక్‌సభలలో రాహుల్ గాంధీ లేవనెత్తడంతో రాహుల్ గాంధీ ఎంపి పదవిని, ఇంటిని కోల్పోయేటట్లు బిజెపి చేయడంతో కాంగ్రెస్‌కు,రాహుల్‌కు మరింత సింపతి పెరిగింది. ఇవి అన్నీ కర్ణాటక ఎన్నికల్లో ప్రభావితం చూపినట్లే 2024 సాధారణ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ తన సంఖ్యాబలం పెంచుకొనే అవకాశం ఉంటుందని రాజకీయనిపుణులు ఆశపడుతున్నారు. బిజెపి వాస్తవంగా కాంగ్రెస్ ముక్త్ భారత్‌ను అమలు చేస్తూ రాహుల్‌ను లోక్‌సభ నుండి అనర్హుడిని చేసింది. ముందు ముందు కాంగ్రెస్‌మీద బిజెపి ఏ అస్త్రాన్ని ప్రయోగించినా నిలబడగలదనే బలం ప్రజలు కాంగ్రెస్‌కు ఇస్తున్నారు. లౌకిక రాజకీయాలకు ఇండియాలో కాలం చెల్లిందని, మూఢనమ్మకాలు, అబద్ధప్రచారం ప్రజల ముందుకు తెచ్చి ముచ్చటగా మూడోసారి బిజెపి అధికారాన్ని కోరుకుంటుంది. మూడోసారి బిజెపి నాయకుడెవరు? అనేది స్పష్టత లేదు. కానీ మూడోసారి బిజెపి అధికారానికి రావడమనేది అనుమానమే. కాంగ్రెస్ నాయకత్వంలో యుపిఎ పార్టీలు కలిసి పనిచేస్తాయా? లేదా? కాంగ్రెస్ అంటే భయపడే స్థితి కనుక వస్తే 2024 ఎన్నికల తరువాత యుపిఎ లౌకిక ప్రభుత్వం ఏర్పాటు జరుగుతుంది. ఎన్నికల ముందు వీరి మధ్య సయోధ్య సంభవం కాదు. కనుక కాంగ్రెస్ 120 ఎంపి సీట్లు పొందితే తప్పక సెక్యులర్ ప్రభుత్వం ఏర్పడగలదు. అందుకు ప్రపంచం, అమెరికాలు కూడా ఎదురుచూస్తున్నాయి. అమెరికా గతంలోవలె ఇతర దేశాలలో ప్రభుత్వాలను మార్చేస్థితి కోల్పోయింది. కనుక బిజెపి యుపిఏకాంగ్రెస్‌ల మధ్యపోటీ 2019లో వలే జోష్ కనిపించదు. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంమీదే రేపటి భారత్ భవిష్యత్తు, కాంగ్రెస్ ఫ్యూచర్ ఆధారపడి ఉంది. ●

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పొగాకు వాడకం!

బి.మధుసూదనరెడ్డి

ప్రపంచ మానవాళికి పెనుశాపంగా పరిణమించిన ఈ పొగాకు వాడకం మూలాన ప్రపంచవ్యాప్తంగా యేటా 80 లక్షల మంది మరణించడమే కాదు. వీరిలో 12 లక్షల మంది పరోక్ష ధూమపానం వల్ల కూడా మృత్యువాతపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు తెలియచేయడంతో వీటి వాడకం ఎంతటి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయో మనం ఇట్టే ఊహించవచ్చు. మానవాళికి ఇంతటి తీవ్ర నష్టాన్ని భరించలేని నొప్పిని కలుగచేస్తున్న ఈ పొగాకు వాడకానికి కళ్లెం వేయడానికి 1968లో జరిగిన సమావేశంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 31 తేదీని పొగాకు వ్యతిరేక దినంగా జరుపుకోవాలని నిర్ణయించడం, తద్వారా పొగాకు వాడకం మానవాళికి ఎంతటి నాశనాన్ని కలుగచేస్తుందో తెలియచేసే ఒక హెచ్చరికను తెలియచేయడం ఎంతైనా హర్షణీయం. ముఖ్యంగా ప్రపంచ మానవాళి విలువైన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపివేస్తున్న ఈ పొగాకు విషవాయువులో భాగమైన హుక్కా, చుట్టా, బీడి, సిగరెట్, ఖైనీ వాడకం మూలాన అవి మన ఆరోగ్యంపై పలు విధాలా దుష్పరిణామాలు చూపుతుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. అంతేకాకుండా పొగాకు వాడకంలో భారతదేశం రెండవస్థానంలో ఉండటం, పొగాకు నుంచి వెలువడే పొగలో 40వేలకుపైగా హానికరమైన రసాయనాలు ఉండటం,అందులో 70కిపైగా అత్యంత అపాయకరమైన కేన్సర్ కారకాలు ఉండటం మనల్ని ఎంతో గగ్గుర్పాటుకు, ఒకింత భయాందోళనలకు గురిచేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అదేవిధంగా పొగాకు వాడకంలో ఒక భాగమైన ధూమ



పానం చేసే వారికే కాకుండా పక్కన ఉండి ఆ పొగపీల్చే వారికి కూడా పెను ప్రమాదం పొంచి ఉండటం తీవ్రంగా ఆలోచించాల్సిన విషయం. ఇంకా చెప్పుకుంటూపోతే ధూమపానం వల్ల వచ్చే కేన్సర్‌లలో ఊపిరితిత్తుల కేన్సర్లు, నోటి కేన్సర్లు, అన్నవాహిక, కడుపు,మూత్రాశయం, మూత్రపిండాల కేన్సర్లు ముఖ్యమైనవిగా ప్రపంచ ఆరోగ్యసంస్థ నిపుణులు నిర్ణయించినేపథ్యంలో యావత్ ప్రపంచ మానవాళి ఈపొగాకు వాడకం విషయంలో ఎంతటి అప్రమత్తాన్ని పాటించాలో, వాటిని ఎంత దూరం పెట్టి మన విలువైన ఆరోగ్యాలను కాపాడుకోవాలో అంతా మన వివేకంపై ఆధారపడి ఉంటుంది. ఏదిఏమైనా పొగాకులో ఉండే కేన్సర్‌కారక రసాయనాలవల్ల కేవలం ఒకే రకమైన కేన్సర్ వచ్చే ప్రమాదమేగాక 36రకాల కేన్సర్లు సైతం వచ్చే అవకాశాలుపొంచి ఉండడంతో ఈ పొగాకు విషవాయువు ఏ స్థాయిలో మానవాళి ప్రాణాలతో చెలగాటమాడుతుందో మనం ఇట్టే ఊహించవచ్చు. ఏమైనా మనం పొరపాటున కూడా ఈ పొగాకు వాడకానికి అలవాటు పడ్డామంటే మన రోగనిరోధక శక్తి తగ్గడంతోపాటు గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, ఊపిరితిత్తుల వ్యాధి, మూత్రపిండాలు చెడిపోవడం,టిబి వ్యాధులు,మధుమేహం, కంటి, వినికిడి సమస్యలు, చిగుర్లకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశాలు మెండుగా ఉంటాయి. మనకు ఒకవేళ ఈ పొగాకు వాడకం అలవాటుఉంటే ఎలాగైనా ఈ పొగాకు వాడకానికి గుడ్‌బై చెప్పాల్సిందే. లేదంటే మన అమూల్యమైన ఆరోగ్యాన్ని కోరికోరి మనమే పాడుచేసుకున్న వారమవుతాం. తద్వారా మరణం సంభవించడానికి మనంతకు మనమే రాచబాట ఏర్పరచుకొన్నవారమవుతాం. పొగాకు వాడకానికి చరమగీతం పాడదాం. మన ఆరోగ్యాన్ని, ప్రాణాలను పది కాలాలపాటు కాపాడుకుందాం. ●

# కుక్కల దాడుల నియంత్రణకు చర్యలేవి?

మోటె చిరంజీవి

మొన్న అంబర్‌పేట్‌లో, నిన్న కాజీపేటలో వీధికుక్కల దాడులతో చిన్నారులు వణికిపోతున్నారు. ఎప్పుడు ఏవైపు నుంచి కుక్క దూసుకొస్తుందోనని జంకుతున్నారు. తెలంగాణలో వీధి కుక్కల స్వైరవిహారం రోజురోజుకు పెరిగిపోతుంది. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడే అధికారులు తూతూ మంత్రంగా స్పందించి వదిలేస్తున్నారు. అంబర్‌పేటలో కుక్కల దాడిలో నాలుగేళ్ల చిన్నారి బలైపోయాడు. ఆ వెంటనే చైతన్యపురిలో మరోనాలుగేళ్ల బాలుడిని కుక్కలు గాయపరిచాయి. నిన్న కాజీపేటలో ఉపాధి కోసం ఉత్తరభారతదేశం నుంచి వచ్చిన కార్మికుడి కుమారుడిపై కుక్కలు దాడి చేసి చంపాయి. ఇలా రోజూ ఏదో ఒక చోట చిన్నారుల ప్రాణాలకు ముప్పు పొంచిఉంది. అధికారులు సరైన ప్రణాళికలు అమలు చేస్తే వీధి కుక్కల నుంచి ఎలాంటి హాని ఉండదు. కానీ ఘటన జరిగిన రెండు మూడు రోజులు మాత్రమే హడావిడి చేసి ఆ తర్వాత గాలికొదిలేస్తే ఇలాంటి సంఘటనలే తలెత్తుతాయని విమర్శలు వస్తున్నాయి. కుక్కల అరుపులతో వీధుల్లో నడవడానికి పలువురు భయాందోళన చెందుతున్నారు. ఏక్షణాన ఏ కుక్క వచ్చి మీదపడుతుందోనన్న బెంగ స్థానికులను కుంగదీస్తోంది. కుక్కల బెడద లేకుండా చూడాలని వారు కోరుతున్నారు. కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. వీటి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోవడంతో గ్రామస్తులు హడలిపోతున్నారు. రాత్రి సమయంలో ఒంటరిగా వచ్చిన వాహనదారులపై దాడి చేస్తున్నాయి. పలువురు గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. పాలు పోసేవారు, పేపర్ బాయ్స్, వాకింగ్‌కు వెళ్లేవారు కుక్కల గుంపు చూసి భయపడిపోతున్నారు. బయటకు రావాలంటేనే భయమేస్తోందని చెబుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కుక్కలకు చర్మం ఊడిపోయి వ్యాధుల బారినపడుతున్నాయని, ఒక కుక్క నుంచి మరో కుక్కకు వ్యాపించడంతో అవి మనుషులను కరిస్తే ప్రమాదకరమని అంటున్నారు. అధికారులు వాటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. పలు గ్రామాల్లో ప్రతిరోజు వీధి కుక్కల వీరవిహారం చేస్తున్నాయి. మొరిగే కుక్క కరవదు అంటారు. కానీ మొరగని కుక్కలే కాదు మొరగేవి కూడా పిక్కపట్టుకొని పీక్కుతింటున్నాయి. రాత్రి, పగలు అని తేడా లేకుండా వెంటపడి మరీ కరుస్తున్నాయి. పాదచారులనే కాదు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని సైతం వదలడం లేదు. శునకాల దెబ్బకు ఇంటి నుండి బయటకు రావాలంటే భయపడే పరిస్థితి అనేక గ్రామాలలో నెలకొని ఉంది. కుక్కల బెడద రోజురోజుకి పెరిగిపోతుంది. పలు గ్రామాల్లో, మండలాల్లో, పట్టణాల్లోని ప్రతి గల్లీలో ప్రతిరోజు వీధి కుక్కలు వీరవిహారం చేస్తున్నాయి. ఒకప్పుడు కుక్కకాటుకి మానవుడి బొడ్డుచుట్టూ ఇంజక్షన్లు వేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో కుక్కకాటు బాధితులు కొంత ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రస్తుతం కుక్కకాటుకి నాలుగైదు ఇంజక్షన్లు వేస్తే సరిపోతుంది. శునకాలు ఘర్షణ పడుతూ ఒక్కొక్కసారి పాదచారులపై కూడా పడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ద్విచక్ర వాహనాలు దారులపై కూడా మరీ వెంటబడి కరుస్తున్నాయి. జంతు పరిరక్షణ చట్టం వల్ల వీధి కుక్కల సంఖ్య పెరిగి వాటి వీర విహారం కూడా పెరిగిపోయింది. గతంలో గ్రామపంచాయతీలు కుక్కల నియంత్రణకు ఏదో ఒక నియంత్రణ చర్యలు చేపట్టేవారు. కానీ ప్రస్తుతం ఏ గ్రామపంచాయతీ కూడా నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు. కుక్కల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వాటి బాధి



తుల సంఖ్య కూడా పెరిగిపోతూనే ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాలలో వీధి కుక్కల నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలి. కొత్త వ్యక్తులు గ్రామాల్లో కనిపిస్తే చాలు పరుగెత్తించి కరవడమే కాక పొలాలకు వెళ్లే రైతులు, వ్యవసాయ కూలీలపై, ఆడుకునే పిల్లలపై మీదపడి గాయపరుస్తున్నాయి. అదే విధంగా సాధు జంతువులైన కోళ్లు, ఆవుదూడలను గాయపరుస్తున్నాయి. ఈ కుక్కల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నియంత్రణ చర్యలు చేపట్టడంలో అలసత్వం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కుక్కకాటు వల్ల వచ్చే రేబిస్ వ్యాధితో ప్రతీ సంవత్సరం సుమారు 55వేల మంది మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థచెబుతోంది. ఆసియా, ఆఫ్రికాల్లో కుక్కకాటుకు సంబంధించిన కేసులు ఎక్కువగా కనిపిస్తాయి. భారతదేశంలో దాదాపు 30 నుంచి 60 శాతం రేబిస్ కేసులు, మరణాలు 15ఏళ్లలోపు పిల్లల్లోనే కనిపిస్తున్నాయి. కుక్కకాటు కేసుల్లో చాలావరకు అభద్రతాభావం కారణంగా జరుగుతాయి. ప్రతి కుక్క కొంతప్రాంతాన్ని తనదిగా భావిస్తుంది. ఇప్పుడు ఓవైపు మానవ జనాభా పెరిగిపోతుంది. మరోవైపు కుక్కలసంఖ్య కూడా వేగంగా పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కుక్కలు తమదిగా భావించే ప్రాంత విస్తీర్ణం తగ్గిపోతోంది. దీంతో వాటిలో అభద్రతాభావం పెరుగుతుంది. మానవులు, తమ ప్రాంతాన్ని ఆక్రమిస్తున్నారని వాటికి అనిపిస్తుంది. అలాంటి సందర్భంలో అవి దూకుడుగా ప్రవర్తిస్తా యి. కొన్నిసార్లు ప్రజల్ని భయపెట్టడానికి ప్రయత్నిస్తాయి. కుక్కలు మొరిగినప్పుడు పరుగెడితే అవి కరిచే ప్రయత్నం చేస్తాయి. అంతేకాకుండా ఉష్ణోగ్రతలు పెరగడం, తిండి దొరక్కపోవడం, పెద్ద శబ్దాలు, ప్రకాశవంతమైన లైట్లు కారణంగా కూడా వీధుల్లో ఉండే కుక్కలు దూకుడుగా ప్రవర్తిస్తాయి. పెంపుడు కుక్కలు, వీధి కుక్కలు కరవడంతో తేడాలను చూస్తే సాధారణంగా పెంపుడు కుక్కలకు తప్పుచేశామని గ్రహించే గుణం ఉంటుంది. అందుకే ఒకసారి కరవగానే అవివెనక్కితగ్గుతాయి. అదే వీధికుక్కలు ఇలా ఉండవు. వాటికి వేటాడే గుణంఉంటుంది. పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్లు ఇప్పిస్తారు. కానీ వీధికుక్కలకు ఎలాంటి టీకాలువేయరు. కాబట్టి వీధి కుక్కలు కరిస్తే రేబిస్ వ్యాధివచ్చే అవకాశం చాలా ఎక్కువ. రేబిస్‌లో రెండు రకాలు ఉంటాయి. మొదటిది డంబ్ రేబిస్,ఇది సోకితే కుక్క శరీరంలోని నరాలు బలహీనమవుతాయి. అది కదల్లేక ఎప్పుడూ ఒక దగ్గరే కూర్చొని ఉంటుంది. తర్వాత పక్షవాతంతో నాలుగురోజుల్లోనే చనిపోతుంది. రెండోది ఫ్యూరియస్ రేబిస్. ఇది సోకితే కుక్క మరణించడానికి పదిరోజులు పడుతుంది. ఈ సమయంలో అది మరింతగా కోపంగా, దూకుడుగా మారుతుంది. లాలాజలం మింగలేకపోతుంది. గొంతులోని నరాలు పక్షవాతానికి గురవుతాయి. కుక్క కరిచినప్పుడు ప్రథమ చికిత్సలో భాగంగా మొదటగాయాన్ని కనీసం పదినిమిషాల పాటు శుభ్రంగా కడగాలి. తర్వాత బీటాడిన్ క్రీమ్ రాయాలి. సాధారణంగా పెంపుడు కుక్కలకు టీకాలు ఇస్తారు కాబట్టి రేబిస్ వచ్చే ప్రమాదం ఉండదు. అందుకే దాన్నొక మామూలు గాయం లాగే పరిగణించాలి. ఒకవేళ వీధికుక్క కరిస్తే దాన్ని తప్పకుండా గమనించాలి. అది మరణిస్తే ఖచ్చితంగా యాంటీ రేబిస్ ఇంజెక్షన్ తీసుకోవాలి. తర్వాత పది రోజులపాటు వైద్యుల పర్యవేక్షణను కొనసాగిస్తుండాలి. కుక్క కరిచిన రోజుతోపాటు మూడో రోజు, ఏడోరోజు, పద్నాలుగో రోజు, 28వ రోజు ఇలా మొత్తం అయిదు ఇంజెక్షన్లు తీసుకోవాలని డాక్టర్లు చెబుతున్నారు. యాంటీ రేబిస్ ఇంజెక్షన్‌కు ముందు కంటే 'ఇమ్యునోగ్లోబులిన్' అనే మరోఇంజెక్షన్ కూడా ఇస్తారు. ప్రభుత్వాస్పత్రుల్లో దీన్ని ఉచితంగా అందచేస్తారు. కుక్కలు బయటికి రాకుండా, దాడి చేయకుండా ఉండాలంటే ఎవరు సాదే కుక్కను వారే జాగ్రత్తగా సమయానికి తిండిపెట్టి, వాటి ఆలనాపాలనా చూసుకున్నట్లయితే ఎటువంటిహాని జరగదు. అలాకాకుండా వాటికి సరిగ్గా తిండిపెట్టక, రోడ్లపై మీదకు వదిలిస్తే అవి ఇతరులపై దాడి చేస్తాయి. కుక్కలను పెంచుకునేవారందరూ వాటిని రోడ్లమీదకు వదలకుండా చూస్తే కుక్కల్ని కట్టడి చేయవచ్చు. వీధి కుక్కల సంఖ్య పెరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ●

## ప్రజావాక్కు



### ముప్ఫైరోజుల్లో సమాచారం ఇవ్వాలి

సమాచార హక్కు చట్టం 2005, సెక్షన్ 6(1) దరఖాస్తులను స్వీకరించిన పి.ఐ.ఓలు, సి.పి.ఐ.ఓలు దరఖాస్తు దారునికి ముప్ఫైరోజుల్లోగా సమాచారాన్ని ఇవ్వాలి. కానీ ఏళ్లగడిచినా సమాచారందరఖాస్తుదారుడికే రావడంలేదు. దాంతో దరఖాస్తు దారుడు సెక్షన్ 19(1), 19(3) ప్రథమ అప్పీలు, రెండో అప్పీలు చేస్తున్నాడు. దానివల్ల దరఖాస్తు దారునికి అవస్థలు తప్పడంలేదు. కేంద్ర,రాష్ట్రసమాచారం కమిషనర్‌లు అన్ని జిల్లాల్లోని జిల్లా కలెక్టర్‌లు డి.ఆర్.ఓలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాలు నిర్వహించాలి. సమాచార హక్కుచట్టాన్ని అమలు పరచని సిపిఐఓ,పిఐఓలపై తగుచర్యలు తీసుకోవాలని చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి. సెక్షన్ 4(1) బి ప్రకారం 17 అంశాలను వివరించే బోర్డులు పెట్టని అధికారులపై తగు చర్యలుచేపట్టాలి. అలాగే సమాచారహక్కు చట్టంపై ఇబ్బడిముబ్బడిగా అవగాహనా సదస్సులు అన్ని గ్రామాల్లో పెట్టాలి.

-శ్రీరాపు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా

### జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

భారతదేశ ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రభుత్వం, ప్రజల మధ్య జర్నలిస్టులది కీలకపాత్ర. నిత్యంప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలుసర్కారు దృష్టికితీసుకెళ్లి పరిష్కారానికికృషి చేస్తారు. జనంకోసం ఎల్లప్పుడూ నిస్వార్థ సేవలు అందిస్తారు. అలాంటి జర్నలిస్టుల అందరికీ తెలంగాణ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలోనూ, ప్రస్తుతమూ తీపికబురు అందించింది. అయితే స్థలాల పంపిణీని ఆయా నియోజకవర్గ పరిధిలోని స్థానిక ఎమ్మెల్యేలకు బాధ్యత అప్పగించింది. పంపిణీలో చిన్నా పెద్ద పత్రికలు, మీడియా ఛానల్‌లు అనే తేడా లేకుండా ప్రతి ఒక్క జర్నలిస్టుకుపట్టాలు అందచేయాలి. కొందరికిఇచ్చి మిగతా వారికి ఇవ్వకుండా వాళ్లని పక్కనపెట్టరాదు. అందరికి సామాజిక న్యాయం చేకూర్చి ఆదుకోవాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### పర్యాటకరంగంలో విదేశీ పెట్టుబడులు

శ్రీనగర్‌లోజరుగుతున్నజి-20 సదస్సులో పర్యాటకరంగంలో 100శాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని,త్వరలో జాతీయపర్యాటక విధానాన్ని ప్రకటించనుందని పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయం. ఎన్నోఅందమైనప్రదేశాలు,ఆధ్యాత్మిక క్షేత్రాలు, వారసత్వ నిర్మాణాలతో ఎంతో జీవవైవిధ్యం కలిగిన మన దేశంలో పర్యాటకుల సంఖ్యపెరగడం వల్ల విదేశీ ద్రవ్యం పెరగడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

### వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులుప్రకృతిసంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులను కూడా కలిగిఉంటుంది. ఈ భూమిపై ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవుల వలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాలి. ఈభూమిపైఉన్న ప్రతిజీవికి పర్యావరణ వ్యవస్థలో పాత్ర ఉంది. కానీ దురదృష్టవశాత్తు ప్రపంచంలోని అనేక జంతువులు నివాస నష్టం, అక్రమ వేట, వేట మొదలైన వాటి కారణంగాక్రమంగా అంతరించిపోతున్న సంఖ్యను పెంచుతున్నాయి. వన్యప్రాణుల వలన ప్రకృతికి మానవాళికి దోహదపడే అంశాలు ఎన్నో,ఎన్నెన్నో ఉన్నాయి. మన వన్యప్రాణులను రక్షించడానికి ఎటువంటి కఠినమైన చర్యలు తీసుకోకపోతే మన జంతువుల,ఆవాసాలుఅంతరించిపోవడంమానవ జాతిపై కూడా ఘోరమైన ప్రభావం చూపుతుంది.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### బహు నాయకత్వంతో సమస్యలు

ఇద్దరు నాయకుల మధ్య ఉన్న పోటీ వారి మధ్య ఏర్పడిన గొడవలు,విబేధాలకారణంగా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం పతనమైంది. ఇలాంటి కారణాలతోనే పంజాబ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవలేకపోయింది. రాజస్థాన్‌లో ఇద్దరు నాయకుల మధ్య గొడవలు. మనస్పర్థలు ఆరాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడినమొదటి నుంచిఉన్నాయి. ఇప్పుడు అవి తీవ్రరూపం దాల్చాయి. కర్ణాటకలోనూ అదేసమస్య. ఇద్దరు బలమైన నాయకులను ఒప్పించి బుజ్జగించి లాలించవలసి వచ్చింది. ఆరాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం కిందామీద పడవలసి వచ్చింది. ఇక తెలంగాణ రాష్ట్రంలో అయితే ఇద్దరు ముగ్గురుకాదు ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడే నాయకుల సంఖ్య లెక్కకి మించి ఉంది. నాయకుడు ఒక్కడే ఉంటే ఎన్నిక ఏకగ్రీవం అవుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### దళితుల సమస్యలపై దృష్టి పెట్టండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తుంది. అందులో దళితులకు ఉన్న భూములకు సరిహద్దులు, సర్వే నంబర్లు, రైతుకు పాసుబుక్కులు, వారసత్వచట్టాలు,అసైన్మెంట్ భూముల యాజమాన్య హక్కుల గురించి నూతనచట్టాలు అమలుచేయాలి. దళితుల భూములను వారికే చెందేలా చట్టాలు

- వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



ప్రసంగిస్తున్న కేసన శంకరరావు తదితరులు

# విజయవాడ వార్త

## ఓబిసి స్థితిగతులపై అధ్యయన కమిషన్స్ సిఫార్సుల అమలు శూన్యమేనా?

### -ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు 'కేసన'

**గుంటూరు, మే 24, ప్రభాతవార్త ప్రతినిధి:**
బిసిల స్థితిగతులపై అధ్యయం చేయటం కసం రెండు కమిషన్స్ వేయటం జరిగిందని,అయితే వాటి అమలులో కాలయాపన జరుగుతోందని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు ఆవేదన వ్యక్తం చేశారు.. బుధవారం ఇక్కడి బిసి సంక్షేమసంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఇప్పటి వరకు కేంద్రస్థాయిలో ఏర్పాటైన కాకా కాలేల్కర్ కమిషన్, బిపి మండల్ కమిషన్స్ కేవలం బిసి నేతల ఒత్తిడి మేరకు కంటి తుడుపుగా కమిషన్స్ వేస్తున్నారనే తప్ప ప్రభుత్వాలు ఆయా సిఫార్సులను ఆమోదించిఅమలు చేయటంలో చిత్తశుద్ధి కన్పించటం లేదన్నారు.

కాగా ఓబిసిల తరగతుల నేత మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటికీ మన ఆశలన్నీ అడియాశలయ్యాయని అన్నారు.. త్వరలో ఎన్నికలు రాబోతున్నాయని, అంతేకాకుండా రాజకీయపార్టీలు తమ గెలుపుకోసం ఓబిసిల ఓట్లను పొందటానికి జపం చేస్తున్నాయని అన్నారు.. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఓబిసి కులాల జనాభా లెక్కలు సేకరణ, కేంద్ర, రాష్ట్రల్లో ఓబిసిల మంత్రిత్వ శాఖ ఏర్పాటు , క్రిమిలేయర్‌ను తీసి వేయటం, కేంద్ర సర్వీసుల్లో 27శాతం విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో పొందుపరచటం, ఉద్యోగ ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీల వలే సదుపాయం కల్పించటం, వంటి ఈ అయిదు డిమాండ్లను పార్లమెంట్‌లోఆమోదించాలని కోరారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార ్యదర్శి కుమ్మరిక్రాంతి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లే ఈశ్వరరావు, బిసి గుంటూరు అర్బన్ అధ్యక్షుడు ఉప్పుటూరి పేరయ్య, బిసి నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే పేదరిక నిర్మూలన

### -జిల్లాలో 'జగనన్న విద్యాదీవెన' రెండో విడత నిధుల విడుదల



**గుంటూరు, మే 24, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదరికాన్ని జయించాలంటే విద్యతోనేసాధ్యం అవుతుందని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులకు విద్యను అందించటానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నుంచి సిఎంజగన్ రాష్ట్రవ్యాప్తంగా జగనన్న విద్యా దీవెన రెండో విడత నిధులు జమచేసే కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్‌లోని విసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ,జడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా, ఎమ్మెల్యే కిలారి రోశయ్యతో కలిసి వీక్షించారు. జిల్లాలో విద్యాదీవెన పథకం రెండో విడత నిధులు 28,145 మంది విద్యార్థులకు మంజూరు చేసిన రూ.28,28,90,203 చెక్కును జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా విద్యార్థులకు అందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు పేదలకు ఉచితంగా అందంచేందుకు జగనన్నవిద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, విదేశీ విద్యాదీవెన కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు.. విద్యకోసం పేదలకు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదని, జగనన్న విద్యాదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అందిస్తున్నారని తెలిపారు. జిల్లాలో జగనన్న విద్యాదీవెన రెండో విడత నిధులను 28,145 మంది విద్యార్థులకు రూ.28.28 కోట్లు వారి తల్లుల ఖతాలకు జమ చేయటం జరిగిందన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర శాలివాహన,కుమ్మరి కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదనరావు, బిసిసంక్షేమ శాఖ అధికారి నర్సారెడ్డి, ఎన్ఆర్ఈడీసి డైరెక్టర్ కొత్త చిన్నపరెడ్డి, స్టేట్ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబూదా షరీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.



సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న విద్యా దీవెన' రెండో విడత నిధులు జమ చేసే కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

## సివిల్స్‌లో తెలుగు విద్యార్థుల సత్తా...అవగాహన సంస్థ హర్షం

**గుంటూరు కల్చరల్, మే 24, ప్రభాతవార్త :**
ప్రతిభా పాటవాలకు అసలు సిసలైన పరీక్ష సివిల్స్‌లో తెలుగువారు మరోసారి సత్తాచాటి తెలుగువారి ప్రతిభాపాఠవాలను దేశప్రజలకు తెలియజేయడం పట్ల అవగాహన సంస్థ హర్షం ప్రకటించింది.100 లోపు ర్యాంకుల్లో తెలుగువారు ఉండడం తెలుగు రాష్ట్రాల నుండి 46మందికి పైగా సివిల్స్‌లో అర్హత సాధించడం గొప్ప విషయమని భవిష్యత్తులో వీరందరూ దేశవ్యాప్తంగా మంచి అధికారులుగా గుర్తింపు తెచ్చుకొని తెలుగువారి ఖ్యాతిని ఇనుమడింప చేస్తారని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.విజేతలైనవారు సమాజసేవే తమ లక్ష్యమని ప్రజలకు మంచి చేస్తామని,తమ తల్లిదండ్రుల స్ఫూర్తితోనే తాము ఈ గెలుపు సాధించామని చెప్పటం గొప్ప విషయమని కలెక్టర్లుగా ఇతర ఉన్నత అధికార్లుగా పదవీ బాధ్యతలు చేపట్టి నిజాయితీ.అంకితభావంతో పనిచేసి తన ఊరికి,తమ తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

### ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో

## చిన్నారులకు వేసవి విజ్ఞాన శిబిరం

**గుంటూరు, మే 24, ప్రభాతవార్త ప్రతినిధి:**
స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు సంబంధించి సైన్స్ సబ్జెక్టులో ఎండోక్రైన్ సిస్టమ్ ఫంక్షనింగ్ గ్లాండ్స్ ఇన్ ఎండోక్రైన్



సిస్టమ్ , హార్మోన్ ఫంక్షన్ గురించి చిన్నారులతో సమీక్షించారు. అదేవిధంగా ఆంగ్ల భాషకు సంబంధించి వివిధ అంశాలను వివరించారు.. పిల్లలచేత నోటితో పలికించి రాయించారు. అదేవిధంగా పిల్లల మానసిక వికాసం కోసం కొన్నికథలు చెప్పి పాటలు పాడించారు.. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు.. జువాలజీ లెక్చరర్ మణి, గ్రంథాలయాధికారి ఎస్ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం పర్యటనకు పకడ్బందీ చర్యలు

**గుంటూరు, మే 24, ప్రభాతవార్త ప్రతినిధి:**
తుళ్లూరు మండలం వెంకట పాలెంలో ఈనెల 26న నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం ఇంటి పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈసందర్భంగా ఏర్పాట్లను బుధవారం సాయంత్రం వెంకటపాలెంలో మంత్రి రజనీ, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, బాపట్ల ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి, సిఆర్డీఏ అడిషనల్ కమిషనర్ అలీం బాష, తాడికొండ నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జి కత్తెర సురేష్ కుమార్ పరిశీలించారు.. అనంతరం కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సభా వేదిక వద్ద జెసి రాజకుమారి, అసిస్టెంట్‌కలెక్టర్ శివనారాయణశర్మతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సభా స్థలి ప్రాంతంలో వేదిక, గ్యాలరీల నిర్మాణం, పార్కింగ్ ప్రదేశాల్లోచేపట్టాల్సిన చర్యలపై చర్చించి సూచనలుచేశారు. భారీఎత్తున ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా మంచినీరు అందుబాటులో ఉంచాలని, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. వెంకటశివరామిరెడ్డి, ట్రైనీ కలెక్టర్లు మోవిడి వాణి. సాయిశ్రీ, రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకరరెడ్డి, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, సాంఘిక సంక్షేమశాఖ డీడీ మధుసూదనరావు, జిల్లా వ్యవసయా అధికారి నున్నా వెంకటేశ్వర్లు, జిల్లా పైపౌరసంబంధాల సంస్థ మేనేజర్ లక్ష్మీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.







సమీక్షలో మంత్రి రజనీ, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి, సిఆర్డీఏ అడిషనల్ కమిషనర్ ఆలీం బాష, తదితరులు

## క్రీడలు శారీరక ధారుడ్యానికి మానసిక ప్రశాంతతకు దోహదకారి..

### ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, వెంపాటి రజని వెల్లడి

**ఎ కొండూరు, మే 24, ప్రభాత'వార్త' :**
ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో షేక్ యాసిన్, వల్లారపు వంశీల ఆధ్వర్యంలో ఈ నెల 24 నుండి జూన్ 5 వరకు ఎన్‌టిఆర్ జిల్లా స్థాయిలో సుమారు 30 క్రికెట్ టీమ్‌లు పాల్గొనే ఈ సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్స్ పోటీలను ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) ఎ కొండూరు సర్పంచ్ వెంపాటి రజని, నరసింహారావులు చీమలపాడు జడ్పీ హైస్కూలు ఆట స్థలంలో బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) వెంపాటి రజని, నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ క్రీడలు శారీర ధారుడ్యానికి మానసిక ప్రశాంతకు ఎంతో దోహదపడతాయని ఈ సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్స్‌ను నిర్వహించడం వల్ల గ్రామాల్లో యువత జూద క్రీడలు, ఇతర చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా, సాంప్రదాయ క్రీడల వైపు గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సమ్మర్ క్రికెట్ క్రీడలను ప్రోత్సహించడం మంచి సాంప్రదాయమని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్), రజని, నరశింహారావులు అన్నారు. ఈ సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్స్‌లో గెలిచిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ.15వేలు ఎంపిపి నాగలక్ష్మి, చెన్నారావు దంపతులు రెండో బహుమతి ఎ కొండూరు సర్పంచ్ వెంపాటి రజని నరసింహారావులు అందచేస్తారని నిర్వాహకులు యాసిన్, వంశీలు తెలిపారు. ఈ రోజు ప్రారంభం రోజున బుధవారం చీమలపాడు, కృష్ణారావుపాలెం జట్లు మధ్య క్రికెట్ పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సిద్దం పద్మ, వెంకటేశ్వరరావు, జడ్పీ హైస్కూలు విద్యా కమిటీ మాజీ చైర్మన్ పి.వడ్డీ కాసులు, సర్పంచ్ మోర్ల లక్ష్మి సాంబశివరావు, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా నాయక్, పిఎసిఎస్ చైర్‌పర్సన్, గుర్రాల వెంకటరావు, రామచంద్రాపురం గ్రామ సచివాలయ సెక్రటరీ మరీదు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తా

### .. ఎన్టీఆర్ జిల్లా అడ్‌హక్ కమిటీ జనరల్ సెక్రటరీ నాగబాబు

**ఎ కొండూరు, మే 24, ప్రభాత'వార్త' :**
ఆంధ్రప్రదేశ్ గ్రామ మరియు వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంగం నూతన కార్యవర్గాన్ని విజయవాడలో ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో ఎపి రాష్ట్ర అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ రజాక్, జనరల్ సెక్రటరీగా కెవి సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంకా ఈ నూతన కార్యవర్గంలో ఎన్‌టిఆర్ జిల్లా అడ్‌హక్ కమిటీలో అధ్యక్షుడిగా మాదుగుల నవీన్, జనరల్ సెక్రటరీగా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామ సచివాలయ సెక్రటరీ మరీదు నాగబాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగబాబు ఆదివారం ప్రభాత'వార్త'కు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లా గ్రామ సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని జనరల్ సెక్రటరీగా తనకు అప్పగించిన బాధ్యతను ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ఉద్యోగుల న్యాయపరమైన పోరాటానికి తనవంతు సహకారం అందించి తనకు అప్పగించిన ఈ బాధ్యతను మరింత న్యాయం చేస్తానని నాగబాబు పేర్కొన్నారు.



## హజరత్ గౌసె పాక్ బడేపీర్ మహాత్ముల లంగర్ షరీఫ్

**వేమూరు, ఏప్రియల్ 24, ప్రభాతవార్త :**వేమూరు మండలం జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ షరీఫ్‌లో నఖీబుల్ ఔలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా వారి దివ్య ఆశీస్సులతో ప్రముఖ సూఫీ సిద్దాంత ఆద్యులు, బొగ్దాద్ షరీఫ్‌లో వేంచేసియున్న హజరత్ మహబూబ్ సుభాని, గౌసెపాక్ బడేపీర్ మహాత్ముల వారి లంగర్ షరీఫ్ కార్యక్రమాన్ని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ నిర్వాహకుల అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ కులమతాలకతీతంగా దర్బార్‌కు వచ్చిన బాబా వారి భక్తులకు నిర్వహించారు.

## ఏపిలో హెచ్‌డిఎఫ్‌సి అతిపెద్ద రుణమేళా

**విజయవాడ, ఏప్రియల్ 24, ప్రభాత'వార్త' :** భారతదేశంలోని ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఋణమేళాను నిర్వహిస్తోంది. ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా కలెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్ పాల్గొన్న కార్యక్రమాన్ని హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంక్ హెడ్ సిఆర్‌బి రాహుల్ శ్యామ్ శుక్లా ప్రారంభించారు. దాదాపు 3500 మంది వినియోగదారులు అతిపెద్ద ఋణమేళాకు హాజరయ్యారు. ఇందులో చిన్న, సన్నకారు రైతులు, ఎఫ్‌పివోలు, అగ్రిస్టార్టప్‌లు, చిన్న అగ్రి వ్యవస్థాపకులు, ట్రాన్స్‌పోర్టర్లు, దుకాణదారులు, ఆరోగ్య సంరక్షణ సంస్థలు, ఎంఎస్‌ఎంఈ ప్రతినిధులు ఉన్నారు. కమర్షియల్ అండ్ రూరల్ బ్యాంకింగ్ గ్రూప్ ద్వారా నిర్వహించిన మేళాలో తన ఉత్పత్తులు, సేవల అవలోకనాన్ని అందించింది. వినియోగదారులతో సహా 14వేల మంది వ్యక్తుల జీవితాల్లో మార్పులను అందించే దిశలో వేలమంది వినియోగదారుల కుటుంబాలకు రుణమంజూరు లేఖలను అందించింది.


## అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు, రైతన్నలు హైరానా

**ఎ కొండూరు, మే 24, ప్రభాత'వార్త' :**తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రభుత్వ అప్రకటిత విద్యుత్ కోతలకు నిరసనగా ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.57వేల కోట్ల అదనపు భారాన్ని ప్రజలపై మోపి తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని కృష్ణారెడ్డి ప్రభుత్వ తీరును విమర్శించారు. గత 3 రోజుల నుండి సబ్‌స్టేషన్ అధికారులు త్రీఫేస్ విద్యుత్ సరఫరాను నిలిపివేశారని వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం వల్ల రైతుల మెడకు ప్రభుత్వం ఉరితాళ్లు వేయడమేనని ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకుని రైతులను ఆదుకోవాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. రోజుకు 6 గంటల నుండి 9 గంటల వరకు అప్రకటి విద్యుత్ కోత వల్ల వినియోగదారులు నానా అవస్థలు పడుతున్నారని, ఈ వేసవిని దృష్టిలో పెట్టుకుని అప్రకటిత విద్యుత్ కోతను వెంటనే నిలిపివేయాలని, ఈ విషయంలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి తెదేపాను అధికారంలోకి తీసుకొని రావడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని కృష్ణారెడ్డి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో విజయవాడ టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, మండల పరిషత్ మాజీ చైర్మన్ వాసం మునియ్య మండల ప్రధాన కార్యదర్శి, మాజీ ఉపసర్పంచ్ వనపర్ల డేవిడ్‌రాజు, తిరువూరు నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ (ఎ కొండూరు) బలుమూరి నాగపద్మ, రమేష్ దొరగారు, గొర్ల రమేష్‌రెడ్డి, ఏలియా బాబు, ఎస్ నరసింహారావు, తరిగొప్పుల హుస్సేన్, భీమాల నాగేశ్వరరావు, షేక్ రజాక్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అందరికీ గృహ కల్పనే ప్రభుత్వ ధ్యేయం

**నరసరావుపేట, మే 24 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహకల్పనే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్‌శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని టిడ్కో ఇళ్ళకు సంబంధించి గృహ ప్రవేశాలను సాంప్రదాయంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. అతిథులుగా రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పాల్గొన్నారు. లబ్దిదారులను ఉద్దేశించి మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడ్కో ఇళ్లకు సంబంధించి తెలుగుదేశం పార్టీ దుష్ప్రచారం చేస్తుందన్నారు. అవాస్తవాలను ఆ పార్టీకి సంబంధించిన మీడియా సైతం ప్రతి రోజు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. తూతూమంత్రంగా ఇళ్ళు నిర్మించి ఎక్కడికక్కడ వాటిని వదిలేశారని తెలిపారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షల ఇళ్ళకు సంబంధించి త్రాగునీరు, డ్రైయినేజీ, విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక వసతులను వేల కోట్లతో ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 12,500లకు పైగా టిడ్కో ఇళ్ళను లబ్దిదారులకు అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. నరసరావుపేటలో టిడ్కో ఇళ్లకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృషి చేశారని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కనీసం రోడ్డు మార్గం కూడా ఏర్పాటు చేయకుండా ఎన్నికలకు ముందు లబ్ది పొందేందుకు టిడిపి హడావుడిగా టిడ్కో ఇళ్ళను నిర్మించిందన్నారు. లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు తమ ప్రభుత్వం రూ.14 కోట్లతో విద్యుత్ సౌకర్యం, రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా ఎటువంటి వర్షాలు, వరదలు వచ్చినా ఇళ్ళకు చేరుకునేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కల్వర్టు నిర్మించామని తెలిపారు. సమీపంలో ఉన్న డంపింగ్‌యార్డును మరో ప్రాంతానికి తరలించేందుకు ఇప్పటికే టెండర్లు పిలవడం జరిగిందని, పనులు ప్రారంభం కానున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, ఇన్‌ఛార్జి కమిషనర్ ఓలేటి శ్రీనివాసరావు, టిడ్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.




లబ్దిదారురాలు సుంకేసుల విజయలక్ష్మికి టిడ్కో ఇళ్ళ పత్రాలను అందజేస్తున్న కలెక్టర్, మంత్రి, ఎమ్మెల్యే

# పేదలను దోచుకునే ప్రభుత్వం వైకాపా

### మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి, మే 24, ప్రభాత వార్త :** నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాణ్యమైన విద్యుత్‌ను సరమైన ధరకే అందిస్తే నేటి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విద్యుత్ బిల్లులు బాధుడుతో పేద మధ్య,తరగతి ప్రజలను దోచుకుంటున్నారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా స్థానిక విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద బైఠాయించి తెలుగుదేశం శ్రేణులు నిరసన తెలిపారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమానుద్దేశించి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పేదలపై విద్యుత్ చార్జీల భారం మోపుతుందని, పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే



తగ్గించాలని డిమాండ్ చేశారు. మిగులు ఉన్న విద్యుత్ రాష్ట్రాన్ని నేటి ముఖ్యమంత్రి జగన్‌కు అప్పజెప్పితే విద్యుత్ లేని రాష్ట్రంగా తయారు చేశారని అన్నారు. గతంలో యూనిట్‌కు ఒక్క పైసా కూడా పెంచకుండా చంద్రబాబు పాలన చేశారని, సౌర విద్యుత్‌ను నాశనం చేసి రాష్ట్రంలో విద్యుత్ కొరతతో అంధకార రాష్ట్రంగా మార్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు అతిపెద్ద భారం విద్యుత్ బిల్లుల రూపంలో బాదుడుగా మారిందన్నారు. ఎన్నికల ముందు నేను విన్నాను, ఉన్నాను మాట తప్పను, మడమ తిప్పను చెప్పిన ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి రాగానే విన్న మాటలు, అన్న మాటలు ఏమయ్యాయన్నారు. విద్యుత్ కొరత పెంచిన రేట్లు సరైన సదుపాయం లేక రాష్ట్రంలో పరిశ్రమలు కూడా పారిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదని వారి మెడలకు విద్యుత్ మీటర్ల రూపంలో ఉరితాడు బిగించారన్నారు. విద్యుత్ కార్పోరేషన్ మీద అప్పు తెచ్చిన 25వేల కోట్ల రూపాయలు ఏం చేశారో చెప్పాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పేద వాడిని దోచుకునే ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జగన్ ప్రజలకు చెప్పే రోజులు పోయాయని, దోచుకోవడం, దాచుకోవడం పనిగా పెట్టుకున్న జగన్‌కు రాబోయే రోజుల్లో 175నియోజకవర్గాల్లోను ప్రజలు బుద్ధి చెబుతారని ఆలపాటి అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, మైనార్టీ నాయకులు ఖుద్దూస్, ఈదర వెంకట పూర్ణచంద్, కుదరవల్లి శ్రీనివాసరావు, మల్లవరపు విజయ్,శాఖమూరి చిన్నా, రావిసూర్యకిరణ్‌తేజ, తదితర కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 26న జరిగే రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

**తెనాలి, మే 24, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తెనాలి తాలూకా యూనియన్ కార్యవర్గ సమావేశం స్థానిక ప్రభుత్వ వైద్యశాల్లో బుధవారం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈనెల 26న జరిగే రిలే నిరాహార దీక్షలను ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగ సమస్యలను ప్రాధాన్యత అంశంగా చేర్చకపోవడం వలన ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వలన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ డిఎలను సరెండర్ లీవ్‌లను జిపిఎఫ్ బిల్లులను తక్షణమే ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో తెనాలి తాలూకా యూనిట్ అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సుధీర్‌బాబు, కారయదర్శి సౌజన్యశ్రీ, సహాధ్యక్షులు శ్రీనివాసరావు, సైదులు, రామచంద్రరావు, జగదీష్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరావు, మరియదాసు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1నుండి ఆలపాటి ఆధ్వర్యంలో పెళ్ళి కానుక

**తెనాలి,మే 24, ప్రభాత వార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాలు ముగుస్తున్న క్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేద వర్గాల ప్రయోజనం కోసం తమ సొంత నిధులతో సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు శాఖమూరి నారాయణ



ప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శాఖమూరి చిన్నా మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా తెనాలిలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్న సంగతి అందరికి తెలిసిందేనని ఆ వేడుకలు ముగింపుగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మరోవినూత్న పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. తెల్లరేషన్ కార్డు కలిగిన పేద కుటుంబం వారు వారి ఇళ్ళలో వివాహాలు జరుపుకుంటూ 10రోజుల ముందుగా పార్టీ కార్యాలయంలోని కమిటీ వారికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆ విధంగా దరఖాస్తు చేసుకున్న వారిని కమిటీ వారు సెలక్టు చేసిన వారికి పెళ్ళి కానుక ఇవ్వడం జరుగుతుందన్నారు. పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన నిబంధనలు వివరించారు. వధువు, లేదా వరుడు తెనాలి నియోజకవర్గానికి చెందినవాడై ఉండాలని, వారి మత ఆచారం ప్రకారం మంగళసూత్రం, లేదా ఉంగరం పెళ్ళి కానుకగా నేరుగా పెళ్ళి పందిరిలోనే అందజేస్తామని తెలిపారు. ఇతర వివరాలకు పార్టీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఈదర వెంకట పూర్ణచంద్, గుమ్మడి ప్రసాద్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, కుదరవల్లి శ్రీనివాసరావు, తవ్వా నాగ ప్రసాద్, దంతాల ప్రేమ్‌కుమార్, మల్లవరపు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు వరి కుప్ప దగ్ధం

**భట్టిప్రోలు,మే 25, ప్రభాత వార్త :** పిడుగు పడి వరి కుప్ప దగ్ధమైన సంఘటన మండలంలోని అద్దేపల్లి బాడవ పొలంలో బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. బాధితుడు కనపర్తి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం ఒక్కమారుగా వాతావరణంలో మార్పుల సందర్భంగా ఉరుములు, మెరుపులు సంభవించాయన్నారు. ఈ నేపధ్యంలో మూడు ఎకరాల వరి కుప్పఐ పిడుగు పడిందన్నారు. వాటి విలువ రూ.1,50,000/లు ఉంటుందని బాధితుడు తెలిపారు. కౌలుకు తీసుకొని వరి సాగు చేశానని, రెండవ పంటగా వేసిన మొక్కజొన్న పూర్తయిన వరి నూర్పిడి చేద్దామని కుప్ప అట్టి పెట్టాను అన్నాడు. వ్యవసాయం చేయడానికి పెట్టిన పెట్టుబడి ఖర్చులు కూడా ఏమీ మిగలకుండా పూర్తిగా నష్టపోయామని సురేష్ వాపోయారు.



# ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ పరిధిలో కారుణ్య నియామకం

**తెనాలి,మే 25, ప్రభాత వార్త :** జిల్లా పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా యాజమాన్య పరిధిలోని కార్యాలయాల నందు కారుణ్య నియామకం క్రింద 12మందికి టైపిస్టులుగాను, 19మందికి ఆఫీసర్ సబార్డినేటర్లుగాను, మరో ఏడుగురికి దిగువశ్రేణి టైపిస్టులుగా, ఒకరికి జూనియర్ స్టెనోగా పదోన్నతి ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. సదరు కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షత వహించి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జె.మోహనరావు, సిఇఓ కన్వీనరుగా వ్యవహరించారు. వైస్ ఛైర్మన్ శొంఠిరెడ్డి నర్సిరెడ్డి, రాష్ట్ర మినిస్ట్రీరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, హేమంతరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు. జడ్పి ఛైర్‌పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ కొత్తగా ఉద్యోగాలు పొందిన వారు కష్టపడి పని చేయాలని సిసిఎ రూల్స్ తప్పక తెలుసుకుని పాటించాలని సూచించారు.



# మౌలిక వసతులు కల్పిస్తాం...గృహ నిర్మాణాలు చేపట్టండి

### హౌసింగ్ ఏఈ సుబ్బారావు

**కొల్లిపర,మే 24 ప్రభాతవార్త:** జగనన్నకాలనీల్లో స్థలాలు పొంది ఇళ్ళ నిర్మాణం చేపట్టని ప్రతి లబ్ధిదారుడు నిర్మాణాలు ప్రారంభించాలని హౌసింగ్ ఏఈ సుబ్బారావు అన్నారు.బుధవారం మండల పరిధిలోని వల్లభాపురం, కొల్లిపర గ్రామాల్లో జగనన్నకాలనీల్లో నిర్వహిస్తున్న గృహ నిర్మాణాలను అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్నకాలనీల్లో అనేక మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు.ప్రారంభించిన వెంటనే నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు.గృహ నిర్మాణాలను పరిశీలించిన వారిలో వివిధ శాఖాధికారులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# మైనార్టీలకు మేలు చేయండి

### - ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

**పొన్నూరు,మే 24,ప్రభాతవార్త:** రాష్ట్ర మైనార్టీ కమీషన్ ఛైర్మన్, సభ్యులు ప్రభుత్వ సలహాదారు డాక్టర్ సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైనార్టీ కమీషన్‌ను ముందుండి సక్రమంగా నడిపించాలని, మైనార్టీల సమ్యలు తీర్చే విధంగా పనిచేయాలని సూచించారు. మైనార్టీ కమీషన్‌కు మంచిపేరు తెచ్చే విధంగా కమిటి పనిచేయాలని సూచించారు.సజ్జలను కలిసినవారిలో మైనార్టీ కమీషన్ ఛైర్మన్, సభ్యుడు షేక్ సైఫుల్లా,తదితరులున్నారు.



# రైతులను దగా చేసిన వైకాపా ప్రభుత్వం

### - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు,మే 24,ప్రభాతవార్త:** రైతులకు మేలు చేస్తామని అధికారంలోకి వచ్చి వైకాపా ప్రభుత్వం రైతులు పండించిన ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా, వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించకుండా దగా చేసిందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో ఇదేం ఖర్మ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. అందుకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. పర్యటిస్తున్న



నరే ంద్రకుమార్‌కు మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈసారి అవకాశం ఇవ్వాలని నరేంద్ర కోరారు. సెంటు స్థలం ఇచ్చి ఈ రాష్ట్ర ప్రజలకు ఏదో మేలు చేసినట్లు ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంటుందన్నారు. సెంటు స్థలం ఏమి సరిపోతుందని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తుంటే వారిపై దాడులకు దిగడం, కేసులు నమోదు చేయడం వంటి కార్యక్రమాలకు దిగుతుందన్నారు. రానున్న కాలంలో వైకాపాకు సరైన బుద్ధి చెప్పకపోతే రాష్ట్రంలో ప్రజలు బ్రతకలేరన్నారు. రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి ఒక్క టిడిపికే సాధ్యమన్నారు. ప్రజలు బాగా ఆలోచించి వైకాపాను గద్దెదించాలని, టిడిపికి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, మాదల వెంకటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీఎమ్మెస్ మెషీన్ మానసిక రుగ్మతల నుంచి ఉపశమనం కలిగిస్తుంది

**తాడేపల్లి, మే 24, ప్రభాతవార్త :** ఎన్నారై జనరల్ హస్పటల్ నందు మానసిక వ్యాధులతో బాధపడుతున్న పేషంట్ల కోసం ఏర్పాటుచేసిన ఆర్టీఎమ్మెస్ మెషీన్‌ను అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సైకియాట్రి వైద్యులు మాట్లాడుతూ ఈ పరికరం ద్వారా ఇచ్చే వైద్యం మానసిక రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుందని ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని,ఓసిడి మరియు డిప్రెషన్ సమస్యను తగ్గించవచ్చని అన్నారు.వ్యసనాలను మాన్పించడానికి వీలు కలుగుతుందని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల వైద్య కళాశాలలోనే మొట్టమొదటి సారిగా ఎన్నారైలో ఈ ఆర్టీఎమ్మెస్ మిషన్ అందుబాటులోనికి తీసుకురావడం సంతోషకరమైన విషయం అన్నారు.మానసిక సమస్యలతో బాధపబుతున్న వారికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం ఉచితంగా అందించబడుతుందని తెలిపారు.ఈ మెషిన్ వైద్యం బయటకంటే సగం ధరకే అందించబడుతుందన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు,డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి,అడ్మినిస్ట్రేటర్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వి.వెంకటేశ్వరరావు,సైకియాట్రి డిపార్ట్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఫణిభూషణ్,ప్రొఫెసర్ డాక్టర్ పవన్,అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ దివ్య,డాక్టర్ అనూష,సీనియర్ రెసిడెంట్ డాక్టర్ చైతన్య మరియు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



# నేడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

**మంగళగిరి, మే 24, ప్రభాతవార్త :** తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ డాక్టర్ ఎన్టీ రామారావు తెలుగు గడ్డపై పుట్టడం తెలుగువారు చేసుకున్న అదృష్టం అని మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు అన్నారు.ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు మంగళగిరి సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో ఈనెల 25వ తేది సాయంత్రం 6గంటలకు పాతమంగళగిరి పొట్లాబత్తుని వెంకటేశ్వరరావు కళానిలయంలో (లక్ష్మీ శారీస్ బిల్డింగ్‌పైన) ఘనంగా నిర్వహించనున్నట్లు కళానిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు.అలానే కళారంగాలకు చెందిన కొంతమంది ప్రముఖులను సన్మానించడం జరుగుతుందన్నారు.మహానటుడు ఎన్టీఆర్ అభిమానులు అన్ని వర్గాల ప్రజలు ఈ శతజయంతి ఉత్సవాల కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఇంకా ఈ విలేకరుల సమావేశంలో వివిధ కళాపరిషత్తుల నిర్వాహకులు శ్రీరేఖా కృష్ణార్జునరావు,కంచర్ల కాశయ్య,గోలి మోహన్‌రావు(పాలచంటి),పొట్లాబత్తుని లక్ష్మణరావు,మహ్మద్ యూసఫ్,అల్లక తాతారావు,సందుపట్ల భూపతి తదితరులు ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# వృద్ధులకు దుస్తులు పంపిణీ

**అమృతలూరు, మే 24, ప్రభాతవార్త:** స్వర్గీయ ఎన్‌టి రామారావు శత జయంతి ఉత్సవాలలో భాగంగా మండలంలో దాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని ప్యావర్రులో వచ్చ ధనుంజయప్రసాద్ జ్ఞాపకార్థం సతీమణి కస్తూరి ఆర్థిక సహాయంతో ఇందిరా ప్రియదర్శిని అనాథాశ్రమంలోని వృద్ధులకు దుస్తులను పంపిణీ చేశారు. మహిళలకు చీరలు, పురుషులకు పంచెలు, లుంగీలు, కండువాలతోపాటు బియ్యం, కందిపప్పు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. తాము చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై దాతలు ముందుకువస్తున్నారన్నారు. అనాథాశ్రమం నిర్వాహకులు వేములపల్లి జయశ్రీ, శ్రీధర్‌లకు కస్తూరి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కొరటాల లీలాసత్యసాయి, ఆళ్ళ అంకమ్మరావు, కొమ్మినేని నిరంజన్ ప్రసాద్, ధూళిపాళ్ళ ఆంజనేయచౌదరి తదితరులు పాల్గొన్నారు.



# మండలంలోని శాఖ గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

**కొల్లూరు,మే 25, ప్రభాత వార్త :** మండలంలోని శాఖ గ్రంథాలయాన్ని గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ఝాన్సీలక్ష్మీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు నేర్చుకొను కధల, స్పోకెన్, ఇంగ్లీష్, చిత్రలేఖనం, జనరల్ నాలెడ్జి మరియు సాంస్కృతిక కార్యక్రమాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వేసవి విజ్ఞాన శిభిరంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులను గ్రందాలయ సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని మంచి విజ్ఞానం పొందాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# బిసిల అభ్యున్నతి రాజ్యాధికారంతోనే సాధ్యం

**భట్టిప్రోలు,మే 25, ప్రభాత వార్త :** బీసీలలో అత్యధికంగా ఆర్ధికంగా వెనుకబడిన తరగతుల వారు ఉన్నారని, వారి అభ్యున్నతి రాజ్యాధికారంతోనే సాధ్యమవుతుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవివకుమార్ పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం వేమూరు నియోజకవర్గం సమీక్ష సమావేశం బుధవారం భట్టిప్రోలు మండలం ఐలవరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. బీసీ, మైనార్టీ కుల వృత్తిదారుల అభ్యున్నతికి నిదులు కేటాయించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు జువ్వా శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేది బాపట్ల జిల్లా కేంద్రంలో తమ సంఘం పర్యవేక్షణలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నామన్నారు. ప్రతి గ్రామ స్థాయి నుంచి తమ సంఘ కమిటీలను నియమించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జూన్ నెలలో వేమూరు నియోజకవర్గ స్థాయి బారీ ప్రదర్శన నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడు మూరాల వాసుదేవ్, జిల్లా న్యాయ సలహాదారుడు అంగలకుదురు టనరాజన్, జిల్లా కార్యదర్శి ఈడే శ్రీనివాసరావు, బాపట్ల వర్కింగ్ అధ్యక్షుడు ఆవుల మహేష్, యువజన అధ్యక్షులు ఎన్ఎస్పీ రాజు, నేతలు కూరపాటి రఘురామయ్య, ఎర్రగళ్ళ సాంబయ్య, జొన్నాదుల లీలా కృష్ణ, జె.రమేష్ పాల్గొన్నారు.



# మహిళాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**కొల్లిపర,మే 24 ప్రభాతవార్త:** మహిళల అభివృద్దే లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తుందని డిఆర్‌డిఏ ఏపిఎం ప్రియదర్శిని పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పిడపర్తిపాలెంలో డ్వాక్రా మహిళలతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని మాట్లాడుతూ బ్యాంకు రుణాలు,స్త్రీనిధి రుణాలు సరైన సమయంలో చెల్లిస్తే మరలా ఎక్కువుగా రుణం తీసుకోవటానికి అవకాశం ఉందన్నారు.మండలంలో డ్వాక్రా మహిళలకు బ్యాంకుల ద్వారా 26 కోట్లు రుణాలు ఇవ్వటం జరిగిందన్నారు.స్త్రీనిధి ద్వారా 6 కోట్లు 30 లక్షలు ఇవ్వటం జరిగిందని చెప్పారు.డ్వాక్రా గ్రూపు సభ్యులు ప్రతి నెలా సమావేశం ఏర్పాటు చేసుకోవటం మంచిదన్నారు.డ్వాక్రా గ్రూపు సభ్యులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు.సమావేశంలో సీసీలు నాంచారయ్య,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి అంబటి

**సత్తెనపల్లి, మే 24 ప్రభాతవార్త :** మండలంలోని కుందువారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవంలో బుధవారం రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ముందుగా మంత్రి అంబటికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డిలు స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం పూజల అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ, సత్తెనపల్లి మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కంటి ఆపరేషన్ చేయించుకున్న మాస్టారును పరామర్శించిన ఎంఈఓ

**అమరావతి, మే 24 ప్రభాతవార్త :** ధరణికోట కను చూపు మందగించడంతో ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న ఉపాధ్యాయుడు బలుసుపాటి సత్యనారాయణను అమరావతి మండల విద్యాశాఖాధికారి మేడా శ్రీనివాసరావు బుధవారం పరామర్శించారు. ఎంఇఓ సత్యనారాయణ స్వగృహానికి వెళ్ళి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు సూచించిన ఆధారంగా మందులు సకాలంలో వేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

# వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిని పరామర్శించిన మంత్రి అంబటి

**సత్తెనపల్లి, మే 24 ప్రభాతవార్త :** వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోడిరెక్క దేవదాసు అనారోగ్యంతో పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్నా రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ తదితరులు బుధవారం దేవదాసును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆయన త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. మంత్రి అంబటి వెంట మున్సిపల్ నాయకులు, కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ వాలంటీర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు

**అమరావతి, మే 24 ప్రభాతవార్త :** ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పని చేస్తున్న వాలంటీర్లకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చేతుల మీదుగా 25వతేదీ ఉదయం 10 గంటలకు ప్రశంసాపత్రాలు అందించడం జరుగుతుందని ఎంపిడిఓ మాధురి తెలిపారు. రూ.20 వేలు ఉత్తమ వజ్రా వాలంటీర్లకు, రూ.30 వేలతో పాటు ప్రశంసాపత్రం అందిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని ఆమె కోరారు.




# నిరుపేదలకు, యాచకులకు భోజన ప్యాకెట్ల పంపిణీ

**సత్తెనపల్లి, మే 24 ప్రభాతవార్త :** అన్నప్రసాద వితరణ పథకంలో భాగంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొల్లిపర కాశీవిశ్వనాథం మాతృమూర్తి కీర్తిశేషులు కొల్లిపర వెంకాయమ్మ పుణ్యతిథి సందర్భంగా నిరుపేదలకు, యాచకులకు బుధవారం భోజన ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనాటి దాత కొల్లిపర కాశీవిశ్వనాధం స్వచ్ఛందంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సహకారం అందించారన్నారు. దాతలకు ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.

# సమగ్ర భూ సర్వే పథకం రైతులకు ఇచ్చిన వరం

**పెదకూరపాడు, మే 24 ప్రభాతవార్త :** సమగ్ర భూ సర్వే పథకం రైతులకు జగనన్న ఇచ్చిన వరం అని క్రోసూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి అన్నారు. బుధవారం 75 తాళ్ళూరు రెవిన్యూ పరిధిలో నిర్వహిస్తున్న రీ సర్వే విధానాన్ని పరిశీలించారు. రైతులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం కొలతలు వేసి, హద్దు రాళ్ళు కూడా ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. రైతులు సర్వేయర్లకు సహకరించి లింకు డాక్యుమెంట్లు, పట్టాదారు పాసు పుస్తకాలు చూపించి హెచ్చు తగ్గులు ఉంటే సమన్వయం చేసుకోవాలన్నారు. సర్వేయర్ గోగులపాటి కోమలి, విఆర్ఓ ప్రసాద్, విఆర్ఏ కొండలు, కేసర గంగాధర్‌రెడ్డి, గుత్తికొండ కోటిరెడ్డి, వజ్రాల శ్రీనివాసరెడ్డి, గుత్తికొండ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే పీఆర్కే



**మాచర్ల, మే 24 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను బుధవారం ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సందర్శిచారు. ఈ సందర్భంగా వైద్యులతో సమావేశమై పలు సూచనలు చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందేలా కృషి చేయాలన్నారు. వైద్యశాలలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. అనంతరం ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల భవన నిర్మాహాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకోటయ్య, కృష్ణమూర్తి, బత్తుల ఏడుకొండలు, టౌన్ వీరారెడ్డి, లక్ష్మి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాక్సీ కేర్‌లో ప్రత్యేక వసతులను సద్వినియోగం చేసుకోవాలి

**నరసరావుపేట, మే 24 ప్రభాతవార్త :** మ్యాక్సీ కేర్ సాయితిరుమల హాస్పటల్‌లో అందిస్తున్న వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ యనమదల వెంకటరామయ్య కోరారు. బుధవారం ఆయన వైద్యశాలలో మాట్లాడారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సౌకర్యాలను సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో అందించేందుకు యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. అదే విధంగా మెదడు, నరముల సమస్యలకు సంబంధించి డాక్టర్ ఎస్.లక్ష్మిమానస సేవలందిస్తున్నారని తెలియజేశారు. జీర్ణకోశ వ్యాధులకు సంబంధించి గ్యాస్ట్రో యంత్రాలజీ నిపుణులు డాక్టర్ మన్నే గౌతమ్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా డాక్టర్ వై.శివప్రదీప్ నేతృత్వంలో 24 గంటల కడుపునొప్పి, పిత్తాశయంలో రాళ్ళు, థైరాయిడ్ వంటి సమస్యలకు అడ్వాన్స్‌డ్ ల్యాప్రోస్కోపి సర్జరీలు, ఎండో స్కోపి, కొలనోస్కోపి వంటి పద్ధతులలో చికిత్స చేస్తున్నట్లు తెలియజేశారు. డాక్టర్ వై.శ్రీహర్ష ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ విభాగానికి సంబంధించి మెడ, మోకాలు, వెన్నెముక, నొప్పి, విరగడం వంటి సమస్యలకు మెరుగైన వైద్య చికిత్సను అందిస్తున్నామని హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ యనమదల వెంకటరామయ్య వివరించారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి



**మాచర్ల, మే 24 ప్రభాతవార్త:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వాలంటీర్లకు సూచించారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో బుధవారం నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు పలు పురస్కారాలను అందజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో వాలంటీర్లదే ప్రధాన పాత్ర అన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ అర్హులను గుర్తించి పథకాలను అందించడంలో వాలంటీర్లదే పూర్తి బాధ్యత అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని కొనియాడారు. వాలంటీర్ వ్యవస్థ ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. త్వరలోనే మండలంలో వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిచే శంకుస్థాపన చేయిస్తామన్నారు. దీని ద్వారా వేలాధి ఎకరాలకు సాగునీరుతోపాటు ఎన్నో గ్రామాలకు తాగునీటిని అందిస్తామన్నారు.

**చంద్రబాబు దిష్టిబొమ్మ దగ్ధం**

మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో వైసీపీ నేతలు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇళ్ల స్థలాలను అందిస్తుంటే చంద్రబాబు ఆ స్థలాలను సమాధులతో పోల్చడం దుర్మార్గం అన్నారు. జగనన్న చేస్తున్న అభివృద్ధి చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. నీచ రాజకీయాలకు పాల్పడితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

**కారంపూడి, మే 24 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కారంపూడి పట్టణంలో గురువారం నుంచి ప్రారంభం అవుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ కార్యక్రమం పట్టణంలో 10 రోజులపాటు జరుగుతుందన్నారు.

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం



**విజయపురిసౌత్, మే 24 ప్రభాతవార్త :** విజయపురిసౌత్‌లోని ఏపిఆర్‌జెసి పరీక్షా కేంద్రంలో బుధవారం ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షకు 53 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరిగిన ద్వితీయ సంవత్సరం ఇంటర్ సప్లమెంటరీ పరీక్షకు 18 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి చెందిన 71 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ తెలిపారు. స్పెషల్ ఆఫీసర్‌గా జి.కుమార్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా బి.మల్లికార్జునరావులు వ్యవహరించారు.

## విత్తనాల షాపుల్లో తనిఖీలు



**సత్తెనపల్లి, మే 24 ప్రభాతవార్త :** పట్టణంలోని విత్తనాల షాపుల్లో బుధవారం తనిఖీలు నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సి.హెచ్.రవికుమార్, జి.వరలక్ష్మి, హరిప్రసాద్, ఏఓ యస్.శ్రీధర్‌రెడ్డిలు విత్తనాల తనిఖీలలో పాల్గొన్నారు. ఆదిత్య సీడ్స్ విత్తన షాపు నందు 1.8 కేజీల మిరప విత్తనాల విలువ రూ.1,83,600లు ఉండగా ఇందుకు సంబంధించి సోర్స్ సర్టిఫికెట్ లేకపోవడంతో అమ్మకాలను నిలిపివేశారు. స్టాక్ వచ్చిన వెంటనే డీలర్లు వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. అధిక ధరలకు విత్తనాలను విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

## ఉపాధి హామీ పరిరక్షణ కోసం ధర్నా



**పెదకూరపాడు, మే 24 ప్రభాతవార్త :** ఉపాధిహామీ పరిరక్షణ కోసం ఈ నెల 29వ తేదీన ధర్నా కలెక్టరేట్ వద్ద జరుగుతుందని పల్నాడు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి లక్ష్మీశ్వరరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అబ్బరాజుపాలెం, పెదకూరపాడు గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలను ఆయన కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వామపక్షాల పోరాట ఫలితంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలులోకి వచ్చిందన్నారు. ఆ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తుందన్నారు. అందులో భాగంగా మేట్ల వ్యవస్థను రద్దు చేయడం, సమ్మర్ అలవెన్స్ తీసివేయడం, ఇతర అలవెన్స్ తొలగించడం, బయో మెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేయడం, పని వేళల్లో మార్పు, బడ్జెట్లో కోత తదితర అంశాలు ఉన్నాయన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పరీక్షించుకోవడానికి అందరూ తరలిరావాలని కోరారు. అనంతరం వారికి కరపత్రాలను పంపిణీ చేశారు.

## కట్టుబడివారిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం



**చిలకలూరిపేట,మే24, ప్రభాతవార్త:** మండలంలోని కట్టుబడివారిపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్య క్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజినికి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, యువకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి మంత్రి రజిని వెళ్లి నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిని సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా గ్రామంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి ఎన్ని సంక్షేమ పథకాలు, ఎంత మొత్తం అందిందని తెలియచేసే కరపత్రాన్ని వారికి అందించారు. వారితో మాట్లాడుతూ అన్ని విధాల అండదండలుగా ఉంటున్న జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. రానున్న ఎన్నికలలో జగనన్నకు మద్దతుగా నిలిచి తిరిగి జగనన్నను ముఖ్యమంత్రి చేసేదానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా యాములయ్య, మండల పరిషత్ అధ్యక్షుడు దేవినేని శంకరరావు, చిలకలూరిపేట జడ్‌పిటిసి కోడె సుధారాణి, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో మహానాడు ఏర్పాట్ల పరిశీలన



**చిలకలూరిపేట,మే24, ప్రభాతవార్త:** తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో ఈనెల 27.28 తేదీలలో జరగనున్న మహానాడు సభా ప్రాంగణాన్ని, ఎర్పాట్లను ఉభయగోదావరి జిల్లాల టిడిపి ఇన్‌చార్జి, మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి త్తపాటి మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న మహానాడుకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఎర్పాట్లు చేసు త్తున్నామని వివరించారు. తారక రామారావు పై ఉన్న ప్రేమ, పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మీద ఉన్న నమ్మకం, జాతీయ కార్యదర్శి, యువనాయకుడు నారా లోకేష్ ఉన్నారన్న ధైర్యంతో ఈ మధ్య రాష్ట్రంలో ఉన్న ప్రజలంతా ప్రజా సమస్యలపై వేగంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. అదేవిధంగా మహానాడు కార్యక్రమానికి లక్షలాదిగా పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలివస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న దుర్మార్గమైన పరిపాలన చూసి విసిగి వేసారిపోయారని, రానున్నది ప్రజా పరిపాలన అని వివరించారు. రాష్ట్రంలోని ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలంతా మహానాడు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ప్రత్తిపాటి కోరారు.

## రాజధాని గ్రామాల మహిళలపై పోలీసుల దాడి అమానుషం



**చిలకలూరిపేట,మే24, ప్రభాతవార్త:** రాజధాని గ్రామాల మహిళలపై బుధవారం పోలీసులు చేసిన దాడి అమానుషమని టిడిపి మహిళా నేతలు ఖండించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజధానికి భూములు ఇచ్చిన వారిపై దౌర్జన్యం చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులు జులుం ప్రదర్శించడంపై మహిళా నాయకులు మండిపడ్డారు. రైతులను గాయాలపాలు చేశారని, వందలాదిమంది పోలీసులను గ్రామాలలో దించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. రాజధానికి భూములు ఇచ్చిన వారిని ఇంత దారుణంగా హింసిస్తారా అని ప్రశ్నించారు. పోలీసులు రాజధాని గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు కృషిచేయాలని వారు పేర్కొన్నారు. రైతులు, మహిళలలో నెలకొన్న ఆందోళన తొలగించే చర్యలు ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, పార్టీ సీనియర్ నాయకురాలు, మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ షేక్ నజీరున్నీసా బేగం, నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు అమరా రమాదేవి, ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి, పార్టీ మహిళా నాయకులు కాసులమ్మ, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి రాయి పద్మ, అన్నపురెడ్డి లక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం రూ 20వేలు ఆర్ధిక సహాయం



**చిలకలూరిపేట,మే24, ప్రభాతవార్త:** నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పోలిరెడ్డిపాలెం సమీపంలోగల లక్ష్మినరసింహ కాలనీనందు నివాసం ఉంటున్న మహ్మద్ అల్లాభక్షు వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న నారా ఫౌండేషన్ సిఈఓ, గుంటూరు జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి గోనుగుంట్ల శివ ఆల్లాభక్షు నివాసానికి వెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం రూ20వేలు ఆర్ధిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గంజి మోహన్, గాలం కోటేశ్వరరావు, దివ్వెల వెంకటరత్నం, దగ్గుమల్లి కోటేశ్వరరావు, పొన్నం రామాంజనేయులు, నాగభైరు శ్రీరామమూర్తి, పి సాంబశివరావు, కె శ్రీరాములు, నాగరాజు, రాజేష్, కాటా శ్రీధర్, పావులూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్‌లో 311వ ర్యాంకు సాధించిన వి లక్ష్మీ సుజితకు అభినందనలు



**చిలకలూరిపేట,మే24, ప్రభాతవార్త:** నేడు ప్రకటించిన సివిల్స్ పరీక్షా ఫలితాలలో మార్టూరుకు చెందిన వీరగంధం శ్రీనివాసరావు, భవాని దంపతుల కుమార్తె వి లక్ష్మి సుజిత 311వ రా ్యంకును సాధించారు. విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య విద్యానిధి కన్వీనర్ పొట్టి శ్రీరాములు, మోడరన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు సామా శ్రీనివాసరావు, మురికిపూడి ప్రసాద్, చిలకల రామలింగేశ్వరరావులు మార్టురులోని వారి నివాసానికి వెళ్లి లక్ష్మి సుజితను, వారి తల్లిదండ్రులను సత్కరించి అభినందించారు.

## పట్టణానికి చెందిన టి హేమంత్‌కు సివిల్స్‌లో 593వ ర్యాంకు




**చిలకలూరిపేట,మే24, ప్రభాతవార్త:**

పట్టణంలోని భావనారుషినగర్‌కు చెందిన టి హేమంత్ సివిల్స్‌లో 593వ ర్యాంకు సాధించారు.

హేమంత్ తల్లిదండ్రులు శ్రీనివాసులు, వాణిలు ఇద్దరూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. హేమంత్ 10వ తరగతివరకు పట్టణంలోని వేద పాఠశాలలో చదివారు. ఇంటర్ గుంటూరులోని ఎన్ఆర్ఐ కళాశాలలో చదివారు. బిటెక్ బిట్స్ ఫిలానిలో పూర్తి చేశారు. అనంతరం జరిగిన సివిల్స్ పరీక్షలలో 593వ ర్యాంకు సాధించడంతో పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయసంఘ నాయకులు బుధవారం హేమంత్ తల్లిదండ్రులను, హేమంత్‌ను అభినందించారు.

## అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి బిఆర్ అంబేద్కర్



**నూజెండ్ల,మే24,ప్రభాతవార్త:**

మండలంలోని తెల్లబాడు గ్రామంలో రాజ్యాంగ నిర్మాణ డాక్టర్. బీ.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా బుధవారం జరిగింది. మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు కొమ్మతోటి సుధాకర్, గడ్డ ం కోటేశ్వరరావు, దళితరత్న డాక్టర్ చార్వాక, బాబురావు, నల్లమీద చెన్నయ్య, కేశవులు, వీరయ్య, చిన్న కోటయ్య, అంబటిపూడి వెంకటేశ్వర్లు, నాగవాణి తదితరులు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నత వ్యక్తి బీ.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.కార్యక్రమంలో పల్నాడు జిల్లా మాలమహానాడు ఇంచార్జి పౌల్, నియోజకవర్గ స్థాయి నాయకులు, పట్టణ నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సిఐ సాంబశివరావును సన్మానించిన మాలమహానాడు నేతలు



**వినుకొండ,మే24,ప్రభాతవార్త:** పట్టణ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. సాంబశివరావును మాలమహానాడు నాయకులు కోండ్రు విజయ్, కీర్తిపాటి వెంకటేశ్వర్లు, గుడిపూడి ఏసురత్నం, దార్ల ఎర్రయ్య, కృపారావు, పిట్టల గోవింద్, కీర్తిపాటి గోవిందరాజులు, బేతం దేవానంద్, జో ్యతి మల్లికార్జునరావు, బేతం బాలకృష్ణ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పూలమాలలు, శాలువాతో సన్మానించారు.

## అర్బన్ సిఐగా ఎస్.సాంబశివరావు నియామకం



**వినుకొండ,మే24,ప్రభాతవార్త:** వినుకొండ అర్బన్ సీఐగా యస్. సాంబశివరావు నూతనంగా బాధ్యతలు బుధవారం స్వీకరించారు. నెల్లూరు జిల్లా కలిగిరిలో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా వినుకొండకు వచ్చారు. ఇప్పటి వరకు సీఐగా విధులు నిర్వహించిన అశోక్‌కుమార్ గుంటూరు రేంజ్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది నూతన సీఐ సాంబశివరావుకు స్వాగతం పలికారు.

## తెలుగు విభాగంలో పూసలజ్యోతికి డాక్టరేట్



**పిడుగురాళ్ళ, మే 24, ప్రభాతవార్త:** తెలుగు విభాగంలో పిడుగురాళ్ళ మండలం బ్రహ్మణపల్లికి చెందిన పూసలజ్యోతికి గుంటూరు నాగార్జున యూనివర్శిటి నుంచి డాక్టరేట్ బుదవారం అందుకున్నారు.గురజాల నియోజకవర్గం దాచేపల్లిలో పిజిటి తెలుగు అతిధి ఉపాధ్యాయులుగా నిర్వహిస్తున్నారు.డాక్టర్ చింతం ప్రవీణ్‌కుమార్ సాహిత్యం-సమగ్ర పరిశీలన అనే అంశంపై పరిశోధనా వ్యాసాన్ని సమర్పించారు.డాక్టర్ చింతపల్లి సత్యన్నారాయణ (రిటైర్డ్ )ఎం.ఏ,పిహెచ్‌డి,ఆర్.వి.వి.యన్ కళాశాలధరణకోట,గుంటూరు జిల్లా వారి పర్యవేక్షణలో పరిశోధన చేసారు.ఈ సందర్బంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ తెలుగు విభాగం అధ్యక్షులు ఆచార్య ఈ.మాధవి,బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ఆచార్య యన్.వి.కృష్ణారావు ఎక్సటర్న్ ఎగ్జామినర్ ఆచార్య జె.అప్పారావు ఆంధ్రా యూనివర్శిటి విశాఖపట్నం,విశ్వవిద్యాలయ ఉన్నతాధికారుల చేతుల మీదుగా పూసలజ్యోతి డాక్టరేట్‌ను స్వీకరించడం జరిగింది.ఈ సందర్బంగా అధికారులందరూ పూలసజ్యోతిని అభినందించారు.

## విటమిన్-డి ద్రావణ చలివేంద్రం ప్రారంభం



**పిడుగురాళ్ళ, మే 24, ప్రభాతవార్త:** పిడుగురాళ్ళ పట్టణంలో గుంటూరు బస్‌స్టాప్ వద్ద పెద్ద సుబ్బారావు గారి చలివేంద్రంలో బుదవారం ఉదయం పిడుగురాళ్ళ డిప్యూటి తహశీల్దార ఎన్.ధనలక్ష్మీ విటమిన్ డి ద్రావణం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో ఎండల తీవ్రత చాలా అధికంగా ఉన్నదని గతంలో కంటే చలా చోట్ల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ప్రజలు ఎండ ఎక్కవగా వున్న సమయాల్లో బయట తిరుగకుండా ఉండాలని,నీరు ఎక్కవగా త్రాగాలని,తేలికపాటి దుస్తులు ధరించాలని సూచించారు.ఎండ వేడిమి నుంచి ఉపశమనం పోందేందుకు తంగుటూరి వెంకట సుబ్బారావు గారి చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఈ చిలివేంద్రం నందు విటమిన్-డి ద్రావణాన్ని త్రాగాలని సూచించారు.ఎండలను దృష్టిలో వుంచుకొని ప్రజల కోసం ఈ కార్యక్రమాన్ని ప్రారంమోత్సవానికి విచ్చేసిన డిప్యూటి తహశీల్దార్ ధనలక్ష్మీని తంగుటూరి సతీష్ ద కృతజ ్ఞతలు తెలియజేసి దుశ్శాలువాతో సత్కరించారు.ఈ కార్యాక్రమంలో తంగుటూరి శ్రీను,సతీష్,కోడూరి కాశీశంకర్,గుండా నారాయణరావు,ఆవుల జనార్ధన్ మధుసూధనాచారి,కూనాగు శ్రీను,కృష్ణవ్దన్ తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి జరగడం లేదు



**నరసరావుపేట, మే 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగడం లేదని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం మండలంలోని పెట్లూరివారిపాలెం, అచ్చమ్మపాలెం గ్రామాలలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన రచ్చబండను నిర్వహించారు. గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ నాలుగేళ్ళ వైకాపా పాలనలో 40 ఏళ్ళ దోపిడి చేశారని తెలిపారు. అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. పోలీసులు, ప్రభుత్వ అధికారులు అవినీతికి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. అవినీతిని ప్రశ్నించిన వారిపై, అమాయకులపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో పోలీసులు తమ తీరు మార్చుకోకుంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. అధికారపార్టీ నాయకులు దోచుకున్న ప్రతి రూపాయిని టిడిపి అధికారంలోకి రాగానే కట్టిస్తామని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పులిమి రామిరెడ్డి, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి..కరెంట్ కోతలు ఎత్తి వేయాలి

**నకరికల్లు, మే 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజలపై మోపిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, కరెంట్ కోతలను ఎత్తి వేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలకు వ్యతిరేకంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఛార్జీల పెంపు, కరెంట్ కోతలకు నిరసనగా ఆందోళనలు జరుగుతున్నట్లు తెలిపారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదన్నారు. అదే విధంగా స్మార్ట్ మీటర్ల పేరుతో విని యోగదారులపై భారాలను అధికంగా మోపుతున్నారని తెలియజేశారు. తెలుగుదేశంపార్టీ హయాంలో నిరంతరం 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందించేవారని గుర్తు చేశారు.రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును చేసి రాష్ట్ర అభివృద్ధికి ప్రజలు తమవంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా నాగోతు శౌరయ్య విజ్ఞప్తి చేశారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**నరసరావుపేట, మే 24 ప్రభాతవార్త :** సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్ తదితరులు మాట్లాడారు. సచివాలయ ఉద్యోగులపై పని ఒత్తిడి అధికంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి వస్తున్న సెలవులు, జీవోలను అమలు చేయడం లేదన్నారు. ప్రాథమిక హక్కులు కల్పించడం లేదన్నారు. రోజుకు పది గంటలకు పైగా పని చేయించుకుంటున్నారని తెలిపారు. సమయపాలన లేకుండా విధులు నిర్వహించమని ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. సస్పెండ్‌ల పేరుతో ఇబ్బంది పెడుతున్నారని తెలియజేశారు. ప్రతి నిత్యం పన్నులు వసూలు చేయాలని ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. జనన, మరణ ధృవీకరణ పత్రాలు, మ్యారేజ్ సర్టిఫికెట్, ఫుడ్ సేఫ్టీ చెకింగ్ వంటి అధికారాలను సచివాలయ ఉద్యోగులకు కల్పించాలని ఈ సందర్భంగా నాయకులు కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్‌లు విజ్ఞప్తి చేశారు.

# రానా, తేజ కాంబినేషన్‌లో భారీ చిత్రం

హీరో రానా, ప్రముఖ దర్శకుడు తేజ కాంబినేషన్‌లో వచ్చిన నేనే రాజునేనేమంత్రి.సినిమా ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే. ఇపుడు మళ్లీ ఆ కాంబినేషన్ రిపీట్ కాబోతోంది.. వీరి కలయికలో రాబోతున్న సినిమా త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది... నేనే



రాజు నేనే మంత్రి సినిమాలో రానా చేసిన జోగేంద్ర పాత్రకు మరింత బలంగా ఈసినిమాలోరానా క్యారెక్టరైజేషన్ ఉండబోతుంది.. పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈసినిమాను తీర్చిదిద్దబో తున్నారు దర్శకుడు తేజ,. గోపీనాథ్ ఆచంట ఈచిత్రాన్ని నిర్మించబోతున్నారు. మలయాళ స్టార్ హీరో నటించబోతున్నారు. మరిన్ని వివరాలు త్వరలో తెలియజేయనున్నామని మేకర్స్ తెలిపారు.

# అభిమానుల ఆకలి తీర్చేలా ఉంటుంది: దర్శకుడు వంశీ



అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, మాస్ మహారాజా రవితేజ కాంబినేషన్‌లో రవితేజ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న మరోపాన్‌ఇండియా మూవీ టైగర్ నాగేశ్వరరావు.. ఈచిత్రానికి వంశీ దర్శకత్వం వహించారు.. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పై అభిషేక్ అగర్వాల్ గ్రాండ్‌గా నిర్మిం చారు.. ఈచిత్రం ప్రమోషన్‌లు వినూత్నంగా ప్రారంభ మయ్యాయి.. మేకర్స్ ఫియర్స్, మెజెస్టిక్ ఫస్ట్‌లుక్ పోస్టర్, ఆసక్తికరమైన కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు.. రాజ మండ్రిలోని ఐకానిక్‌హేవ్‌లాక్ బ్రిడ్జి (గోదావరి) వద్ద గ్రాండ్‌గా ఫస్ట్‌లుక్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు.. గ్రాండ్ ఫస్ట్‌లుక్ లాంచ్ కోసం మేకర్స్ రైలును హైర్‌చేసు కున్నారు.. పోస్టర్‌లో రవితేజ ఫెలోషియస్ టైగర్‌లా రగ్డ్ గెటప్‌లో కన్పించారు. ఇది కేవలం పోస్టర్ అయినప్పటికీ అతని కళ్లలోకి చూడాలంటే భయంగా ఉంది.. రవితేజ బార్స్ వెనుక ఇంటెన్స్ లుక్‌లో కన్పిస్తు న్నారు.. దర్శకుడు వంశీ మాట్లాడు తూ, ఫస్ట్‌లుక్‌ని ఇంత గ్రాండ్‌గా లాంచ్



చేసిన నిర్మాతలకు కృతజ్ఞతలు అన్నారు. ఇలాంటి ఈవెంట్స్ ఇంకా చాలా ఉన్నాయన్నారు.. రవితేజ గారి అభిమానులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. అభిమానుల ఆకలి తీరేలా ఈసినిమా ఉంటుందన్నారు. అక్టోబర్ 20న సినిమాను మిస్ కావద్దని అన్నారు. నిర్మాత అభిషేక్ అగర్వాల్, మయాంక్, తదితరులు మాట్లాడారు.


# 'బ్రహ్మాచారి' రిలీజ్‌కు రెడీ

అద్వితీయ ఎంటర్‌టైనర్స్, పొడిచేటి మూవీ మేకర్స్ సంయుక్త నిర్మాణంలో నర్సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం బ్రహ్మాచారి... ఈచిత్రం సెన్సార్‌కు చేరింది. త్వరలో విడుదల కానుంది.. ఈ మూవీ కథ టూకీగా పరిశీలిస్తే.. దుబాయ్‌కి వెళ్లి వచ్చిన ఒక అబ్బాయి పెళ్లిచేసుకుందామనుకున్న



టైంలో అమ్మాయి దొరక్క ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. .. చివరికి ఏంజరిగింది అనేది కథగా ఉంది.. వెండితెరకు దర్శకుడిగా పరిచయం కాబోతున్న కొత్త కెరటం నర్సింగ్ దర్శకత్వంలో నూతన నటీనటులతో , బి.రాంభూపాల్‌రెడ్డి నిర్మిస్తున్నారు. పక్కా తెలంగాణ కామెడీ చిత్రంగా ఉండబోతోంది.. త్వరలో అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# విఎన్‌ఆర్ క్రియేషన్స్ తొలిచిత్రం ప్రారంభం




ఎనర్జిటిక్ హీరో సాయిరామ్ శంకర్ హీరోగా విఎన్‌ఆర్ క్రియేషన్స్ ప్రొడక్షన్స్ నెం1 లాంఛనంగా ప్రారంభమైంది.. పోలవరం బంగారమ్మ అమ్మవారి గుడిలోచిత్ర పూజా కార్యక్రమాలు గ్రాండ్‌గా జరిగాయి.. ప్రకాష్ జూరెడ్డి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. 90ల్లో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా విలేజ్ యాక్షన్ డ్రామా గా రూపొందుతోంది.. ఈచిత్రాన్ని రమణి జూరెడ్డి నిర్మిస్తున్నారు... తొలి సన్నివేశంలో గంగ తలపై ఉన్నంత వరకే శివుడు.. చల్లగా ఉంటాడు.. కంట్లోంచి గానీ జారిందా శివ మెత్తుతాడు.. అనే సాయిరామ్ శంకర్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది.. ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు. అఫీషియల్‌గా హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ఓపెనింగ్ నిర్వ హించి ఈచిత్రానికి సంబంధించిన మిగతా వివరాలు వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.



# తిరుపతిలో ప్రీరిలీజ్ ఈవెంట్‌కు సన్నాహాలు

పాన్‌ఇండియా సూపర్‌స్టార్ ప్రభాస్ తాజా చిత్రం 'ఆదిపురుష్'.. ఓంరౌత్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్నిరామాయణ ఇతిహాసంలోని ఓ ఘట్టంగా తెరకెక్కించారు.. ప్రభాస్ రాఘవుడిగా, కృతిసనన్ సీతగా నటించారు. ఈచిత్రంలో సన్ని సింగ్ హనుమంతుడిగా , సైఫ్ ఆలీఖాన్ రావణుడు పాత్రలో నటించారు. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా మోస్ట్ అవైటెడ్ అన్పించుకున్న ఈమూవీ ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది..జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాల్లో భారీస్థాయిలో విడుదల కాబోతోంది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను జూన్6న తిరుపతిలో అత్యంత వైభవంగా నిర్వహించబో తున్నారు.. ఈ తర్వాత దేశవ్యాప్తంగా మరికొన్ని ప్రీరిలీజ్ ఈవెంట్స్‌ను జరపనున్నామని మేకర్స్ తెలిపారు..కాగా తిరుపతిలో ఇందుకు సంబంధించి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

**వెండితెరపై వైవిధ్యమైన ప్రేమకథలను ఆవిష్కరించి ఘన విజయాలను సాధించిన క్రియేటివ్ జీనియస్ డైరెక్టర్ తేజ.. అభిరామ్ అరంగేట్రం చేస్తున్నయూత్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింస.మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. ఆనంది ఆర్ట్ క్రియేషన్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గీతికా తివారీ హీరోయిన్‌గా నటిస్తోంది.. జూన్2న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరోయిన్ గీతికా తివారీతో ఇంటర్వ్యూ విశేషాలు మీ కోసం..**




**మీ నేపథ్యం గురించి చెప్పండి?**

మాది మధ్యప్రదేశ్... జబల్పూర్ . గ్రాడ్యూయేషన్ తర్వాత కెరీర్ స్టార్ట్ చేశాను.. కొన్ని కమర్షియల్ యాడ్స్ చేశాను. తర్వాత సినిమాల్లోకి రావాలని డిసైడ్ అయ్యాను. నాకు టాలీవుడ్ సినిమాలంటే చాలా ఇష్టం.. ఇక్కడ ఆడిషన్స ఇచ్చే క్రమంలో తేజగారిని కలిశాను.. ఈసినిమా ఆడిషన్‌కు పిలిచారు.. సెలక్ట్ అయ్యాను. కొత్తవారిని పరిచయం చేయటంలో తేజగారిది లక్కీ హ్యాండ్ .. ఆయన సినిమా ద్వారా లాంచ్ కావటం అదృష్టంగా భావిస్తున్నా.

**తేజ 'అహింస' కథ చెప్పినపుడు మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏంటి?**

తేజగారు కథ అంతా చెప్పలేదు. పేరాగ్రాఫ్ చెప్పారు.. నేను చేసిన అహల్య పాత్ర గురించి చెప్పారు.. చాలా కీలకమైన పాత్ర తను చాలా కష్టాలు ఎదుర్కొంటుంది.. ఆ పాత్ర ప్రయాణం నాకు చాలా నచ్చింది. .చాలెంజ్‌గా అన్పించింది.. తేజగారు హీరోయిన్‌ని చాలా అద్భుతంగా చూపిస్తారు.. ఇందులో హీరోయిన్ పాత్ర కూడ తేజగారి మార్క్‌లో ఉంటుంది

**'అహింస'లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నా పాత్ర పేరు అహల్య.. అమాయకత్వం నంచి స్ట్రాంగ్ అండ్ పవర్‌ఫుల్‌గా ఎదిగిన పాత్ర.. తనకి ప్రేమపై నమ్మకం ఉంటుంది.. ఈసినిమా కుటుంబం, కల్చర్, నేచర్‌తో కనెక్ట్ అయి ఉంటుంది. అహింస ఫ్యామిలీ ఓరియెంటెడ్ మూవీ.

**అభిరామ్‌తో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**

అభిరామ్ మల్టీ టాలెంటెడ్. చాలా హార్డ్‌వర్క్ చేస్తారు.. తేజగారు, ఎన్ని టేక్స్ తీసుకున్నా సరే.. పర్ఫెక్ట్‌గా వచ్చే వరకు చాలా ఓపికతో ఉంటారు. అభిరామ్ గుడ్ కోస్టార్.

**ఆర్పీపట్నాయక్ సంగీతం గురించి?**

ఈచిత్రంలో వండర్‌ఫుల్ మ్యూజిక్ ఉంది.. ఇందులో నాలుగు పాటలున్నాయి. పాటలన్నీ చాలా బాగావచ్చాయి.. ఇందులో నీతోనే నీతోనే పాట నా ఫేవరేట్.. నాకు డాన్స్ అంటే ఇష్టం.

**ఈచిత్రాన్ని విలేజ్‌లో చిత్రీకరించారా?**

షూటింగ్ 90శాతం మధ్యప్రదేశ్‌లోని అటవీ ప్రాంతంలో జరిగింది.. చాలా ఇంటెన్స్ లొకేషన్స్ ఇందులో కన్పిస్తాయి.. యూనిట్ అంతా నన్ను ఎంతోజాగ్రత్తగా చూసుకున్నారు..

**సహజంగా హీరోయిన్లుకు కమర్షియల్ పాత్రలు చేయాలని ఉంటుంది.. మీ ప్రాధాన్య ఏంటి?**

ఒక నటిగా అన్నిరకాల పాత్రలు చేయాలని ఉంటుంది.. ఒక్క జోనర్‌కి పరిమితం కాకుండా అన్ని రకాల సినిమాలు , పాత్రలు చేయాలని ఉంది.




# నాగశౌర్య 'రంగబలి' ఫస్ట్ సింగిల్

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో నాగశౌర్య ప్రస్తుతం విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఎంటర్‌టైనర్ రంగబలిలోనటిస్తున్నారు.. నూతన దర్శకుడు పవన్ దాసంశెట్టి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో యూనిక్ చిత్రాలను రూపొందించటంలోమంచి అభిరుచి ఉన్న ఎస్‌ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు... ఈచిత్రంలో నాగశౌర్యకు



జోడీగా యుక్తి తరేజ నటిస్తోంది... పవన్ సిహెచ్ సంగీతం అందిస్తున్నారు.. ఫస్ట్ సింగిల్ మన ఊరిలో ఎవడ్రా ఆపేది పాట విడుదలైంది... జానీమాస్టర్ అద్భుతమైన కొరియోగ్రఫీ చేశారు. ఈ సినిమాలో నాగశౌర్య విభిన్నమైన పాత్రలో నటిస్తున్నారు...ఈ సినిమా కోసం మేకోవర్ అయ్యారు. పవన్ సిహెచ్‌సంగీతం అందిస్తున్నారు.ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది.. ఈచిత్రం జూలై 7న విడుదల కానుంది.

# 'ది ట్రయల్' మూవీ టీజర్

ఎస్ ఎస్ ఫిల్మ్స్, కామన్ మేన్‌ప్రొడక్షన్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'ది ట్రయల్'... స్పందన వల్లి, యుగ్ రామ్, వంశీకోటు ప్రధాన పాత్రల్లో నటించారు.. ఈచిత్రానికి రామ్ గన్నీ దర్శకుడు.. స్మృతి సారి, శ్రీనివాస్ కె.నాయుడు నిర్మాతలు.. లేటెస్ట్‌గా ఈ



మూవీ టీజర్‌ను పుష్ప రచయిత శ్రీకాంత్ విస్సా,నటుడు, సంగీత దర్శకుడు రఘు కుంచె, పలాస ఫేమ్ రక్షిత్ అట్లూరి చేతులమీదుగా విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ, మేం ఒక చిన్న సినిమా తీద్దామని అనుకున్నామని, ఒక ప్రయత్నం చేశామని అన్నారు. మా నిర్మాతకు కథ నెరేట్ చేయగా నచ్చిందన్నారు. మంచి టీం కుదిరిందన్నారు. వర్క్‌షాప్ కూడ లేకుండానే సెట్స్‌లోకివెళ్లటం జరిగిందన్నారు. టీం మొత్తం చాలా సపోర్ట్ చేసిందన్నారు. కార్యక్రమంలో నటుడు మహేష్, పలాస ఫేం రక్షిత్, హీరో యుగ్‌రామ్ హీరోయిన్ స్పందన, డిఒపి సాయికుమార్, హీరో వంశీ కోటు, నిర్మాత సతీష్ వర్మ మాట్లాడారు.

# ప్రమాణ స్వీకారాలకు 16 మంది ఎమ్మెల్యేలు గైర్హాజర్

**బెంగళూరు,మే 24:** కర్ణాటక అసెంబ్లీ సమావేశాలుప్రారంభం అయిన తరుణంలో కొత్త ఎమ్మెల్యేలచేత ప్రొటెమ్ స్పీకర్ ప్రమాణాలు చేయిస్తున్న తొలిరోజు 16 మంది ఎమ్మెల్యేలు ఈ కార్య క్రమానికి హాజరుకాలేదు. ఇందుకోసం వారు విభిన్న కారణాలుచూపించారు. విధాన సౌధలో జరిగిన ప్రమాణస్వీకారానికి వీరు రాకపోవడంపై అసెంబ్లీ నిబంధనలను ఉల్లం ఘించి నట్లయింది. కాగా 182 మంది ఎమ్మెల్యేలు ప్రమాణం చేసారు. మూడురోజులపాటు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ముందు ఎమ్మెల్యేలచేత ప్రమాణాలు చేయించాల్సి ఉంది. జెడిఎస్‌నుంచే ఎక్కువమంది హాజరుకాలేదు. వీరిలో మాజీ సిఎం కుమారస్వామికూడా ఉన్నారు. ప్రొటెమ్ స్పీకర్ ఆర్వీ దేశ్‌పాండే వీరందరినీ తన ఛాంబర్‌కు వచ్చి ప్రమాణంచేయాలని సమావేశాలు ముగిసేలోపు ఛాంబర్‌లోప్రమాణంచేయాలని ఆదేశించారు. ఇదిలా ఉంటే ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన యుటి ఖాదర్ స్పీకర్‌పదవికి నామినేషన్ దాఖలు చేసారు. బహుశా ఆయనే ఏకగ్రీవంగా ఎన్నికవుతారనం అంచనా. ఇదిలా ఉంటే రాజ్యాంగం లేదా భగవంతునిపై మాత్రమే ప్రమాణంచేసి పత్రం చదవాలని స్పీకర్ పట్టుబట్టగా అనేకమంది ఎమ్మెల్యేలు శ్రీరాముడు వంటి దేవుళ్లపేర్లుకూడా చదివారు. 12వ శతాబ్దం సామాజిక సంస్కర్త బసవన్న ఇత రుల పేర్లను కూడా చదువుతూ ప్రమాణంచేసారు. బెల్తంగాడి ఎమ్మెల్యే హరీష్ పూంజా శ్రీరాముడిపేరుతో ప్రమాణంచేసారు. బెలగావి గ్రామీణ ఎమ్మెల్యే లక్ష్మి హెబ్బాల్కర్ బసవన్న పేరుతోప్రమాణంచేసారు. హుబ్బళి ఎమ్మెల్యే మహేశ్ తెంగినకై మహాకూటేశ్వరునిపేరుచదివి ప్రమాణంచేసారు. బసవ కల్యాణ్ ఎమ్మెల్యే శరన్ సలగర్ ఛత్రపతిశివాజీ, బసవన్నపేర్లను చదివితే బిజై విజయేంద్ర హుచ్చూరయ్య స్వామిని ప్రార్థించి ప్రమాణంచేసారు. మాజీ సిఎం యెడియూరప్ప కుమారుడయిన విజయేంద్ర తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఉడుపి ఎమ్మెల్యే యశ్‌పాల్ సువర్ణ ఉడుపి శ్రీకృష్ణుడిపేరిట, విభూదేశ్‌స్వామిపేరిట, గోమాతను స్మరిస్తూప్రమాణాలుచేయడం గమనార్హం.





## విద్వేష వ్యాఖ్యల కేసులో ఆజంఖాన్‌కు ఊరట

**లక్నో, మే 24:** విద్వేషపూరిత వ్యాఖ్యలకేసులో సమాజ్‌వాదిపార్టీ సీనియర్‌నాయకుడు ఆజం ఖాన్‌కు న్యాయపరంగా ఊరట లభించింది. రాంపూర్ అదనపు జిల్లాకోర్టు ఆయన్ను నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌తోపాటుఐఎఎస్ అధికారిపై ఆజంఖాన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేసారు. ప్రధాని నరేంద్రమోడీ దేశంలో ముస్లింల ఉనికికి కష్టతరమైన వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై రాంపూర్‌కోర్టులో కేసునమోదయింది. దీనిపై విచారణజరిపిని ఎంపి ఎమ్మెల్యే కోర్టు ఆజంఖాన్‌ను దోషిగా తేలుస్తూ మూడేళ్లపాటుజైలుశిక్షతోపాటు 25 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుతో ఆజంఖాన్ తన ఎమ్మెల్యే పదవిని కోల్పోయారు. ఎంపిఎమ్మెల్యే కోర్టు తీర్పును సవాల్‌చేస్తూ ఆజంఖాన్ రాంపూర్ అదనపు జిల్లాకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. విచారణజరిపిన న్యాయస్థానం ఆజంంఖాన్‌ను నిర్దోషిగా ప్రకటించింది. అయితే గతంలో ఎంపీ ఎమ్మెల్యే కోర్టు ఇచ్చిన తీర్పుతో ఆజంఖాన్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగాప్రకటించారు. దీనితో రాంపూర్ అసెంబ్లీ స్థానం ఖాళీ అవడంతో ఆస్థానానికి గత ఏడాది డిసెంబరులోనే ఉప ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో బిజెపి అభ్యర్థి ఆకాశ్‌సక్సేనా, ఎస్పీతరపున పోటీచేసిన ఆసిమ్ రాజాపై గెలుపొందారు. అయితే తాజా తీర్పుతో ఆజంఖాన్ నిర్దోషిగా తేలడంతో ఆయన ఎమ్మెల్యేపదవిపై ఎన్నికల సంఘం ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తుందనేది ఇపుడు అంతు బట్టకుండా ఉంది.

## మోడీ విందులో పాల్గొనేందుకు లెక్కకు మించిన విజ్ఞప్తులు
## శ్వేతసౌధం ప్రెస్ సెక్రెటరీ కరైన్‌జీన్ పియరీ

**వాషింగ్టన్, మే 24:** ప్రధానిమోడీ జూన్ మూడోవారంలో జరుపుతున్న అమెరికాపర్యటనలో పాల్గొనేందుకు ప్రవాసభారతీయులనుంచి లెక్కకుమించిన విజ్ఞప్తులు అందుతున్నాయి. ప్రత్యేకించి శ్వేతసౌధంలో ప్రధాని మోడీకి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అధికారిక విందును ఇవ్వనున్నారు. ఈ విందులో పాల్గొంటామంటూ లెక్కకు మించిన విజ్ఞప్తులునేరుగా బైడెన్‌కే అందుతున్నట్లు శ్వేతసౌధం అధికారులు వెల్లడించారు. వచ్చేనెల 22వ తేదీ భారత ప్రధాని మోడీ పాల్గొంటున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు తమ అధ్యక్షుడికి లెక్కలేనన్ని విజ్ఞప్తులు అందాయని వైట్‌హౌస్ ప్రెస్‌సెక్రటరీ కరైన్‌జీన్ పియరీ వెల్లడించారు. ప్రవాసభారతీయులపరంగాను, పాలనా రంగంనుంచి, ప్రజాప్రతినిదులు, కార్పొరేట్ రంగం లీడర్లనుంచి తమకు పాల్గొనేందుకు అనుమతులు కావాలన్న విజ్ఞప్తులు ఎక్కువ వస్తున్నట్లు వివరాలు కోరిన మీడియాకు ప్రెస్ సెక్రటరీ స్పందిస్తూ అంచనాలకు మించి విజ్ఞప్తులు అందుతున్నాయన్నారు. శరపరంపరలుగా వస్తున్న విజ్ఞప్తులే భారత్ అమెరికాలమధ్య ఉన్న సంబంధాలకు ప్రత్యక్ష నిదర్శనమని జీన్ పియరీ వెల్లడించారు. అద్యక్షుడు, దేశ ప్రథమ మహిళ జిల్ బైడెన్ అమెరికా అధికార పర్యటనకు ఆహ్వానించారని, మోడీ రాకకోసం అమెరికా ఎదురుచూస్తోందన్నారు. భారత్ అమెరికాలమధ్య ఉన్న ధృఢ సంబంధాలను తెలియ జేసేందుకు ఇదొక చక్కని అవకాశం అని అమెరికన్లు, భారతీయులమధ్య ఉన్న కుటుంబ, స్నేహపూర్వక బంధాలను ఈ పర్యటన, శ్వేతసౌధం విందు స్పష్టంచేస్తాయని ప్రెస్ సెక్రటరీ తెలిపారు. స్వేఛ్ఛాయుతమైన శాంతిసామరస్యపూర్వక ఇండోపసిఫిక్ కొనసాగాలన్న రెండుదేశాల కృతనిశ్చయానికి మోడీ పర్యటన దోహదంచేస్తున్నదని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ తెలిపారు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 549, మృతులు ముగ్గురు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,87,891

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 549 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,87,891కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,49,451మంది కోలుకోగా 6591మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,849చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,952కి చేరగా,80,19,947మంది వరకు కోలుకున్నారు.

# ఇమ్రాన్ పార్టీపై పాక్ ప్రభుత్వం 'నిషేధం' వేటు!

**ఇస్లామాబాద్, మే 24:** పాకిస్థాన్‌లోని సంకీర్ణ కూటమి హుస్సేన్‌ప్రభుత్వం మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీని నిషేధించేప్రతిపాదన ఉందని దేశ రక్షణమంత్రి స్వయంగా ప్రకటించారు. పాక్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఇమ్రాన్‌ఖాన్ పార్టీని నిషేధించే యోచనచేస్తోందని, ఆ పార్టీ కార్యకర్తలు మద్దతుదారులు ఉగ్రవాదులుగా తయారయి మిలిటరీ స్థావరాలపై దాడులకు పూనుకోవడాన్ని సీరియస్‌గా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9వ తేదీ ఉద్రిక్తులైన ఇమ్రాన్ మద్దతుదారులు 70ఏళ్ల ఇమ్రాన్‌ను పారామిలిటరీ రేంజర్లు అదుపులోనికి తీసుకోవడంపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ సుమారు 12కుపైగా మిలిటరీ స్థావరాలను ధ్వంసంచేసారు. లాహోర్ కార్ప్స్ కమాండర్ హౌస్, మియాన్‌వాలీ ఎయిర్‌బేస్,ఫైసలాబాద్‌లోని ఐఎస్ఐ భవనంపైనా దాడులునిర్వహించారని, అలాగే రావల్పిండిలోని ఆర్మీ కేంద్ర కార్యాలయంపైకి దూసుకువచ్చి విధ్వంసానికి పాల్పడినట్లు తేల్చింది. ఈ దాడులు విధ్వంసాల్లో సుమారు పది మంది మృతి చెందారు. ఈ సంఘటనలను తీవ్రంగా పరిగ ణించిన షెహబాజ్ హుస్సేన్‌ప్రభుత్వం పిటిఐని నిషేధించాలన్న యోచనలో ఉంది. అయితే తుదినిర్ణయం తీసుకోలేదని, సమీక్ష జరుగు తోందని ఆసిఫ్ మీడియాకు తెలిపారు. ఈ ప్రతిపాదనను పార్లమెంటుకు పంపిస్తామని, ఆమోదం పొందిన తర్వాత ప్రభుత్వం పిటిఐపార్టీని నిషేధించాలా లేదా అన్న అంశంపై నిర్ణయిస్తుందని వెల్లడించారు. ఇమ్రాన్‌ఖాన్ ప్రణాళికలతోనే వ్యూహాత్మకంగా సైనికస్థావరాలపై దాడులుచేసారని ఆసిఫ్ తెలిపారు. అయితే ఈదాడులపై ఇప్పటికీ ఇమ్రాన్‌ఖాన్ వ్యతిరేకిస్తూ ప్రకటన చేయలేదని, దాడుల సమాచారం ఆయనకు పూర్తిగా తెలుసునని రక్షణ మంత్రి పేర్కొన్నారు. అయితే పిటిఐ పార్టీ న్యాయవాది ఆలిజాఫర్ మాట్లాడుతూ నిషేధానికి అవకాశమే లేదని దేశంలో రాజకీయ పార్టీలను నిషేధించే అవకాశం లేదన్నారు. గతంలో జమాత్ ఇ ఇస్లామి పార్టీని నిసేధించాలని యత్నించారని, అయితే సుప్రీంకోర్టు వ్యతిరేకించిందని, రాజకీయ పార్టీ ఏర్పాటుచేసుకునేందుకు ప్రతి ఒక్కరికీ ప్రాథమిక హక్కు ఉందని కొట్టివేసిందని జాఫర్ అన్నారు. ఇదిలా ఉంటే పిటిఐ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ జాతినుద్దేశించి ప్రసంగిస్తారని ప్రభుత్వం తమపై చేస్తున్న కుట్రలను ప్రజలందరికీ వివరిస్తారని ఆపార్టీనేతలు చెపుతున్నారు.

## ప్రపంచదేశాలను వీడని మహమ్మారి వైరస్
### 68.91 కోట్లకు పెరిగిన కేసులు
### 68.81 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మే 24:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. స్వల్పసంఖ్యలోనే పెరుగుదలకనిపిస్తున్నా చిన్న దేశాల్లోనే ఈ కేసులు పెరుగుదల ఎక్కువ ఉన్నట్లు అంచనా.ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.91 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.81 లక్షలమందిచనిపోయారు. మరో 38,304 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.92 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 20.60 లక్షలమందిచనిపోయారు. మరో 5839 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.58 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.66 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.32 లక్షల మంది చనిపోయారు. మరో 6248మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 12.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.07 లక్షలమందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. ఆసియా దేశాల్లో మొత్తం 21.73 కోట్లకుపైగాబాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు.మరో 15,450 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,84,427 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,765 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,338 మంది ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27,858 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.41 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1,45,358 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లలోప్రకటించాయి.



## పాస్‌పోర్టు కోసం కోర్టుకెళ్లిన రాహుల్

**న్యూఢిల్లీ, మే 24:** మరికొద్ది రోజుల్లో అమెరికా పర్యటనకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కొత్త పాస్‌పోర్టు కోసం కోర్టును ఆశ్రయించారు. సాధారణ పాస్‌పోర్టును పొందేందుకు నిరభ్యంతర పత్రాన్ని ఇవ్వాలంటూ బుధవారం ఢిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మే 26న విచారణ జరపనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. మోడీ ఇంటి పేరు వ్యాఖ్యల కేసులో రెండేళ్ల జైలు శిక్ష పడడంతో రాహుల్‌పై అనర్హత వేటు పడిన విషయం విదితమే. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. ఫలితంగా రాహుల్ తన దౌత్య పాస్‌పోర్టు సహా అన్ని రకాల ప్రయాణ పత్రాలను సంబంధిత అధికారులు సమర్పించారు. దీంతో ఇప్పుడు కొత్తగా సాధారణ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ నిందితుడిగా ఉన్న విషయం విదితమే. దీంతో పాస్‌పోర్ట్ జారీ కోసం నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇవ్వాలని ఢిల్లీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన న్యాయస్థానం, శుక్రవారం విచారణ చేపడతామని తెలిపింది. నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీతో పాటు మరికొందరికి 2015 డిసెంబరు 19న ఢిల్లీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కాగా రాహుల్ గాంధీ ఈ నెల 31 నుంచి 10 రోజుల పాటు అమెరికాలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు ఇటీవల వెల్లడించిన విషయం విదితమే. జూన్ 4న న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసే బహిరంగ సభతో పాటు వాషింగ్టన్, కాలిఫోర్నియాలోని పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నట్లు తెలుస్తోంది.



# ఉద్ధవ్‌తో కేజ్రీవాల్ భేటీ

**ముంబయి, మే 24:** ఢిల్లీలోని ఆప్‌ప్రభుత్వం అధికారాలకు బ్రేకులు వేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఆర్డినెన్స్‌నను స్తంభింప చేయడంలో తమ పార్టీకి శివసేన సంపూర్ణ మద్దతు ఇస్తుందని థాకరే హామీ ఇచ్చారని ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ తెలిపారు. శివసేన ఉద్ధవ్‌థాకరే వర్గం అధినేత ఉద్ధవ్‌థాకరేను మాతోశ్రీ నిలయంలో కలుసుకుని చర్చలు జరిపారు. ఆయనతో పాటే పంజాబ్ సిఎం భగవంత్‌మాన్, ఆప్ రాజ్యభ సభ్యులు సంజయ్‌సింగ్, రాఘ్‌ఛద్దా, ఢిల్లీ మంత్రిఅతిషి కూడా ఉన్నారు. పార్ల మెంటులో తమకు సంపూర్ణ మద్దతిస్తామని థాకరేజీ హామీ ఇచ్చారని పార్లమెంటులో ఈ ఆర్డినెన్స్ బిల్లుకు ఆమోదం పొందకుండా స్తంభింపచేస్తామని, అలాగే 2024 పార్లమెంటు ఎన్నికల్లో కూడా మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కలిసి పనిచేసేందుకు ముందుకు వచ్చారని కేజ్రీవాల్ చర్చల అనంతరం మీడియాకు స్పష్టంచేసారు. వాస్తవానికి మమ్మల్ని ప్రతిపక్ష పార్టీలు అన కూడ దని, ప్రజా స్వామ్యానికి, రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్న ఎన్‌డిఎ పార్టీలనే ప్రతిపక్షాలుగా చూడాలని

> కేంద్ర ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా మద్దతు కూడగడుతున్న ఢిల్లీ సిఎం
>
> ముంబయిలో శివసేన అధినేతను కలిసిన ఆప్ అధినేత కేజ్రీవాల్

కేజ్రీవాల్ అన్నారు. ముందురోజే బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని కోల్‌కత్తాలో కలిసి మద్దతు కోరిన ఆప్ నేతలు తాజాగా మహారాష్ట్రలో థాకరేను కలిసి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. అలాగే ఆప్‌నేతలు ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్‌ను కూడా కలిసి చర్చలుజరుపుతామని స్పష్టంచేసారు. ఢిల్లీ పరిధిలోని గ్రూప్ఎ అధికారులు బదలీలు నియా మకాలపై ఎన్నికైన ప్రజాప్రభుత్వానికే అధికారాలుంటాయని, ప్రభుత్వం ప్రతిపాదించిన వాటిని లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలి సిందే. అయితే కేంద్రం ఈ వ్యవస్థను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని భద్రత దృష్ట్యా మొత్తం అన్నీ కూడా లెఫ్టినెంట్ గవర్నర్ పరిధిలోనే ఉండే విధంగా ఆర్డినెన్స్‌ను తీసుకువస్తోంది. ఉభయసభల్లో ఈ బిల్లును ఆమో దించుకునేందుకు లోక్‌సభలో మద్దతు ఉన్నా బిజెపికి రాజ్యసభలో కొంత వ్యతిరేకత తప్పదు. ఈబిల్లును ఎలాగైనా అడ్డుకోవాలని ఇపుడు ఆప్ అన్ని ప్రతిపక్షాలను కలుస్తోంది సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకూ అధికారులు, ఐఎఎస్‌ల బదిలీలు నియామకాలు, క్రమశిక్షణ చర్యల అధికారాలన్నీ కూడా లెఫ్టినెంట్ గవర్నర్ పరిధిలనే ఉండేవి. సుప్రీంతీర్పుతో ఇపుడు ఆప్ ప్రభుత్వానికి దఖలుపడుతున్నాయి. దీనితో ఇపుడు కేంద్రం, ఆప్‌ప్రభుత్వం మధ్య అధికారాల పోరు నడుస్తోంది.

## అత్యంత దయనీయ దేశంగా జింబాబ్వే
## భారత్ ర్యాంక్ 103

**హరారే, మే 24:** ఈ ప్రపంచంలో అత్యంత దయనీయమైన దేశంగా జింబాబ్వేని ప్రముఖ ఆర్థిక వేత్త స్టీవ్ హాంకే ప్రకటించారు. 2022 వార్షిక దయనీయ సూచీని హాంకే విడుదల చేశారు. ఆర్థిక పరిస్థితులు, ఉపాధి అవకాశాల ఆధారంగా దేశాలకు ఆయన ర్యాంకులు కేటాయిస్తుంటారు. యుద్ధాలతో అట్టుడికిపోతున్న ఉక్రెయిన్, సిరియా, సూడాన్‌లను మించి జాంబాబ్వే పరిస్థితి దీనంగా ఉండటానికి హాంకే కారణాలు కూడా ప్రస్తావించారు. జింబాబ్వేలో ద్రవ్యోల్బణం గతేడాది 243.8 శాతానికి చేరిపోయింది. దీంతో అధిక నిరుద్యోగం, అధిక రుణ రేట్లు, బలహీన జిడిపి వృద్ధితో జింబాబ్వే మొదటి స్థానంలో ఉన్నట్లు హాంకే చెప్పారు. టాప్ 15 దయనీయమైన దేశాల్లో వరుసగా జింబాబ్వే, వెనెజులా, సిరియా, లెబనాన్, సూడాన్, అర్జెం టీనా, యెమన్, ఉక్రెయిన్, క్యూబా, టర్కీ, శ్రీలంక, హైతి, అంగోలా, టోంగా, ఘనా ఉన్నాయి. మొత్తం 157 దేశాలకు సూచీలో స్థానం కల్పించారు. అన్నింటికంటే స్విట్జర్లాండ్‌లో దయనీయ స్కోరు తక్కువగా ఉంది. అంటే ఈ దేశ ప్రజలు ఎక్కువ సంతోషంతో ఉన్నారు. దేశ జిడిపిలో రుణ భారం చాలా తక్కువగా ఉండటం ఆనందానికి కారణమని హాంకే వివరించారు. రెండో సంతోషకర దేశంగా కువైట్ ఉంది. ఆ తర్వాత ఐర్లాండ్, జపాన్, మలేషియా, తైవాన్, నైగర్, థాయిలాండ్, టోగో, మాల్టా ఉన్నాయి. భారత్‌కు 103వ ర్యాంక్‌ను కేటాయించారు. భారత్‌లో నిరుద్యోగ సమస్య వల్లే ఈ ర్యాంక్‌ను ఇచ్చారు. అమెరికాకు 134వ ర్యాంక్ ఇచ్చారు. అమెరికన్ల సంతోషాన్ని నిరుద్యోగం ఆవిరి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచంలో అత్యంత సంతోషకర దేశంగా గుర్తింపు పొందే ఫిన్లాండ్ ఈ సూచీలో 109వ స్థానంలో ఉంది. అంటే భారత్ కంటే కేవలం ఆరు స్థానాలు ఎక్కువ. స్టీవ్ హాంకే జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీలో అప్లయిడ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.



## త్రిపుర బ్రాండ్ అంబాసిడర్‌గా గంగూలీ
### దాదా రాజకీయ అరంగేట్రంపై మళ్లీ చర్చ

**కోల్‌కతా, మే 24:** టీమిండియా మాజీ కెప్టెన్, బిసిసిఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ సరికొత్త బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ శాన్య రాష్ట్రం త్రిపుర పర్యాటక శాఖకు ఆయన బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితు లయ్యారు. ఈ విషయాన్ని స్వయంగా త్రిపుర ముఖ్య మంత్రి మాణిక్ సాహా ప్రకటించారు. త్రిపుర పర్యాటక శాఖ మంత్రి సుశాంత చౌదరీ కోల్‌కతాలోని గంగూలీ నివాసానికి వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. అటు సిఎం మాణిక్ సాహా కూడా గంగూలీతో ఫోన్‌లో మాట్లాడి బ్రాండ్ అంబాసిడర్ బాధ్యతలను ఆఫర్ చేశారు. అనంతరం ఈ ప్రకటన వెలువడింది. టీమిండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీజీ మా ప్రతిపాదనను అంగీకరించి త్రిపుర టూరిజానికి బ్రాండ్ అంబాసిడర్‌గా బాధ్యతలు చేపడుతుండటం మాకు గర్వకారణం. ఆయన రాకతో మా రాష్ట్ర పర్యాటక రంగం మరింత వెలుగొందుతుంది అని సిఎం సాహా ట్విటర్‌లో రాసుకొచ్చారు. అయితే ఈ ప్రకటనతో దాదా రాజకీయ అరంగేట్రంపై మరోసారి చర్చ మొదలైంది. త్రిపురలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ రాష్ట్ర పర్యాటక శాఖకు బ్రాండ్ అంబాసిడర్‌గా గంగూలీ బాధ్యతలు చేపట్టనున్నట్లు వార్త రాగానే పశ్చిమబెంగాల్‌లోని బిజెపి కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. దీంతో దాదా కాషాయ పార్టీలో చేరుతారని మరోసారి ఊహాగానాలు మొదలయ్యాయి. 2019లో గంగూలీ బిసిసిఐ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆయన రాజకీయాల్లోకి రానున్నట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. దాదా బిజెపిలో చేరనున్నారని బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంతి మమతా బెనర్జీపై నేరుగా పోటీకి దిగనున్నారని అప్పట్లో సోషల్‌మీడియా కోడై కూసింది. దీనికి తోడు 2021లో గంగూలీ అనారోగ్యానికి గురైనప్పుడు కేంద్ర హోం మంత్రి అమిత్ షాఆయన ఇంటికి వెళ్లి మరీ పరామర్శించడం ఈ వార్తలకు మరింత బలాన్నిచ్చింది. అయితే అనుకున్నట్లుగా అప్పుడు ఆయన బిజెపిలో చేరలేదు. ఇదిలా ఉండగా గతేడాది బిసిసిఐ అధ్యక్షుడిగా గంగూలీ పదవీకాలం ముగిసినప్పుడు దాన్ని మరోసారి పొడిగించలేదు. దీంతో బిజెపిలో చేరలేదన్న కక్షతోనే ఆయన పదవీకాలాన్ని పొడిగించలేదని టిఎంసి ఆరోపించింది. ఆ తర్వాత దాదా రాజకీయాలపై మరోసారి చర్చ తెరపైకి వచ్చింది. గతేడాది గంగూలీ మమతా బెనర్జీతో సమావేశమవడం, దుర్గాపూజకు వారసత్వ హోదా రావడంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయనను ముఖ్య అతిథిగా దీదీ ప్రభుత్వం ఆహ్వానించడం వంటి పరిణామాలు వీటికి ఆజ్యం పోశాయి. ఇటీవల పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆయనకు జెడ్ కేటగిరి భద్రతను కేటాయించడంతో ఆయన టిఎంసి పార్టీకి దగ్గరవుతున్నట్లు ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలోనే త్రిపుర పర్యాటక శాఖకు ఆయనను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది.



## మణిపూర్‌లో మళ్లీ పేట్రేగిన హింస
## ఒకరి మృతి, నివాసితుల ఇళ్లు దగ్ధం

**ఇంఫాల్, మే 24:** రాష్ట్రంలో గిరిజన తెగలమధ్య జరుగుతున్న పోరులో తాజాగా మరొకరు చనిపోయారు. నలుగురి ఇళ్లను కూడా దగ్ధంచేసారు. మణిపూర్‌లోని బిషేన్‌పూర్‌జిల్లాలో ఉద్రిక్తతలు మరింతపెరిగాయి. బిషేన్‌పూర్‌జిల్లా వాస్తవానికి కొండప్రాంత జిల్లా అయిన చురాచంద్‌పూర్ జిల్లాకు సరిహద్దుల్లో ఉంటుంది. త్రోంగ్లావ్‌బి గ్రామంలో అల్లరిమూకలు కొన్ని ఇళ్లను కూడా దగ్ధంచేసారు. దీనితో ఈ సంఘటనకు ప్రతీకారంగా మరొక కులానికి చెందిన వ్యక్తులు మరొక కులానికి చెందిన వారి ఇళ్లను గెల్మాల్ గ్రామంలో ధ్వంసంచేసారు. త్రోంగ్లా వ్‌బీ, గెల్మాల్‌గ్రామాలు రెండూ కూడా పక్కపక్కనే ఉంటాయి. కొందరు మిలిటెంట్లు కాల్పులకు కూడా తెగబడినట్లు సమాచారం. తోయిజామ్ చంద్రమాని అనే వ్యక్తికి బుల్లెట్ గాయాలయ్యాయి. తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తీసుకెళుతుండగానే మృతిచెందాడు. బిష్ణేపూర్‌జిల్లాలోనిమ ఓయిరాంగ్ పునరావాస శిబిరంలో ఉంటున్న బాధితుడు బుల్లెట్‌గాయాలకు బలయినట్లు తెలిపారు. ఇంఫాల్ లోయలో ఇపుడు గిరిజెన తెగలు, మిలిటెంట్లు, పారామిలిటరీ దళాలమధ్య ఉద్రిక్తతలుపెరిగాయి. తూర్పు,పశ్చిమ ఇంపాల్ జిల్లాల్లోను, బిష్ణేపూర్ జిల్లాల్లో మరింతగా కొనసాగుతున్నాయి. మైయితీ కులానికి చెందిన మహిళలు ఆమార్గంలో వెళుతున్న మిలిటరీ కాన్వాయ్‌ను రోడ్లపై స్తంభింపచేయడంతో ఉద్రిక్తతలుప్రారంభం అయ్యాయి. నిరసనకారులు ఆర్మీ, పారామిలిటరీ దళాలు కుకి మిలిటెంట్లపై ఎలాంటి చర్యలు తీసుకోడంలేదని, ఈ హింసకు కుకీ మిలిటెంట్లే కారణమని వారు ఆరోపించారు. ఈనెల మూడవ తేదీనుంచి రాష్ట్రంలో పెచ్చుమీరిన హింసకారణంగా ఇప్పటివరకూ 70మందికిపైగా చనిపోయారు. 1700కిపైగా ఇళ్లను దగ్ధంచేసారని అధికారులు తెలిపారు. అల్లర్లు తీవ్ర స్థాయిలో ఉన్న జిల్లాల్లో కర్ఫ్యూను విధించారు. ఇంటర్నెట్ సేవలను నిలిపివేసారు.



# బైడెన్‌ను చంపాలని 6 నెలలుగా ప్లాన్
## సాయి వర్షిత్ కేసులో కీలక విషయాలు

**వాషింగ్టన్, మే 24:** అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ వద్ద ఓ యువకుడు ట్రక్కుతో దాడికి యత్నించడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో నిందితుడైన తెలుగు సంతతి వ్యక్తి 19 యేళ్ల కందుల సాయి వర్షిత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతడిని విచారించగా, ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. అధ్యక్షుడు జో బైడెన్‌ను హత్య చేయాలనే లక్ష్యంతో నిందితుడు ఉద్దేశపూర్వకంగానే ఈ దాడికి యత్నించినట్లు తెలిసింది. ఇందుకోసం అతడు ఆరు నెలలుగా ప్లాన్ చేసి మరీ ఘటనకు పాల్పడినట్లు తేలింది. ఈ విషయాన్ని సాయి వర్షిత్ విచారణలో అంగీకరించినట్లు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ వర్గాలు మీడియాకు తెలిపాయి. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను అధికారులు మీడియాకు వెల్లడించారు. దాని ప్రకారం సాయి వర్షిత్ సోమవారం రాత్రి సెయింట్ లూయిస్ నుంచి ఓ ట్రక్కును అద్దెకు తీసుకుని నేరుగా వైట్‌హౌస్ వెలుపల ఉన్న సైడ్‌వాక్ వద్దకు వెళ్లాడు. అక్కడ శ్వేతసౌధం ఉత్తరభాగంవైపు భద్రత నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బారియర్స్‌ను ఢీకొట్టాడు. ఆ తర్వాత ట్రక్కును రివర్స్ చేసి మరోసారి ఢీకొట్టాడు. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో సాయి వర్షిత్ చెప్పిన విషయాలకు పోలీసులే బిత్తరపోయారు. ఈ దాడి కోసం తాను ఆరు నెలలుగా ప్లాన్ చేసినట్లు అతడు చెప్పాడు. దాడికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తన గ్రీన్‌బుక్‌లో రాసుకొన్నట్లు తెలిపాడు. 'శ్వేతసౌధంలోకి వెళ్లి అధికారాన్ని స్వాధీనం చేసుకోవడమే నా లక్ష్యం' అని నిందితుడు చెప్పినట్లు అధికారులు వెల్లడించారు. అయితే అధికారాన్ని ఎలా దక్కించుకుంటావని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్స్ అడగ్గా, అవసరమైతే బైడెన్‌ను చంపేయాలనుకున్నా. లేదా అక్కడున్న వారిలో ఎవరినైనా గాయపర్చడమో, చంపడమో చేయాలనుకున్నా అని సాయి వర్షిత్ అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. సాయి వర్షిత్ వద్ద నాజీ జెండాను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాని గురించి ప్రశ్నించగా, తాను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసినట్లు నిందితుడు చెప్పారు.' హిట్లర్ బలమైన నేత. నాజీలకు గొప్ప చరిత్ర ఉంది' అని అతడు చెప్పినట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో సాయి వర్షిత్ మానసిక పరిస్థితిపై కూడా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందుకోసం అతడి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను విచారించినట్లు తెలుస్తోంది.



# ఆర్టీసి ఆస్తులను అమ్మేది లేదు, అద్దెకు ఇస్తాం



ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ,మే24, ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టీసీ ఆదాయాన్ని పెంచేందుకు అన్నిరకాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు అన్నారు. ఆర్టీసీని లాభాల బాటలు పెట్టడమే కాకుండా, కార్మికుల సంక్షేమానికి పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్టీసీ కార్మిక సంఘాల్లో కీలకమైన ఎంప్లాయిస్ యూనియన్ 27వ మహా సభ విజయవాడలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ ఆర్టీసీలో పలు సంస్కరణలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రయాణీకుల కోసం మెరుగైన బస్సు సర్వీసులు, సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. దీని వలన ఆర్టీసీకి ఆదాయం క్రమంగా పెరుగుతుందన్నారు. ఇదే దిశలో ఆర్టీసీ ఆస్తులను అద్దెకు ఇస్తున్నామన్నారు. దీని వలన ఆర్టీసీ ఆదాయం వస్తోందన్నారు. ఆర్టీసీ ఆస్తులను అమ్ముతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. వీటిని ఎవ్వరికి కట్టబెట్టడం లేదన్నారు. ఏపీ ఆర్టీసీలో మనం తీసుకుని వచ్చిన సంస్కరణలు ప్రయాణికులకు ప్రయోజనకరంగా వున్నాయన్నారు. విజయవాడ నుంచి పెద్దనగరాలకు ఆధునీక సదుపాయా లున్న ఆర్టీసీ సర్వీసులు తీసుకుని వచ్చామన్నారు. ఆర్టీసీలో ఆన్‌లైన్ టిక్కెటింగ్ విధానంతో పాటు, టిక్కెటింగ్ విధానంలో తీసుకుని వచ్చిన మార్పులు, బ్రేక్ జర్నీ వంటి సదుపాయాలకు ప్రయాణీకుల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సు సర్వీసులను వృద్ధి చేస్తామన్నారు. ఆర్టీసీలో చోటు చేసుకునే ప్రతి పరిణామంలోను, మంచిలోను ప్రభుత్వ సహకారం ఉందన్నారు. ఆయా అంశాలను కార్చచరణలో పెట్టడంలో కారి ్మకుల భాగస్వామ ం ప్రశంసనీయమన్నారు. ఆర్టీ ్టసీని బలీయమైన రవాణా వ్యవస్థగా నిలిపిన కార్మికుల సంక్షేమాన్ని ప్రాధాన్యత ఇస్తామనా ్నరు. వారు కోరిన డిమాండ్లలో అత్యధిక భాగం అమలు చేస్తున్నామన్నారు. కార్మికులకు, వారి కుటుంబాల సంక్షేమానికి చర్యలు తీసుకుంటామన్నారు. వారి కుటుంబాలకు విద ్య, వైద్య సదుపా యాలు కల్పిస్తామన్నారు. ఈ మహా సభ వేదికపై నుంచి అమరా వతి ఉద్యోగుల జెఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటే శ్వర్లు మాట్లాడుతూ ఏపీ జెఏసీ అమరావతిలో ఆర్టీసీ ఎంప్లాయిస యూనియన పాత్ర కీలకమైందన్నారు. ఉద్యోగుల సమస్యలపై జెఏసీ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. అందు కోసం దశల వారిగా పోరాటం చేస్తుందన్నారు. తమ డిమాండ్లు పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామనా్నరు. ఉద్యోగుల చేస్తున్న పోరాటాల వల్లే ఆర్టీసీలో జీతాల పెంపు, కారుణ్య నియామకాలు జరిగాయని తెలిపారు. సభలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పలు సమస్యలను, బకాయిల చెల్లింపు తదితరంశాలను ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు దృష్టికి తీసుకుని వచ్చారు.



# నేటి పిల్లలే భవిష్యత్ శాస్త్రవేత్తలు

### - యువికా విద్యార్థులచే బుల్లి రాకెట్ల ప్రయోగాలు

**శ్రీహరికోట (తడ), మే 24 ప్రభాతవార్త** అంతరిక్షం అంచులు చూసేదాకా ఊరుకునేది లేదంటూ యువికా విద్యార్థులు ప్రయోగాలు చేపట్టారు. బుధవారం శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో బుల్లి రాకెట్ల ప్రయోగాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఇక్కడ 56 మంది విద్యార్థులు గత కొన్నిరోజులుగా రాకెట్ విజ్ఞానం గురించి తెలుసుకుంటున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మోడల్ రాకెట్లను తయారు చేసి శ్రీహరికోటలో ప్రయోగించారు. ఈ రాకెట్లలో ఎటువంటి పేలోడ్లు లేవు కాని అవి ఎగురుతున్న దృశ్యాలు చూసి కేరింతలతో చప్పట్లు కొట్టారు. పట్టపగలు, చీకటి వేళ కూడా ఈ రాకెట్లు ప్రయాణించేటప్పుడు ఏర్పడుతున్న వెలుగులు, అవి దూసుకెళ్లే సమయాన వేగం, ఎటువైపు వెళుతున్నాయన్న పరిజ్ఞానం తెలుసుకునేందుకు విద్యార్థులు వీటిని వీక్షించారు. ఈ మోడల్ రాకెట్ల ప్రయోగానికి సంబంధించి షార్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా

ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రోబోటిక్ మోడల్ పనులలో విద్యార్థులు సంయుక్తంగా కలిసిమెలిసి పరిశోధనలు చేశారు. మొత్తంమీద యువికా కార్యక్రమం ఈ సారి అత్యంత ఆహ్లాదంగా, అట్టహాసంగా జరుగుతోంది. ఇక బుల్లి శాస్త్రవేత్తలు తయారైనట్లేనని షార్ శాస్త్రవేత్తలు కూడా చెప్పుకుంటున్నారు.

# తుళ్లూరులో ఉద్రిక్తత.. శ్రావణ్ కుమార్ అరెస్టు

**తుళ్లూరు, మే24, ప్రభాతవార్త:** అమరావతి ప్రాంతంలో బుధవారం టెన్షన్ వాతావరణం నెలకొంది. తుళ్లూరు దీక్షా శిబిరంలో 48 గంటల దీక్షకు సీనియర్ న్యాయవాది, జై భీమ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జడ శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. దీంతో అమరావతి ప్రాంతంలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలు చేశారు. దీక్షా శిబిరం వైపు రైతులు రావద్దంటూ రైతులకు పోలీసులు ఆదేశించారు. పోలీసుల ఆదేశాలతో మహిళా రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పాపానికి.. అమరావతిలో పాకిస్తాన్ బోర్డర్ కంటే అన్యాయంగా ఉందని.. రాజధాని ప్రాంతంలో అంతా అరాచకంగా ఉందని మహిళా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీక్షా శిబిరం వద్దకు జడా శ్రావణ్‌కమూర్ చేరుకోగానే పోలీసులు అయన్ను అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు తుళ్లూరు మండలంలో టీడీపీ నేతలను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఉద్దండరాయుని పాలెంలో పులి చిన్నాను అరెస్టు చేశారు. తుళ్లూరులో అంబేద్కర్ విగ్రహానికి న్యాయవాదులు పాలభిషేకం చేశారు.



# మోటార్లకు మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాడే

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**జమ్మలమడుగు, మే 24, ప్రభాతవార్త:** జమ్మలమడుగు నియోజకవర్గం సుద్దపల్లిలో గండికోట, రాజోలి రిజర్వాయర్ల ముంపు బాధితులతో బుధవారం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముఖాముఃనిర్వహించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా కార్యక్రమం అనంతరం బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ రైతు రాజ్యం తెస్తానని చెప్పారు. 108 రోజులుగా సీమలో పాదయాత్ర చేస్తున్నా కానీ ఇక్కడ రైతులేని రాజ్యంగా కనిపిస్తోందన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టి రాయలసీమ రైతులకు జగన్ ఉరితాడు బిగించబోతున్నాడన్నారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉంది. డ్రిప్‌కు సబ్సిడీ ఎత్తివేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం కూడా అందించడం లేదన్నారు. పోలవరం, గండికోట, రాజోలి ప్రాజెక్టు నిర్వాసితులకు పరిమారం అందించడం లేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తియ్యని మాటలు చెప్పి మోసం చేశాడన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాస కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు యుద్ధ ప్రాతిపదికన కల్పిస్తామన్నారు. ఈ ప్రభ్వుం వచ్చాక చంద్రబాబు మీకు ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ అందించడానికి నిధులు కేటాయించారని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక న్యాయబద్ధమైన పరిహారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాజోలి ప్రాజెక్టు సామర్థ్యం గతంలో 2.9 టీఎంసీలు అని ఇప్పుడు 1.6 టీఎంసీలు అని జగన్ అంటున్నారు. పూటకో మాట మాట్లాడడం వల్ల రైతులు ఇబ్బంది పడతారు. ముంపు వాసులకు పరి మారం రూ.20లక్షలు ఇవ్వాలన్న దానిపై పార్టీ అధిష్టానంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం. వ్యవసాయ శాఖ మంత్రి కోర్టులో దొంగతనం చేసి సీబీఐచుట్టూ తిరుగుతున్నారు. మంత్రి ఏనాడైనా రైతుల వద్దకు వచ్చారా? వ్యవసాయ శాఖామంత్రి కనపడడం లేదని బోర్డు పెట్టాలి. మామిడి, చీనీ, దానిమ్మ వంటి హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించాలి. ఉపాధి హామీని గతంలో హార్టికల్చర్ అనుసంధానం చేసే సమయంలో ప్రభుత్వం మారిపోయింది. కొత్త రకాల మామిడి తీసుకోవాలి. మామిడి పరిశోధక కేంద్రం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. గండికోట ప్రాజెక్టు నిర్వాసితుల్లో పరిహారం రాని వారికి పరిహారం అందిస్తాం. ప్రభుత్వం వచ్చాక పల్లెలను పట్టించుకోవడం లేదు. పంచాయతీలను నిర్వీర్యం చేశారు. టీడీపీ హయాంలో వేసిన రోడ్లు, వంతెనలే ఇంకా ఉన్నాయి. బుక్కపట్నంనుపంచాయతీగా ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, బద్వేలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పేదలకు ఇళ్ల స్థలాలు రేపు పంపిణీ

### పోలీసుల అదుపులో 'జైభీమ్' అధ్యక్షుడు శ్రావణ్

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ప్రాంతంలో ఈ నెల 26వ తేదిన ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పేదలకు ఇళ్ళ స్థలాల పట్టాలను పంపిణీ చేయనున్నారు. జగనన్న కాలనీల్లోని పేదలకు సీఎం జగన్ గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం వెంకటపాలెంలో జరిగే భారీ బహిరంగ సభలో ఈ పట్టాలను పంపిణీ చేస్తారు. ఉదయం 9.50గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి వెంకటపాలెం చేరకుంటరు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన అనంతరం జగన్న కాలనీల్లో పేదలకు ఇంటి స్థలాల పంపిణీ చేస్తారు. సీఎం జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత అమరావతి ప్రాంతంలో తొలిసారిగా బహిరంగ సభలో పాల్గొంటున్నారు. అమరావతిలో ఆర్-5 జోన్ ఏర్పాటు, పేదలకు భూముల పంపిణీకి ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో ఈ సభలో సీఎం జగన్ అమరావతి ప్రాంత ప్రజలకు కీలకంశాలను వివరించే అవకాశం ఉంది. ఇక సీఎం జగన్ పాల్గొనే బహిరంగ సభ కోసం వెంకటాయపాలెం పలు ఏర్పాటు చేస్తున్నారు. భారీగా బందోబస్తు .భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు పేదలకు అందించే ఇళ్ళ స్థలాల లేఅవుట్లలో స్థలాల విభజనతో పాటుగా హద్దురాళ్ళను పాతించారు. పేదలకు ఇళ్ళ స్థలాలతో పాటు ఇళ్ళు కట్టుకునేందుకు ఇదే సభలో అనుమతి పత్రాలు అందించే అవకాశం ఉంది. ఈ సభలో మొత్తం 51వేల మంది వరకు పట్టాలు పంపిణీ చేస్తారు. సీఎం జగన్ అమరావతిలో పేదలకు పట్టాలకు పంపిణీ చేయడంపై తుళ్ళూరులో కొందరు అమరావతి రాజధాని ఉద్యమ మహిళా కార్యకర్తలు బుధవారం ఆందోళన చేసేందుకు ప్రయత్నించారు. అమరావతిలో పట్టాల పంపిణీకి వ్యతిరేక నినాదాలు చేసారు. ఆ ప్రాంతంలో లేఅవుట్లు పరిశీలిస్తున్న అధికారులతో వాగ్వాదానికి దిగారు. దాంతో కొద్ది సేపు ఉద్రిక్తత నెలకుంది. ఈ క్రమంలో వారిని పోలీసులు అదుపుచేసేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని తరువాత విడుదల చేసారు. అమరావతి సమస్యపై నిరవధిక దీక్షకు ఉప క్రమించిన జైభీమ్ పార్టీ నాయకుడు జడ శ్రావణ్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. పేదలకు ప్రభుత్వ భూమి ఇవ్వాలిగాని, రైతుల భూములు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా తాను ఆందోళన చేస్తుంటే అరెస్ట్ చేయడమేమిటని ప్రశ్నించారు. తనకు మద్దతు ఇవ్వడానికి వచ్చిన మహిళల పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించారన్నారు. తాను ప్రభుత్వంపై పోరాటం చేస్తానన్నారు.



# సిఎం జగన్‌తో జర్మనీ కాన్సుల్ జనరల్‌మైకేలా కుచ్లర్ భేటీ

**విజయవాడ,మే24,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని భారతదేశంలో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేలా కుచ్లర్ కలుసుకున్నారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఆయనతో మైకేలా కుచ్లర్ బేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులు, ఆ పెట్టుబడులు ఏ రంగంలో పెడితే ప్రయోజనం ఉంటుందో మైకేలా కుచ్లర్ సీఎం జగన్‌తో సమాలోచన చేసారు. జర్మని మన రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వస్తే అన్ని విధాలుగా సహకరిస్తామని మైకేలా కుచ్లర్‌కు సీఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలలో పారిశ్రామికంగా అనుసరిస్తున్న పారదర్శక విధానాలను మైకేలా కుచ్లర్‌కు సీఎం జగన్ వివరించారు. సుశిక్షితులైన మానవవనరులు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాన్‌ఫ్యాకర్చరింగ. పారిశామికాభివృద్ధి. టెక్నాలాజీ ట్రాన్స్‌ఫర్, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి వివిధ రంగాల్లో ఆంధ్ర ప్రదేశ్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా సీఎం జగన్‌కి మైకేలా కుచ్లర్ వివరించారు. ఏపీని పోకస్ట్ సేట్‌గా పరిగణిస్తున్నట్లు తెలిపారు. జర్మనీ ఏపీలో పెట్టుబడులు పెడుతుందని స్పష్టం చేసారు.

# స్కిట్ ఉద్యోగులకు తాత్కాలిక భృతి చెల్లించాల్సిందే!




కోర్టు ఉత్తర్వులు

**శ్రీకాళహస్తి,మే 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగానిర్వహిస్తూ మూసివేసిన కళాశాలలో దీర్ఘకాలంగా పని చేసిన ఉద్యోగులకు తాత్కాలిక భృతిని దేవాదాయశాఖ చెల్లించాలని కోర్టు డైరెక్షన్ ఇచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తీశ్వ రాలయం సారధ్యంలో 1999లో అప్పటి మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి, స్థానిక ధర్మకర్తల మండలి చైర్మెన్ కొండుగారి శ్రీరామమూర్తి చొరవతో స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను సాధించారు. అప్పటిలో రాష్ట్ర స్థాయిలో దేవాదాయశాఖలో ఉన్నత విద్యాసంస్థను ప్రారంభించిన కళాశాల ఇది ఒక్కటే అయితే ఈ కళాశాల రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నడిచేది. ఇక్కడ చదివిన విద్యార్థులు అంతర్జాతీయస్థాయిలో రాణించారు. అయితే స్థానికంగా ఇక్కడ పని చేసిన ప్రిన్సిపల్స్ వర్గపోరుతోనూ, అలాగే కళాశాల పాలనలో అప్పటి రాజకీయ నాయకుల జోక్యంతో ఖయిలా పడ్డారు. 2009 నుంచి కళాశాల పరిపాలన రోజు రోజుకు దిగజారింది. దాంతో ఇక్కడ చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గింది. ఈ కళాశాల కన్నా వెనుక ప్రారంభించిన ప్రైవేటు కళాశాలలు డీమ్డ్ యూనివర్శిటి గా అభివృద్ధి చెందింది. 2014 నుంచి ఈ కళాశాల మనుగడను బాగు చేయటానికి దేవాదాయశాఖ అధికారి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.

**2020 నుంచి అగమ్యగోచరం:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా సుమారు 50 ఎకరాల్లో స్థాపించిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల మనుగడ 2018 నుంచి ఆగమ్యగోచరంగా మారింది. 2020 నాటికి మూత దిశగా అడుగులేసింది. అయితే ఇక్కడ గతంలో పరిపాలించిన పాలకులు ప్రస్తుత పాలకులు అదిగో ఇదిగో అనంతపురం జెయన్‌టియులో విలీనం చేస్తున్నామని ప్రకటించటమే తప్ప ఆచరణకు నోచుకోలేదు. జెయన్‌టియు 99 సంవత్సరాల లీజుకు కోరటమే కాకుండా ప్రస్తుతం ఉన్న సిబ్బంది అవసరం లేదనే నిబంధనలతో అప్పగింత అమలు జరగలేదు. అయితే దేవాదాయశాఖ మాత్రం నెల నెలా దేవస్థానం సొమ్ములు కోటి రూపాయలు జీతాలు చెల్లించలేమంటూ కళాశాలను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కోర్టుకు నివేదికలు కకూడా ఇచ్చారు.

**కోర్టును ఆశ్రయించిన ఉద్యోగులు:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా నిర్వహించిన స్కిట్ కళాశాల మూత వేయటంతో ఇక్కడ సుమారు 20 సంవత్సరాల పాటు విదులు నిర్వహించి ఇక ఏ కళాశాలలోనూ చేరలేని ఉద్యోగులు తమ బతుకు లేంటి అని కోర్టును ఆశ్రయించారు. 2021, 2022లో 36 మంది టిచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది కోర్టులో తమ ఆవేదనను విన్నవించుకున్నారు. రెండేళ్ల పాటు వాదనలు, ప్రతివాదన లు విన్న రాష్ట్ర హైకోర్టు కోర్టును ఆశ్రయించిన ఉద్యోగులకు తాత్కాలి క భృతి రూ.10వేలు చెల్లించాలని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు ఈ నెల 11న ఉత్తర్వులు జారి చేస్తే ఈ ఉత్తర్వులను పరిశీలించిన రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఆర్‌సి నెం. సి1/13027(48)/7/2023 తేది 20.05.2023న ఆర్డర్‌జారి చేస్తూ కోర్టు ఆర్డర్లను అమలు చేయాలని దేవస్థానం ఇఓ కం కరస్పాండెంట్ స్కిట్‌కు ఆదేశించింది. దాంతో కోర్టును ఆశ్రయించిన ఉద్యోగులు ఊరట పొందారు. అంటే 36 మందికి ఒక్కొక్కరికి రూ.పది వేల చొప్పున నెలకు రూ.3.6లక్షలు ఉద్యోగులకు చెల్లించాల్సి ఉంటుంది. అంటే సుమారు రూ.43.2లక్షలు భక్తులు చెల్లించే సొమ్ములను చెల్లించాలి. ముందుచూపు లేకుండా తీసుకున్న నిర్ణయాలు ఎలా దేవాదాయశాఖకు నష్టం కల్గిస్తున్నాయో ఈ సంఘటనను బట్టి తెలుస్తుంది.

# రెవెన్యూ లోటు భర్తీని సాధించిన సిఎం జగన్

### రూ. 10.461 కోట్ల రెవెన్యూ లోటును విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

### ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త:** రాష్ట్ర విభజన చట్టంలోని ముఖ్యమైన హామీ అయిన 2014-15 ఆర్థిక ఏడాది రెవెన్యూ లోటు భర్తీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సాధించారని రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి కూడా గత చంద్రబాబు సర్కారు తేలేకపోయిందన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి కేంద్రానికి చేసిన విజ్ఞప్తులుకు కేంద్రం సానుకూలంగా స్పందించి రూ. 10,461కోట్ల రెవెన్యూ లోటును విడుదల చేసిందని చెప్పారు. సోషల్ మీడియా వేదికగా బుధవారం ఆయన పలు అంశాలు స్పందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందలు ఉన్నప్పటికి సంక్షోభ సమయాల్లో సైతం సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలను ఆదుకుంటూ ప్రజల మన్ననలు పొందుతోందని జగన్ పాలన జనరంజకంగా సాగుతోందని చెప్పారు. అన్ని రంగాలలో రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిలా జగన్‌మోహన్‌రెడ్డి నిలిపారని చెప్పారు. పేద విద్యార్థులను కూడా పెద్ద చదువులు చదివించాలన్న ఉన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో భాగంగా జనవరి-ఫిబ్రవరి-మార్చి 2023 త్రైమాసికానికి బుధవారం నాడు నిధుల జమ చేశారని చెప్పారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు చేశారని విజయసాయిరెడ్డి అన్నారు.

# యాచకుల క్షేమసమాచారం తెలుసుకున్న నటుడు ఆంటోనీ

**తిరుపతి,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రాస్థలం, పుణ్యక్షేత్రం తిరుపతినగరంలోని కూడళ్ళలో ఉంటున్న యాచకుల జీవనవిధానం, ఎందుకు ఈ వృత్తిలోకి వచ్చారనే కోణంలో వారితో కలసి సరదాగా ఆరా తీస్తూ పరిస్థితులను అవగాహన చేసుకున్నాడు బిచ్చగాడు-2 చిత్రం నటుడు విజయ్‌ఆంటోనీ. తిరుపతిలో బుధవారం ఉదయం నటుడు నగరపాలకసంస్థ కూడలి వద్ద, మార్కెట్, గ్రూప్‌తియేటర్స్, ఆలయాల వద్ద ప్రాంతాల్లో ఉంటున్న యాచకులను కలసి వారితో కొంతసేపు ముచ్చటించారు. అనంతరం వారినుంచి వివరాలు సేకరించారు.



# జూనియర్ ఎన్టీఆర్ కటౌట్‌కు మేకలు బలి

### తొమ్మిది మంది అభిమానులపై సుమోటో కేసు నమోదు

**విజయవాడ,మే24,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్టణంలో తొమి ్మది మంది అభిమానులపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసారు. ఈ నెల 21 జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు బందరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న సంతార్పణ చేయాలనుకున్నారు. అందుకోసం 21 తేది తొలిగంటల్లో( అంటే 20వతేది అర్ధరాత్రి 12గంటలు దాటిన తరువాత) భారీ కేక్ కోసారు. ఈ సందర్భంలోనే డప్పు చప్పట్ల నడుమ పోతురాజు స్వామికి బలి ఇచ్చినట్లు ఎన్టీఆర్ కటౌట్ ఎదుట మేకలు కోసారు. కటౌట్ దిగువ భాగంలో ఆ ప్రాణులు రక్తం వారు పోసారు. ఇదంతా కొందరు వీడియోల్లో బందించారు. అయితే విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఈ లోగా రెండు రోజుల తరువాత జరిగిన ఘటన వైరల్ అయింది. ప్రజలు ఘటనను వాట్స్‌యాప్‌లో గమనించి పోలీసుల దృష్టిలో పెట్టారు.

ఫిర్యాదు ఇవ్వడానికి ఎవ్వరు ముందుకు రాకపోవడంతో పోలీసులే సుమోటో కేసు నమోదు చేసారు. నిందితులు తొమ్మిదిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి వికృత చేష్టలను కథానాయకులు ఖండించాలని లేకుండా మరిన్ని వింత పరిస్థితులు నెలకొంటాయని పోలీసులు, ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

### అభివృద్ధి నిరోధకులు ప్రతిపక్షాలు - మేనిఫెస్టోను అమలు చేసిన ఘనత సిఎం జగన్‌దే :మంత్రి ఆదిమూలపు సురేష్

**పొన్నూరు,మే 24,ప్రభాతవార్త:** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. నిడుబ్రోలులో నూతనంగా నిర్మించిన టిడ్కో ఇళ్ళ సముదాయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ పేద ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాభివృద్ధి అని నమ్మిన ముఖ్యమంత్రి జగన్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. విశ్వసనీయత, పారదర్శకతకు పెద్ద పీట వేసి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారన్నారు. సంక్షేమ విప్లవం రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. పేదలకు సంబంధించిన పథకాలలో ఎక్కడా అవినీతి లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నగదు వెళుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడిందన్నారు. టిడిపి హయాంలో పెద్ద ఎత్తున దోపిడి జరిగిందన్నారు. అందుకే ప్రజలు ఆ పార్టీని 23సీట్లకే పరిమితం చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మేనిపెస్టోను పూర్తిగా అమలు చేసిన ఘనత జగన్మోహనరెడ్డిదన్నారు. ప్రకటించిన మేనిపెస్టోను తొలగించిన ఘనత టిడిపిదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అత్యధికంగా వున్న పేద ప్రజలకు లబ్ది చేకూరే విధంగా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పేదలకు అవసరమైన విద్య, వైద్యం రంగాలను బలోపేతం చేశారన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతులను ఆదుకొనేందుకు పెద్ద ఎత్తున పథకాలను ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చారన్నారు. లక్షలాది మందికి ఇళ్ళ స్థలాలు ఇచ్చిన ఏకైకా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాత్రమేనన్నారు. జగన్మోహనరెడ్డి వేసిన ప్రణాళికలను దేశంలోని అనేక రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు చేసేందుకు ప్రణాళికలను రూపొందించుకొంటున్నాయన్నారు. పేదవారి సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. టిడిపి ఎన్నికల ముందు అరకొర వసతులతో తూ.తూ.మంత్రంగా నిర్మాణం చేసి ఓట్లు దండుకోవాలని చూసినప్పటికీ ప్రజలు నమ్మలేదన్నారు. ప్రభుత్వానికి వస్తున్న పేరును ఓర్వలేక టిడిపి కోర్టులకు వెళ్ళి ఆటంకాలు కలిగిస్తుందన్నారు. ప్రభుత్వ శాసనమండలి చీఫ్ విఫ్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తుంటే టిడిపి నాయకులు దాన్ని కూడా రాజకీయంగా వాడుకొంటున్నారన్నారు. రాజధాని ప్రాంతంలో ఇంటి నివేశన స్థలాలు పేదలకు ఇవ్వరాదని టిడిపి కోర్టుకు వెళ్ళిందన్నారు. అయితే కోర్టులు పేదలకు సపోర్టుగా నిలిచాయన్నారు. త్వరలో అమరావతి రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ళ పట్టాలు ఇచ్చే కార్యక్రమం జరుగుతందన్నారు. పేదల పక్షపాతి జగన్మోహనరెడ్డి అయితే సంపన్న వర్గాల పక్షపాతి చంద్రబాబునాయుడన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సజావుగా సాగుతున్నాయన్నారు. అభివృద్ధి ఏం జరిగిందని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలు వారి పాలనలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి నిరోధకులు టిడిపి నాయకులన్నారు. టిడ్కో ఇళ్ళ పంపిణీ ద్వారా 2,368ప్లాట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం 16వందల పైచిలుకు అపార్టుమెంట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా రూ.177కోట్లు లబ్ది చేకూరిందన్నారు. అభివృద్ధిని చూడలేని ప్రతిపక్షం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైపుల్లా, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, వట్టిప్రోలు రంగారావు, అంబటి వెంకటేశ్వరరావు, అమిరినేని సాంబశివరావు, భవనం వంశీరెడ్డిలు పాల్గొన్నారు.



పొన్నూరు నియోజకవర్గ పరిధిలో టిడ్కో ఇళ్లను ప్రారంభిస్తున్న మంత్రి సురేష్, ఎమ్మెల్యే కిలారి తదితరులు

# ఒబిసి స్థితిగతులపై అధ్యయన కమిషన్‌ల సిఫార్సుల అమలు శూన్యమేనా?

### బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన

**గుంటూరు, మే 24, ప్రభాతవార్త ప్రతినిధి:** బిసిల స్థితిగతులపై అధ్యయం చేయటం కసం రెండు కమిషన్స్ వేయటం జరిగిందని, అయితే వాటి అమలులో కాలయాపన జరుగుతోందని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు ఆవేదన వ్యక్తం చేశారు.. బుధవారం ఇక్కడి బిసి సంక్షేమసంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఇప్పటి వరకు కేంద్రస్థాయిలో ఏర్పాటైన కాకా కాలేల్కర్ కమిషన్, బిపి మండల్ కమిషన్స్ కేవలం బిసి నేతల ఒత్తిడి మేరకు కంటి తుడుపుగా కమిషన్స్ వేస్తున్నారనే తప్ప ప్రభుత్వాలు ఆయా సిఫార్సులను ఆమోదించిఅమలు చేయటంలో చిత్తశుద్ధి కన్పించటం లేదన్నారు. కాగా ఓబిసిల తరగతుల నేత మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటికీ మన ఆశలన్నీ అడియాశలయ్యాయని అన్నారు.. త్వరలో ఎన్నికలు రాబోతున్నాయని, అంతేకాకుండా రాజకీయపార్టీలు తమ గెలుపుకోసం ఓబిసిల ఓట్లను పొందటానికి జపం చేస్తున్నాయని అన్నారు.. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఓబిసి కులాల జనాభా లెక్కలు సేకరణ, కేంద్ర, రాష్ట్రల్లో ఓబిసిల మంత్రిత్వ శాఖ ఏర్పాటు , క్రిమిలేయర్‌ను తీసి వేయటం, కేంద్ర సర్వీసుల్లో 27శాతం విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో పొందుపరచటం,

ఉద్యోగ ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీల వలే సదుపాయం కల్పించటం, వంటి ఈ అయిదు డిమాండ్లను పార్లమెంట్‌లోఆమోదించాలని కోరారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార ్యదర్శి

కుమ్మరిక్రాంతి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లే ఈశ్వరరావు, బిసి గుంటూరు అర్బన్ అధ్యక్షుడు ఉప్పుటూరి పేరయ్య, బిసి నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



బౌరంగాబాద్‌లో ప్రమాదంలో మృతి చెందిన నలుగురు సోదరులు (ఫైల్)

## కడసారి చూపులకు వచ్చి కడతేరిపోయిన సోదరులు

### అహ్మదాబాద్‌రోడ్డు ప్రమాదంలో చౌటపల్లికి చెందిన నలుగురు సోదరులు మృత్యువాత

### చౌటపల్లి గ్రామంలో విషాదం

**హుస్నాబాద్,మే24,ప్రభాతవార్త:** అంతర్రాష్ట్రం అహ్మదాబాద్ ప్రాంతం బౌరంగాబాద్‌లో జరిగిన ఓ దుర్ఘటన సిద్దిపేట జిల్లాలోని అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.ఈ ప్రమాద దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు సోదరులు తాము ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృత్యువాతపడ్డ సంఘటన ఇది.గత ఐదు రోజుల క్రితం చౌటపల్లి గ్రామంలో మృతి చెందిన ఎరుకల కనకయ్య పార్థివదేహాన్ని దర్శించుకునేందుకు గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ నుండి చౌటపల్లి గ్రామానికి అన్నదమ్ముల పిల్లలు తమ కుటుంబాలతో సహా విచ్చేసారు.అనంతరం ఐదవరోజున తిరిగి గుజరాత్‌కు వెళ్లి దశదినకర్మ రోజున తిరిగి వస్తామని చెప్పి తమ కుటుంబీకులను చౌటపల్లి గ్రామంలో వదిలేసి అన్నదమ్ములు గుజరాత్‌కు మంగళవారం రాత్రి బయలుదేరి వెళ్లారు.ఈ క్రమంలో బుధవారం తెల్లవారుఝామున తాము ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురై నలుగురు అన్నదమ్ములు కడతేరిపోయారు.ఈ సంఘటనతో చౌటపల్లి గ్రామం ఉలిక్కిపడింది. ఈ ప్రమాదంలో ఒకరి సోదరుని కుమారులు ఇద్దరు కృష్ణ,సంజీవ్,సురేష్,వాసులు సంఘటనాస్థలంలోనే మృతి చెందగా వారికి చెందిన వారి పదేళ్ళ కుమారుడు ఒక్కరే బతికిఉన్నట్లు సమాచారం.వీరంతా గత కొన్నేళ్ళ కిందటే గుజరాత్‌కు బతుకుదెరువు నిమిత్తం వెళ్ళి అక్కడే స్థిరపడినట్లు సమాచారం.అవుడప్పుడు పండుగలకు,పబ్బాలకు వస్తుంటారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.వీరి మృతి సంఘటనతో వారి కుటుంబాలు సైతం చెల్లాచెదురయ్యాయని చెప్పవచ్చు.ఇందులో ఒక వదిన భార్య కుటుంబీకులు అక్కడే మహారాష్ట్ర లేక గుజరాత్‌కు చెందిన వారేనని తెలుస్తోంది.

## విద్యార్థినిపై బ్లేడుతో దాడి

### పోలీసుల అదుపులో నిందితుడు

**సంగారెడ్డి టౌన్, మే 24, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఓ విద్యార్థినిపై బ్లేడ్‌తోదాడి చేసిన ప్రేమోన్మాది సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలాఉన్నాయి. పట్టణంలోని తారా డిగ్రీ కళాశాలలో అఖిలఅనే విద్యార్థిని డిగ్రీలో రెండవ సంవత్సరం చదువుతోంది.అదే కళాశాలలో డిగ్రీరెండవసంవత్సరం చదువుతున్న ప్రవీణ్ కొంతకాలంగా ప్రేమిస్తున్నానని, నన్నుపెళ్లి చేసుకోవాలని ఆమెను వేధిస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం కళాశాలలో పరీక్ష రాసేందుకు వచ్చిన అఖిల దగ్గరకు ప్రవీణ్ వెళ్లి తనను పెళ్లి చేసుకోవాలని, లేదంటే చంపేస్తానంటూ బ్లేడ్‌తో దాడి చేసినట్లు తెలుస్తోంది. అటుగా ఉన్న విద్యార్థులు పరిస్థితిని గమనించి వెంటనే షీ-టీంకు ఫోన్‌చేయగా షీ-టీం కళాశాలకు చేరుకుని ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. విద్యార్థిని అఖిలను పరీక్ష రాసేందుకు పరీక్షా కేంద్రానికి పంపించారు.



బుధవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి, అధికారులు

## ధాన్యం కొనుగోళ్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి గంగుల కమలాకర్

**సంగారెడ్డి బ్యూరో, మే 24, ప్రభాతవార్త:** క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణ ప్రక్రియను పర్యవేక్షించాలని రాష్ట్ర పౌర సరఫరాలు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. బుధవారం మంత్రి జిల్లా కలెక్టర్లతో ధాన్యం కొనుగోళ్లు, కస్టమ్ మిల్లింగ్ రైస్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ధాన్యం సేకరణ, రైస్ మిల్లులకు వాటి తరలింపు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ సీజన్‌లో ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తెచ్చిందని మంత్రి గుర్తు చేశారు. గతేడాది 28.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా ఈ ఏడాది ఇప్పటికే పది లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు. ఈ సారి 4.55 లక్షల మంది రైతుల వద్ద ధాన్యం సేకరించామని తెలిపారు. ధాన్యం దిగుబడులకు అనుగుణంగా అదనంగా 400కొనుగోలు కేంద్రాలను సైతం అందుబాటులో ఉంచడంజరిగిందన్నారు. అకాల వర్షాలు, వడగళ్ల వానల వల్ల రంగుమారిన, తడిసినధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలుచేస్తూ రైతులకు ఊరట నందించిందన్నారు. 21శాతం తేమ కలిగిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేశామన్నారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వివిధ శాఖల అధికా రులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సహకారసంఘాల పాలకవర్గాలతోడ్పాటుతోనే ఇంత పెద్ద ఎత్తున ధాన్యంనిల్వలను కొనుగోలుచేయడం సాధ్యపడిందని మంత్రి ఈ సందర్భంగా వారిని అభినందించారు.ఎలాంటిఇబ్బందులు లేకుండా ధాన్యంకొనుగోలు చేస్తూ, వాటిని భద్రపరిచేందుకువీలుగా అవసరమైనచోట గిడ్డంగులనుగుర్తించాలని సూచించారు.

## నేటి నుండి ప్రారంభం కానున్న రోహిణి కార్తె

**యడ్లపాడు, మే 24, ప్రభాతవార్త :** రోహిణి కార్తెలో ఎండలు తీవ్రత అధికంగా ఉంటుంది. వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. దీంతో మట్టికుండలో ఉంచిన నీటి తాగితే మంచి ఫలితాలు ఉంటాయి. ఫ్రిజ్ వాటర్ తాగడం మంచిది కాదు. ఈ నేపథ్యంలో మే 25వ తేది నుంచి జూన్ 8వరకు ఉండే ఈకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండటమే మంచిది. రోహిణి కార్తె రావటంతో ఏరువా ప్రారంభం అవుతుంది. వానలు సరైన సమయంలో పడితే రోహిణిలోనే వ్యవసాయ పనులు ప్రారంభం అవుతాయి. దీంతో రైతులు పంటలు సాగుచేసేందుకు ముందుకు వస్తారు. రోహిణిలో ఎండలు మెండు అంటారు. రోహిణిలో రోకండ్లు పగిలే ఎండలు కాస్తాయని చెబుతుంటారు. ఇలా ఈ కార్తెతో ఎండాకాలం అంతమైపోతుంది. రోహిణి కార్తెతో వ్యవసాయ కాలం అరంభం అవుతుంది. దీని తరువాత ఒక్కోక్క కార్తె వస్తూ ఉంటాయి. ఇలా మన వ్యవసాయ పనుల కోసం ఒక్కో కార్తెలో ఒకోక్క పనులు నిర్వహించుతూ ఉంటారు.

**..ఎండల తీవ్రత :** రోహిణి కార్తెలో ఎండల తీవ్రత అధికంగా ఉంఽటంది. వడగాలుల ప్రభావం ఉంటుంది. అధిక ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. రోహిణి కార్తె మే 25నుండి జూన్ 8వ వరకు ఉంటుంది కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండటమే మంచిది.

**..ఏం తీసుకోవాలి :** కొబ్బరిబొండాలు, మజ్జిగ, పళ్ల రసాలు, నిమ్మరసం, రాగిజావ వంటి వాటిని తీసుకోవడం వల్ల మనకు అరోగ్యం బాగుంటుంది. పచ్చళ్లు, కారం, వేపుళ్లు వంటి వాటికి దూరంగా ఉండటమే శ్రేయస్కరం. మసాలాలు, వాడకపోవడమే మంచిది. ఇలా రోహిణి కార్తెలో ప్రజలు అప్రమత్తంగా ఉండకపోతే ఇబ్బందులు వస్తాయి. ఈ క్రమంలో రోహిణి ఎండకు తిరగకపోవడమే మంచిది.

**..ఏం ధరించాలి :** ముదురు రంగు దుస్తులు కాకుండా లైటు కలర్ వాటిని ఎంచుకోవాలి. కాటన్ దుస్తులను వాడితే మంచిది. అందులో తెల్ల రంగులో ఉన్నవాటిని తీసుకుంటే ప్రయోజనం. సాధ్యమైనంత వరకు జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బందులు వస్తాయి. దీన్ని గుర్తించి మన దుస్తుల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలి. ముదురు రంగు దుస్తులను కాకుండా తెల్లరంగు వాటిని వేసుకోవడం ఉత్తమం

**..జంతువుకు సైతం :** రోహిణి కార్తెలో జంతువులను సైతం జాగ్రత్తగా కాపాడుకోవాలి. వాటిని నీళ్ల ఉండే ప్రాంతాల్లోనే ఉంచాలి. దీంతో వేడి నుంచి వాటికి కూడా ఉపశమనం లభిసుత ంది. వేసవిలో జంతువులు తాగునీటి కోసం ఎంతో అరాటపడుతుంటాయి. నీళ్ల దొరకకపోతే ఇబ్బందులు పడతాయి. అందుకే వాటిని కూడా మంచిగా చూసుకుని వాటి ప్రాణాలకు ముప్పు లేకుండా ముందుచూపుతో వ్యవహరించాలి. పశువులకు, పక్షులకు తాగేందుకు ఎక్కడిక్కడ నీళ్లతొట్టెలు ఏర్పాటు చేయడం చాలా మంచిది. మీ ఇంటి చుట్టుపక్కలైనా మూగజీవాలకు నీళ్ల అందించడం వాటికి ఉపయోగకరంగా ఉంటుంది.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతకు బహుమతి పంపిణీ

**క్రోసూరు, మే 24 ప్రభాతవార్త :** మండలంలోని దొడ్లేరు గ్రామంలో



మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. ఆద్యంతం ఆహ్లాదకరంగా పోటీలు జరిగాయి. పోటీలలో వివిధ జట్లు పోటాపోటీగా తలపడ్డాయి. క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమ విజేతలకు రూ.10,116లు నగదు, క్రీడా సామాగ్రిని అందించడం జరిగింది.

## జర్నలిస్ట్ చందును పరామర్శించిన యువనేత కోడెల శివరామ్

**సత్తెనపల్లి, మే 24 ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్ట్ చందును బుధవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ పరామర్శించారు. ఈ సందర్భంగా చందు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకున్నారు. అనంతరం చందు కుటుంబసభ్యులకు రూ.25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## ఘనంగా శ్రీ పెద్దింటి అమ్మవారి తల్లి ప్రథమ వార్షికోత్సవం

**అమరావతి, మే 24 ప్రభాతవార్త :** శ్రీ పెద్దింటి అమ్మవారి తల్లి ప్రథమ వార్షికోత్స వం భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 6



గంటలకు విఘ్నేశ్వర పూజతో ప్రారంభమై ఏడు గంటలకు పంచామృత స్నపన, 10 గంటలకు జరుగు కుంకుమార్చన పూజలో భక్తులు పాల్గొన్నారు. పున: నిర్మాణ ప్రోత్సాహకులు నిమ్మ విజయసాగర్‌బాబు, ఆలయ ఛైర్మన్ ఆకుల వాసు పెద్దింటి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## టిడిపి అనుబంధ సంస్థల పదవుల నియామకం

**క్రోసూరు, మే 24 ప్రభాతవార్త :** జిల్లా తెలుగుదేశంపార్టీ అనుబంధ సంస్థల పదవులకు నియామకం జరిగింది. నరసరావుపేటలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమంలో నియమితులైన వారి పేర్లను ప్రకటించారు. జిల్లా బిసి సెల్ ప్రచార కార్యదర్శిగా వల్లాల వెంకటేశ్వరరావు, ఎస్.సి.సెల్ కార్యదర్శిగా దుద్దుల యోహాను, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షునిగా గాదె సూర్యనారాయణ, నియోజకవర్గ బిసి సెల్ ప్రచార కార్యదర్శిగా బత్తుల హనుమంతరావులను ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, మాజీమంత్రి కొల్లు రవీంద్రలు నూతనంగా నియమితులైన వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా పదవులు పొందిన వారు తమ నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, మాజీమంత్రి కొల్లు రవీంద్రలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.కాశయ్య, టి.వెంకట్రావు, ఎన్.సైదా, ఎం.శ్రీనివాసరావు, జి.బాషా, కొమ్మినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అంబటి చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ

**సత్తెనపల్లి, మే 24 ప్రభాతవార్త :** ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం బాధ్యులు కొత్త రామకృష్ణ సామాజిక సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి



అంబటి రాంబాబు అన్నారు. బుధవారం నాడు మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డితో కలిసి ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా పట్టణంలో కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రంలో మజ్జిగ పంపిణీని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేసవికాలంలో చలివేంద్రాల ద్వారా మంచినీరు, మజ్జిగ పంపిణీ చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, వైకాపా కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, వైకాపా అనుబంధ విభాగాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 26న హుస్సేన్ నగరంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

**పెదకూరపాడు, మే 24 ప్రభాతవార్త :** ఎన్టీఆర్ శత జయంతి



ఉత్సవాల్లో భాగంగా హుస్సేన్ నగరం గ్రామంలో మే 26న శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని మాగులూరు ఫౌండేషన్ అధినేత భానుప్రకాష్ తెలిపారు. ఈ ఆవిష్కరణకు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ హాజరుకానున్నారని తెలిపారు. మండల టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్తిమళ్ల రమేష్, కృష్ణారావు, వడ్లమూడి అప్పారావు, కిరణ్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి ఎస్.సి.సెల్ కార్యదర్శిగా దుద్దుల యోహాను

**క్రోసూరు, మే 24 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్.సి.సెల్ కార్యదర్శిగా దుద్దుల యోహాను నియమితులయ్యారు. ఈ మేరకు నరసరావుపేటలో జరిగిన మినీమహానాడులో జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొమ్మాలపాటి శ్రీధర్‌లు యోహాను చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా యోహాను మాట్లాడుతూ జిల్లా ఎస్.సి.సెల్ కార్యదర్శిగా తనను నియమించినందుకు



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు, జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మాలపాటి శ్రీధర్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జె.అరవింద్, చిల్కా విజయ్‌పాల్, బుల్లా బుల్లియ్య, పగడాల రాజు, యేలియ, సి.హెచ్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వాడీ వేడిగా సర్వ సభ్య సమావేశం

**యడ్లపాడు, మే 24, ప్రభాతవార్త :** ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఎప్పటి కప్పుడు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో వారి ద్వారా ప్రజలలోకి తీసుకెళ్ళాలని, అధికారులు ఇటువంటి విషయాలలో ప్రజా ప్రతినిధులకు తగు ప్రాదాన్యత ఇవ్వాలని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. యడ్లపాడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు వారి వారి పరిధిలో నిర్వహించుతున్న కార్యక్రమాలను వివరించారు. ఇందులో భాగంగా మండల స్థాయిలో విద్యా శాఖ నిర్వహించుతున్న కార్యక్రమాలను ఇన్‌చార్జ్ ఎంఇవో అంజనేయులు వివరిస్తుండగా సభ్యులు అడ్డుతగులుతూ గడచిన రెండు సంవత్సరాల నుండి విద్యా శాఖ పూర్తిస్థాయిలో విఫలమైందని, గడచిన పదవ తరగతిలో



మండలం 55శాతం విద్యార్ధులు మాత్రమే ఉత్తీర్ణతకు గల కారణాలు కోరగా దానికి ఎంఇవో వివరిస్తూ కరోనా కారణంగా విద్యార్ధులలో కొంతవరకు నైపుణ్యత తక్కువకారణంగా తగు వుత్తీర్ణతశాతం రాలేదని అనగా దానికి ఎంపీటీసి సభ్యులు కీర్తి అరుణ్‌కుమార్, శ్రీనివాసరెడ్డి అడ్డుతగులుతూ ఉపాధ్యాయులలో చిత్తశుద్ది లోపించిందని, ఉపాధ్యాయులు తగు విధంగా స్పందించకపోవటం కారణమని, దీనికి అధికారులు పట్టించుకోకపోవటంతో ఉత్తీర్ణతరావటంలేదని, విద్యాశాఖకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇచ్చినా స్థానిక ఉపాధ్యాయులు, అధికారులు దానిని గుర్తించకుండా వారికి ఇష్టంవచ్చినట్లు వ్యవహరించటం కారణంగానే ఉత్తీర్ణత లోపించిందని, దీనికి అధికారులే బాధ్యులని అగ్రహం వ్యక్త పరిచారు. తదుపరి రెండు పాఠశాలలకు మధ్యాహ్నం భోజనం పదికిలోమీటర్ల దూరంలో వండి తీసుకు రావటంతో అదికాస్తా నాణ్యతలోపించటం జరుగుతుందని, గడచిన సమావేశాలలోకూడా అధికారుల దృష్టికి తీసుకువచ్చినా దానికి నేటికి స్పందించలేదని, దీనిలో ఎంఇవో లాలూచియే కారణమని అనగా ఒక్కసారిగా ఎంఇవో సభ్యులపై అగ్రహం వ్యక్తపరిచారు. సభ్యులు తగ్గకుండా తీవ్రంగా స్పందించటంతో ఇంతలో ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ కలుగజేసుకొని ఇరువురిని శాంత పరిచి భవిష్యత్‌లో ఇటువంటి విధానాలు అవలంభించినట్లు తెలిస్తే తగుచర్యలు తప్పకుండా ఉంటాయని హెచ్చరించారు. అనంతరం వ్యవశాయ శాఖలో వివరిస్తున్న తరుణంలో ఎంపీటీసి సభ్యులు వివరిస్తూ రెండు పంటలకు ఇకెవైసి లేకపోవటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా రైతుకు కావల్సిన విత్తనాలను అధికారులు అందించాలని కోరటంతో ఎవో వివరిస్తూ అర్‌బికెలలో నమోదు చేసుకున్న రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంటాయిని తెలిపారు. పశువైద్యశాలలో సరిపడా మందులు లేవని దీనికి అధికారులు వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని, అధిక ఖర్చులు పెట్టి అంబులెను ్సలు తెస్తున్న ప్రభుత్వం మందులకు అయ్యే చిన్నపాటి ఖర్చులను చేయటం లేదని అనటంతో పశువైద్యాధికారి వివరిస్తూ పశువులకు మేలైన చికిత్సకొరకే అంబులెన్సులను ప్రభుత్వం ఏర్పాటుచేయటంతో మెరుగైన చికిత్సకాలంలో అందిస్తున్నామని, వైద్యశాలలో రోజువారీ వివిధ జబ్బులకు వస్తున్న పశువులకు మందులు వాడుతున్న కారణంగా కొంతవరకు తక్కువగా ఉన్నాయని, వాటిపై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవటం జరిగిందని, అదీ త్వరలో పూర్తిస్థాయిలో మందులు వైద్యశాలలో ఉండే అవకాశం ఉంటుందని తెలపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో వై హనుమారెడ్డి, వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, ఎంపీటీసి సభ్యులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలి

### ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముందు కాంట్రాక్ట్ ప్రొఫెసర్ల ధర్నా



బుధవారం హైదరాబాద్‌లోని ఉన్నతవిద్యామండలి కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

**హైదరాబాద్, మే24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ 12 యూనివర్సిటీలకు చెందిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఛైర్మన్ డాక్టర్ పరుశురాం, కన్వీనర్ డాక్టర్ ధర్మతేజ, కో కన్వీనర్లు డాక్టర్ రామేశ్వర్, డాక్టర్ వేల్పుల కుమార్, శ్రీధర్ కుమార్ లోథ్, సురేష్, రాజేష్ ఖన్నా, శివారెడ్డి, భూమయ్య, వినితా పాండే, ఉపేందర్, దశరథం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 12 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ యూనివర్సిటీ కాంట్రాక్ట్‌టీచర్లను రెగ్యులరైజ్ చేస్తామని పలుసందర్భాల్లో చెప్పడం జరిగిందన్నారు.కానీ కొందరు ప్రభుత్వఅధికారులు, యూనివర్సిటీల వీసీలు అడ్డుపడుతున్నట్టు వారుఆరోపించారు. జీవోనంబర్ 16ప్రకారం అన్ని నియమ నిబంధనలతో రెగ్యులరైజ్‌చేయడానికి తాముఅర్హులుగా ఉన్నామని వారు స్పష్టం చేశారు. యూజీసీ నిబంధనలకు అనుగుణంగా అన్ని విద్యా ర్హతలు ఉన్నాయని కావున ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కాలేజీల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసినట్టే 12 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.అలా చేయకపోతే యూనివర్సిటీ విద్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని భావించాల్సి వస్తుందని జేఏసీ నేతలు అభిప్రాయపడ్డారు.

12 యూనివర్సిటీల్లో రెగ్యులర్ కంటే ఎక్కువ మంది కాంట్రాక్‌న అసిస్టెంట్ ప్రొఫెసర్లే ఉన్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తాము పాల్గొన్నామని, అలాగే రాష్ట్రం వచ్చిన తరువాత కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని తెలిపారు. గత 9యేళ్లుగా రెగ్యులరైజ్ అవుతామని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నామని.. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి చొరవ తీసుకొని ప్రభు త్వంతో చర్చించి తమను రెగ్యులరైజ్ చేయించేలా చూడాలని కోరారు.

# బెయిలా.. జైలా?

≫ సర రాద్ధంతం కారణంగానే ఈ వ్యవహారంలో ఉద్రిక్తత పెరిగిందని విమర్శలు చేశారు. ఏది ఏమైనా గురువారంతో ఈ హైడ్రామా ముగుస్తుందా లేదా అన్నదే అసక్తికరం.

వైయస్ అవినాష్ రెడ్డి అరెస్ట్ విషయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్న విషయం తెలిసిందే. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ అవినాష్ అరెస్ట్ అయితే కస్టడీ.. విచారణ... సాక్షాల తారుమారు... తదితర కారణాలతో సిబిఐ అధికారులు కొన్ని నెలల పాటు అతనికి బెయిల్ రాకుండా కోర్టులో అడ్డుకుంటారనడంలో సందేహం లేదు. దీంతో ఎట్టి పరిస్థితుల్లో అరెస్టు కాకుండా ముందస్తు బెయిలుతో తప్పించుకోవాలని అవినాష్ వర్గం పథకం రచించింది. ఆ మేరకు ఆయన తల్లి అనారోగ్యాన్ని అడ్డుపెట్టుకొని కర్నూలు నగరంలోని విశ్వభారతి ఆసుపత్రిలో హై డ్రామ నడిపిస్తున్నారు. అందుకు కర్నూలు జిల్లాలోని వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలతో పాటు కడప, అనంతపురం జిల్లాలో చెందిన వారు కూడా కర్నూలు ఆసుపత్రి వద్దకు చేరుకొని సిబిఐ అధికారులను అడ్డుకున్నారు. పోలీసులు అక్కడికి రాకుండా కట్టడి చేయగలిగారు. ఈ క్రమంలో కొనసాగిన డ్రామా గురువారంతో ముగుస్తుంది. తెలంగాణ హైకోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించే అవకాశాలు చాలా తక్కువ అని న్యాయనిపుణులు చెప్తున్నారు. ముందస్తు బెయిల్ తిరస్కరించాలంటే ప్రధాన కారణం 'పారిపోతాడేమో అన్న అనుమానాల' నే పరిగణనలోకి తీసుకుంటారని న్యాయానిపుణులు చెబుతున్నారు. అయితే ఆ సిట్టింగ్ ఎంపీ కావున పారిపోతాడనే వాదనకు బలం లేదన్నారు. కావున బెయిల్ వస్తుందని చెబుతున్నారు. బెయిల్ వస్తే ఇక ఆసుపత్రిలో నాటకం కొనసాగించాల్సి న అవసరం ఉండదు. అదికాక కోర్టు బెయిల్ నిరాకరిస్తే... ఇప్పటికే దాదాపు వారం రోజులుగా కొనసాగిన హై డ్రామ ఇంకా కొనసాగితే ప్రజల్లో వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది కావున డ్రామాను మరో అంశానికి మార్చే అవకాశం ఉంది. బెయిల్ రాని పక్షంలో సిబిఐ అధికారులు ఆసుపత్రిలోకి చొరబడే అవకాశం ఉంది. కావున బెయిల్ వచ్చినా... రాకపోయినా ఆసుపత్రిలో నడుస్తున్న హైడ్రామా మాత్రం ముగిసిపోతుంది అనే వాదన బలంగా వినిపిస్తుంది. బుధవారం ఎపిసోడ్లో ప్రధాన అంశాలు పెద్దగా లేవు. వెఎస్సార్ సోదరి విమలమ్మ మీడియా ముందుకొచ్చారు. సంచలన వ్యాఖ్యలు చేశారు. విశ్వభారతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అవినాశ్ రెడ్డి తల్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవటానికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా వివేకాను చంపివారు బయటే తిరుగుతున్నారని.. అవినాశ్ ఏ తప్పూ చేయలేదని అన్నారు.

అవినాశ్ కు ధైర్యం చెప్పటానికి.. అతని తల్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ఆమె కోసం దేవుడిని ప్రార్థించటానికి తాను కర్నూలు వచ్చానని తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం కష్టాల్లో ఉందని చెప్పుకొచ్చారు. అవినాశ్ తల్లి తన కుమారుడిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారో అనే ఆందోళనతో కృంగిపోయారని ఆమెకు, అవినాశ్ కు ధైర్యం చెప్పటానికివచ్చానన్నారు. ఈకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాశ్ త్వరలోనే బటయపడతారని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్న కాలంలో మా కటుంబాలు అన్నీ చాలా సంతోషంగా ఉండేవని.. కానీ ఇప్పుడా పరిస్థితిలేదని వాపోయారు. ఇప్పుడు మా కుటుంబాల్ని చాలా భయంకరమైన స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా రెండవ అంశం రొటీన్ విషయమే. ఆసుపత్రి ముందు రోడ్డుపై కార్పెట్లు వేసుకొని వైసిపి నాయకులు అలాగే కూర్చుని తమ నిరసన కొనసాగిస్తున్నారు. నిరసన అంటే ఉదయం నుంచి రాత్రి వరకు.... రాత్రి అంతా ఆందోళన చేయడం కాదు. రోడ్డంతా పరచిన కార్పెట్లపై గుంపులు గుంపులుగా కూర్చుని ముచ్చట్లాడుకోవడం. ఓపిక లేని వాళ్ళు కార్పెట్లపై అలాగే పడుకోవడం. పెద్ద నాయకులు లేకపోతే అక్కడే దమ్ము కొట్టడం. అక్కడే టిఫిన్ లాంటివి చేస్తున్నారు. మధ్య మధ్యలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే స్థాయి కీలక నాయకులు వచ్చారంటే వాళ్లతో కలిసి కూర్చొని కొద్దిసేపు ప్లకార్డులు పట్టుకొని సిబిఐ అరెస్టును వ్యతిరేకిస్తూ నినాదాలు చేయడం. తర్వాత మళ్లీ రొటీన్ పిచ్చాపాటీతో టైం పాస్ చేయడం జరుగుతుంది. అయితే మంగళవారం వరకు ఉన్న జనాల్లో బుధవారం సగం మంది మాత్రమే ఉన్నారు. చాలామంది బెయిల్ వస్తుందన్న నమ్మకంతో కడప జిల్లాకు వెళ్లిపోయారు. దీంతో కొంత ఉద్రిక్తత తగ్గిందని చెప్పవచ్చు. అంతేగాక బుధవారం రోజు వివిధ ప్రాంతాల వైసిపి నాయకులు అవినాష్ రెడ్డిని ఆసుపత్రిలో కలిసి ఆయనతో మాట్లాడారు. రక్షణగా నిలుస్తామని ఆయనకు హామీ ఇచ్చారు. అయితే సిబిఐ అధికారులు మాత్రం పెద్దగా కనిపించలేదు. వారు బస చేసిన గెస్ట్ హౌస్ వద్ద గాని, ఆసుపత్రి వద్ద గాని వారి సంచారం కనిపించలేదని చెప్పవచ్చు, బుధవారం రోజు మాత్రం మీడియా వారిని పెద్దగా వ్యతిరేకించకుండా మీడియాతో ఆసుపత్రి ముందున్న నాయకులు మాట్లాడారు. వారిలో ప్రధానంగా కర్నూలు నగరం మేయర్ డి వై రామయ్య ఆసుపత్రి ముందు మీడియాతో మాట్లాడారు. తల్లి ఆరోగ్యం చూసుకుంటున్న కొడుకును అరెస్టు చేయడం అంత అత్యవసరమా.. ఈ కేసులో ఆలస్యం జరిగితే మరేదైనా విపత్కారాలు చోటు చేసుకునే అవకాశం ఉందా... కనీసం మానవత్వం అనేది చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేగాక ఇంతటి ఉత్కంఠకు కారణం మీడియానే అంటూ ఆయన నిందించారు. మీడియాలో వచ్చిన వివిధ రకాల కథనాలు అబద్ధమని అసందర్భమని ఆయన వ్యాఖ్యానించారు. కొన్ని మీడియాలు పనిగట్టుకుని వ్యతిరేక ప్రచారం చేయడం వల్లనే ఇంతటి టెన్షన్ నెలకొందని ఆయన అన్నారు. అవినాష్ రెడ్డి ఎక్కడికి పోడని, విచారణ సంస్థలకు సహకరిస్తారని చెప్పారు. తల్లి అనారోగ్య కారణమేగాని పారిపోయే ఉద్దేశం లేదన్నారు.

## కౌలు చేసి కాజేయాలనుకున్న కౌన్సిలర్..

### భూ వివాదంలో కౌన్సిలర్ చందర్‌నాయక్ అరెస్టు

**వికారాబాద్, మే 24, ప్రభాతవార్త:** భూమిని కౌలు చేసి కాజేయాలను కున్నాడు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూమిని అమ్మజూపాడు. ఈ పని చేసింది ఎవరో కాదు..అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్. బాధితుడి ఫిర్యాదుతో ఆ కౌన్సిలర్ జైలుపాలయ్యాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. సీఐ టంగుటూరి శ్రీను తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డుకు చెందిన చందర్‌నాయక్ శివారెడ్డిపేట్ శివారులోని నగరానికి చెందిన జమునాబాయికి సంబం ధించిన 5.20ఎకరాల భూమిని చాలా సంవత్సరాల నుంచి కౌలుకు చేసు కుంటున్నారు.2009లో నకిలీ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ సేల్ డాక్యుమెంట్ తయారు చేసి తాండూరు కు చెందిన ఓ వ్యక్తి అమ్మ చూపాడు. జమునా బాయి కుమారుడు గోపీచందర్ వికారాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఈ విషయమై ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేపట్టగా..కౌన్సిలర్ చందర్‌నాయక్ నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి జమునా బాయి వద్ద భూమి కాజేశారని విచారణలో తేలింది. ఈ మేరకు కౌన్సిలర్ చందర్‌నాయక్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ టంగుటూరు శ్రీను తెలిపారు.



చందర్ నాయక్

## ఘనంగా చిలుక సుబ్బారావు వర్ధంతి

**అచ్చంపేట, మే 24 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన అచ్చంపేటలో చిలుక సుబ్బారావు మొదటి వర్ధంతిని దళిత బహుజన రీసోర్స్ సెంటర్, టైలర్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. టైలర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఎస్.కె.తాయాబ్,



టైలర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు తిరువారుపాటి ఆంజనేయులు, రీసోర్స్ సెంటర్ మండల కన్వీనర్ సందెపోగు అశోక్‌లు చిన్న సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సందెపోగు అశోక్ మాట్లాడుతూ చిన్న సుబ్బారావు మానవత్వం ఉన్న గొప్ప మనిషి అని అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా పేద వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఆకలి తీర్చటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కంభంపాటి కిరణ్ రమేష్, ఏడుకొండలు, మౌలలి, నిలయ్య, హుస్సేన్ బి తదితరులు పాల్గొన్నారు.

# ఫైనల్ మ్యాచ్‌కు ధోనీపై వేటు?

**చెన్నై:** సిఎస్కే గుజరాత్ టైటాన్స్‌మధ్య జరిగిన తొలి క్వాలిఫయర్ మ్యాచ్ తొమ్మిది నిమిషాలు ఆలస్యంగా ముగిసింది. మతీష పథిరణ రెండో ఓవర్ బౌలింగ్‌చేయడానికి ఒప్పుకోకపోవడంతో అంపైర్లతో ధోనీ వాగ్వాదానికి దిగాడు. దీనితో మ్యాచ్ నాలుగు నిమిషాలు ఆలస్యమైంది. తొలి ఓవర్‌వేసాక తొమ్మిదినిమిషాలపాటు బ్రేక్ తీసుకున్న పతిరన తిరిగొచ్చాక మైదానంలో తగినంత సమయం గడపకపోవడంతో ఆతడు బౌలింగ్‌చేయడానికి అంపైర్లు అంగీకరించలేదు. దీనిపై అంపైర్లతో ధోనీ నాలుగునిమిషాలు చర్చించడంతో పతిరన తిరిగి బౌలింగ్‌చేయడానికి వీలుచిక్కింది. చెన్నై జట్టుకు మేలు జరిగినా ధోనీపై మాత్రం ఫైనల్‌లో నిషేధం ప్రమాదం పొంచి ఉంది. ఈ ఐపిఎల్‌సీజన్‌లో స్లో ఓవర్‌రేట్‌కారణంగా ధోనీ ఇప్పటికే ఒకసారి పెనాల్టీకి గురయ్యాడు. ఇపుడు స్లోఓవర్‌రేట్‌కారణంగా మరోసారి జరిమానా వేస్తారా లేదాఐపిఎల్ రూల్స్ ఉల్లంఘించారని నిషేధం వేస్తారా అనేది ఉత్కంఠగా ఉంది. ఒకవేళ ధోనీపై ఒకమ్యాచ్ నిషేధం విధిస్తే మే 28న అహ్మదాబాద్ వేదికగాజరుగనున్న ఫైనల్‌కు ఆతడు దూరం అవుతాడు. అంపైర్లతో ఐదునిమిషాలపాటు వాగ్వాదం అనవసరం దానివల్ల ఆట ఆగిపోయింది. అలాచేసే బదులు మరో బౌలర్‌తో బౌలింగ్‌చేయించాల్సింది. మ్యాచ్‌ముగిసిన తర్వాతధోనీ ఈ విషయంలో పశ్చాత్తాపం ప్రకటిస్తాడేమో అని కామెంటేటర్ సైమన్‌డౌల్ అన్నాడు. ఐపిఎల్ ఎంతో పెద్దది మరోఫైనల్‌మాత్రమే అనలేం. ఒకప్పుడు ఎనిమిది టీమ్‌లు ఉండేవి. ఇపుడు పదిజట్లుఉన్నాయి. కేవలం మరో ఫైనల్ అనలేం. ఇందుకోసమే రెండునెలలు కష్టపడ్డారు. ప్రతి ఒక్కరూ తాముచేయాల్సింది చేసారు. మిడిలార్డర్‌కు ఛాన్స్‌లు రాలేదు. గుజరాత్ జట్టు అద్భుతంగా ఆడింది. వారెంతో లక్ష్యాలు ఛేదించారు. వారిని కట్టడిచేయాలనేదే ఆలోచన. కానీ టాస్ ఓడటం మంచేచేసిందని మ్యాచ్ అనంతరం ధోనీ చెప్పాడు.




## టీమిండియాకు మరో ఇద్దరు సూపర్‌స్టార్లు!

**ముంబయి:** ఐపిఎల్ చరిత్రలో అత్యంత సక్సెస్‌ఫుల్‌జట్టుగా ముంబయి ఇండియన్స్‌కు పేరుంది. టీమిండియా స్టార్ రోహిత్‌శర్మ సారథ్యంలో ఏకంగా ఐదుసార్లు టైటిల్ గెలిచి ఇంతవరకూ మరే ఇతర జట్టుకు సాధ్యంకాని రీతిలో రికార్డుసృష్టించింది. ప్రస్తుతం టీమిండియా స్టార్లుగా కొనసాగుతున్న ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా, పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా ముంబయికి ఆడి లైమ్‌లైట్‌లోకి వచ్చినవాళ్లే. ఇద్దరితోపాటు ఇషాన్‌కిషన్, సూర్యకుమార్‌యాదవ్ వంటి ఎంతోమందిప్రతిభావంతులకు లైఫ్ ఇచ్చింది ముంబయి ఫ్రాంచైజీ. ఐపిఎల్ సీజన్‌లో వరుస ఓటములు ఎదుర్కొన్న ముంబయి తిరిగిపుంజుకుని ప్లే ఆఫ్స్‌లో ప్రవేశించింది. టాప్4తో లీగ్‌దశను ముగించిన రోహిత్‌సేన లక్నో సూపర్‌జెయింట్స్‌తో తలపడుతోంది.హార్థిక్ బుమ్రా లాగే రానున్న రెండేళ్లలో టీమి5ండియాకు ముంబయి ఫ్రాంచైజీ ఇద్దరు స్టార్లను అందిస్తుందని రోహిత్‌శర్మ పేర్కొన్నాడు. తిలక్‌వర్మ,నేహాల్‌వధేరాలు రానున్న రెండేళ్లలో సూపర్‌స్టార్లు అవుతారు. అప్పుడు మాజట్టును అందరూ సూపర్‌స్టార్ల టీమ్ అంటారు. వాళ్లకు మేమిచ్చే శిక్షణ అలాంటిది. ఇద్దరూ మా జట్టుకే కాదు టీమిండియాలోనూ కీలకంగా వ్యవహరించేస్థాయికి ఎదుగుతారని రోహిత్ ప్రశంసించాడు. ఇక నేహాల్ వధేరా ఈ ఏడాదే ఐపిఎల్‌లోకి వచ్చాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లో 214 పరుగులు చేసాడు. నేహాల్ అత్యధిక స్కోరు 64. తెలుగు క్రికెటర్ తిలక్‌వర్మను గత ఏడాదిముంబయికొనుగోలుచేసింది. గత ఐపిఎల్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన ఈ హైదరాబాదీ బ్యాటర్ 397 పరుగులుసాధించాడు. ముంబై తరఫున రెండో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక ఈసీజన్‌లో ఇప్పటివరకూ తొమ్మిది మ్యాచ్‌ల్లో 274 పరుగులు స్కోరుచేసాడు. గాయం కారణంగా తిలక్ కొన్ని మ్యాచ్‌లకు దూరం అయ్యాడు.

## ఐపిఎల్ టోర్నీ గెలవాలని ముంబయి ఫ్యాన్స్ పూజలు



**ముంబయి:** ఐపిఎల్ 16వ సీజన్‌లోభాగంగా రెండో ఎలిమినేటర్ మ్యాచ్‌కు రంగం సిద్ధం అయింది. క్వాలిఫయర్ అర్హతకోసం పాయింట్ల పట్టికలో 3,4 స్థానాల్లో నిలిచిన జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. లక్నోసూపర్‌జెయింట్స్ ముంబయి ఇండియన్స్ టీమ్‌లమధ్య మరో ఆసక్తికరమైన పోరు జరగనుంది. ఆర్సీబీ బెంగళూరుజట్టు అనూహ్యంగా తన చివరిమ్యాచ్ ఓడిపోవడంతో ప్లే ఆఫ్స్ చేరిన ముంబయి టీమ్ ఈ మ్యాచ్‌లో గెలిచితీరాలన్న పట్టుదలతో ఉంది. అంతేకాకుండా ఆరోసారి ఐపిఎల్‌ట్రోఫీని ముద్దాడేందుకు ముంబయి ఇండియన్స్ తహతహ లాడుతోంది. అంతేకాకుండా జట్టుఫ్యాన్స్‌కూడా తమ టీమ్ టోర్నీ గెలవాలని పూజలు చేస్తున్నారు. మ్యాచ్‌ప్రారంభానికి కొన్ని గంటలుముందే జట్టు ఓనర్ రిలయన్స్ అధినేత ముకేష్ అంబాని ముంబయిలోని ప్రముఖ సిద్ధివినాయక ఆలయాన్ని దర్శించుకున్నారు. కుమారుడు ఆకాశ్‌కోడలు శ్లోకా మనవడు పృథ్వీతోకలిసి గణేశుడిని సందర్శించుకున్నారు. రోహిత్ టీమ్ గెలుపును ఆకాంక్షిస్తూ కుటుంబసమేతంగా ప్రత్యేకపూజలుచేసారు. భారీ భద్రతతో ఆలయానికి వచ్చిన అంబాని మనవడు పృథ్వీని ఎత్తుకుని ఆలయంలోకివెళ్లారు. ఎలిమినేటర్ మ్యాచ్ ప్రారంభం అవుతున్న క్రమంలో అంబాని ఆలయాన్ని దర్శించుకోవడం ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రస్తుతం ఎలిమినేటర్‌మ్యాచ్‌లో గెలిచిన జట్టు క్వాలిఫయర్2లో గుజరాత్ టైటాన్స్‌తో ఢీకొట్టనుంది. ఓడితేమాత్రం ఈసీజన్‌లో జట్టు పోరాటం ముగుస్తుంది.



## టీమిండియాపై జోరుగా అంచనాలు!

**ముంబయి:** ఐపిఎల్ పూర్తయిన వెంటనే త్వరలోనే ఐసిసి ఈవెంట్ వస్తోంది. వచ్చేనెలలో టీమిండియా ఆస్ట్రేలియాలమధ్య ప్రపంచ టెస్టుఛాంపియన్‌ఫైనల్ జరుగుతుంది. ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానంలో జూన్ ఏడు11 తేదీలమధ్య జరుగనున్నది. ఇప్పటికే ఒక బ్యాచ్ క్రికెటర్లు లండన్‌కు బయలుదేరివెళ్లారు. ఇక ఐపిఎల్ 2023లో సత్తాచాటుతున్న టీమిండియా మాజీ వైస్‌కెప్టెన్ అజింక్యరహానె తిరిగి జట్టులో చోటు సాధించాడు. మిడిలార్డర్‌బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా జట్టుకు దూరం అయిన నేపథ్యంలో రహానె వచ్చాడు. ప్రధాన పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా వెన్నునొప్పి కారణంగా యాక్సిడెంట్‌కారణంగా వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్‌పంత్ డబ్ల్యుటిసి ఫైనల్‌కు అందుబాటులోకి రావడంలేదు. ఈనేపథ్యంలో భారత తుదిజట్టును టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి అంచనావేసాడు. ఐసిసి రివ్యూషోలో మాట్లాడుతూ రహానెకు కచ్చితంగా ప్లేయింగ్ 11లో చోటుదక్కుతుందని అన్నాడు. ఇక కెల్‌రాహుల్ గాయం కారణంగా దూరమైన నేపథ్యంలో రోహిత్‌శర్మకు జోడీగా సూపర్‌ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్‌గిల్‌ను మరో ఓపెనర్‌గా ఎంపికచేసాడు. ఓవల్‌పిచ్‌పై స్టార్‌స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్రజడేజా, రవిచంద్రన్‌అశ్విన్ సత్తాచూపగలరని అంచనావేసాడు. ఇక బుమ్రాలేకపోవడంతీరని లోటే అన్నాడు. మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్‌రూపంలో పేస్‌విబాగం పటిష్టంగా ఉందన్నాడు. ఇక వికెట్‌కీపర్‌గా కెఎస్‌భరత్ ఉండవచ్చన్నాడు. ఫైనల్‌తో ఆసీస్‌పోరుకు రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లి, అజింక్యరహానె, రవీంద్రజడేజా, కెఎస్‌భరత్, శార్దూల్‌ఠాకూర్, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారని రవిశాస్త్రి అంచనావేసాడు.

## డాట్‌బాల్స్‌కు బదులు మొక్కలు!

### బిసిసిఐ పర్యావరణ పరిరక్షణ కార్యాచరణ

**చెన్నై:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ ముగింపుదశకు చేరింది. సిఎస్కే, గుజరాత్ టైటాన్స్‌మధ్య జరిగిన క్వాలిఫయర్ మ్యాచ్‌లో సిఎస్కే గెలిచి పదోసారి ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. అయితే ఈమ్యాచ్‌ద్వారా ఒక ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. మ్యాచ్‌ల్లో డాట్‌బాల్‌వేస్తే స్కోరుబోర్డులో ఆస్థానంలో సున్నానుకానీ చుక్కగుర్తునుకానీ చూపిస్తారు. కానీ క్వాలిఫయర్‌వన్‌లోమాత్రం ఈ బ్రాడ్‌కాస్టసంస్థ స్కోరుబోర్డులో డాట్‌బాల్ స్థానంలో ఒక వృక్షం గుర్తునుచూపించింది. ఒక్కో డాట్‌బాల్‌స్థానంలో ఒక్కొక్క మొక్కను చూపించింది. స్కోరుబోర్డుపై సున్నాకు బదులు మొక్కకనిపించడం ఏంటని ఫ్యాన్స్ ఉత్కంఠగా చూసారు. పర్యావరణం పెంపొందించడంకోసం బిసిసిఐ చేసిన వినూత్న ఆలోచన అని తెలిసింది. ఈసారి ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌లో ప్రతి మ్యాచ్‌లో నమోదయిన ఒక్కో డాట్‌బాల్‌కు 500 చొప్పున మొక్కలను నాటాలని బోర్డునిర్ణయించిందని సమాచారం. పర్యావరణరక్షణకోసం తమవంతు బాధ్యతగా బిసిసిఐ ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ అంశాన్ని మ్యాచ్‌కామెంటేటర్ సైమన్‌డౌల్ వెల్లడించాడు. గుజరాత్ టైటాన్స్, సిఎస్కేజట్ల మ్యాచ్‌లో హార్థిక్ టీమ్ 34 డాట్‌బాల్స్‌వేసారు. ఈలెక్క ప్రకారం బిసిసిఐ 17వేల మొక్కలునాటాల్సి ఉంటుంది. చెన్నై బౌలర్లు గుజరాత్‌కంటే ఎక్కువ డాట్‌బాల్స్‌వేసారు. మొత్తం 38 బంతులకు పరుగులేమి ఇవ్వలేదు. దీనితో బిసిసిఐ 19వేల మొక్కలునాటాల్సి ఉంటుంది. మొత్తంగా ఈమ్యాచ్‌లో 72 డాట్‌బాల్స్ నమోదుకాగా ఈలెక్కలప్రకారం బిసిసిఐ 36వేల మొక్కలు నాటాల్సి ఉంటుంది. అలాగే లక్నో,ముంబయిజట్లు, శుక్రవారం క్వాలిఫయర్2, ఆదివారం ఫైనల్‌లో వేసే డాట్‌బాల్స్ అన్నీ కలిస్తే సుమారు రెండులక్షలమొక్కలవరకూ బిసిసిఐ నాటాల్సి ఉంటుంది.

## లండన్ ఫ్లైట్ ఎక్కిన మహ్మద్‌సిరాజ్

**హైదరాబాద్:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ ఆడేందుకు భారత్ ఆసీస్‌జట్లు సిద్ధం అవుతున్నాయి. ఈ ఫైనల్ మ్యాచ్‌కు ఇప్పటికే రెండుదేశాల క్రికెట్‌బోర్డులు తమజట్లు ప్రకటించాయి. టెస్టుల్లో నిలకడగా రాణించిన టీమిండియా ఈ ఏడాది డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరింది. ప్రత్యర్థిగా న్యూజిలాండ్ స్థానంలో ఆస్ట్రేలియా వచ్చింది. ఈ ఫైనల్‌మ్యాచ్‌కోసం ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌నుంచి వైదొలిగిన వేరువేరు జట్లలో ఉన్న టీమిండియా ప్లేయర్లు లండన్ బాటపట్టారు. ఆర్సీబీ ఏస్‌బౌలర్ మహ్మద్‌సిరాజ్ కొద్దిసేపటి కిందటే లండన్ విమాన ంఎక్కాడు. తెల్లవారుఝామున శంషాబాద్ ఎయిర్‌పోర్టునుంచి లండన్‌కు బయలుదేరినట్లు చెపుతూ ఒ ఫోటోను ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. విమానంలోని విండోఫోటోను షేర్‌చేసాడు. ఐపిఎల్‌లో సిరాజ్ సత్తాచాటాడు. తన ఐపిఎల్ కెరీర్‌బెస్ట్ బౌలింగ్ ఫిగర్‌ను నమోదు చేసాడు. 14 మ్యాచ్‌లను ఆడిన ఆతడు 376పరుగులు ఇచ్చి 19 వికెట్లను కూల్చాడు. ఆతడి బెస్ట్ బౌలింగ్ పిగర్ 4/21, 7.52 ఎకానమీ అందుకునానడు. డబ్ల్యుటిసి ఫైనల్స్ ఆడే టీమిండియాలో ఆతడే ప్రధాన బౌలర్.

## వాణిజ్యం

# వడ్డీరేట్ల పెంపు మా చేతుల్లో లేదు : ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, మే 24:** వడ్డీరేట్ల పెంపును నిలిపి వేయడం అనేది తమ చేతుల్లో లేదని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. ఇది పూర్తిగా క్షేత్రస్థాయి పరిస్థితులపైనే ఆధారపడి ఉంటుందని వ్యాఖ్యలు చేశారు. చాలా మంది రేట్ల పెంపును నిలిపి వేయాలని తనకు సూచిస్తున్నారని దాస్ తెలిపారు. అయితే అది పూర్తిగా క్షేత్రస్థాయి పరిస్థితులు, ఆర్థిక వ్యవస్థ గమనం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. తనకు తానుగా తీసుకునే నిర్ణయం కాదని తెలిపారు. మరోవైపు రిటైల్ ద్రవ్యోల్బణం కొంత తగ్గు ముఖం పట్టిందని గుర్తుచేశారు. అయితే ఇంతటితో సంతృప్తి చెందడం సబబు కాదని పేర్కొన్నారు. మే నెలలో ద్రవ్యోల్బణం 4.7శాతం దిగువకు చేరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఏప్రిల్ లో రిటైల్ ధరల ఆధారిత ద్రవ్యోల్బణ సూచి 4.7శాతంగా నమోదైన విషయం విదితమే. భారత బ్యాంకింగ్ వ్యవస్థ స్థిరంగా, బలంగా ఉందని శక్తికాంత దాస్ అన్నారు. బలమైన మూలధన నిల్వలున్నాయన్నారు. ద్రవ్యలభ్యత కావాల్సిన స్థాయిలో ఉందన్నారు. ఆస్తుల నాణ్యత కూడా మెరుగవుతోందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచేందుకు కావాల్సిన అన్ని చర్యలను ఆర్‌బిఐ తీసుకుంటుందని హామీఇచ్చారు. రూ.2వేలనోట్ల మార్పిడి ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతుందని శక్తికాంత దాస్ అన్నారు. ఆర్‌బిఐ క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని తెలిపారు. నగదు నిర్వహణలో భాగంగా రూ.2వేల నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించిన విషయం విదితమే.



## ఒకే రోజు రూ.90వేల కోట్లు

### ఆర్నాల్ట్ సంపద ఆవిరి


**వాషింగ్టన్, మే 24:** అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావానికి సంపన్నుల ఆస్తుల విలువ ఒక్కోసారి తీవ్ర ఒడుదుడుకులకు లోనవడం తెలిసిందే. ఈ క్రమంలో ప్రపంచ కుబేరుల్లో అగ్రస్థానంలో ఉన్న బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద ఒక్కరోజే అత్యధికంగా 11 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.90వేల కోట్లు ఆవిరయ్యాయి. అమెరికా ఆర్థిక సంక్షోభం ముంగిట ఉందని, దీంతో లగ్జరీ వస్తువులకు డిమాండ్ తగ్గనుందనే ఆందోళనల నేపథ్యంలో ఆ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి. ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ స్థాపించిన ఎల్‌విఎంహెచ్ కంపెనీ లగ్జరీ ఉత్పత్తులకు పెట్టింది పేరు. వివిధ బ్రాండ్లతో ఖరీదైన హ్యాండ్‌బ్యాగులు, షాంపేలు, అత్యంత ఖరీదైన



గౌన్లతో సహా ఇతర వస్తువులను తయారు చేస్తుంది. ఈ యూరప్ లగ్జరీ బ్రాండ్లకు అమెరికాతోపాటు ఆసియా దేశాలు అతిపెద్ద మార్కెట్. ఎల్‌విఎంహెచ్ 2022 నివేదిక ప్రకారం, ఆ సంస్థ ఉత్పత్తుల అమ్మకాల్లో అమెరికా వాటా 27శాతం కాగా ఆసియా వాటా 30శాతం. ఇటీవల ఇవి భారీగా పెరగడంతో 2023లో బెర్నార్డ్ సంపద కూడా భారీగా పెరిగింది. కేవలం గత సంవత్సర కాలంలోనే ఆ కంపెనీ వృద్ధిలో 25శాతం పెరుగుదల కనిపించింది. అయితే ఇటీవల అమెరికాలో మాంద్యం భయాలు నెలకొన్న వేళ, అంతర్జాతీయ మార్కెట్లో దీని ప్రభావం లగ్జరీ బ్రాండ్లపై పడింది. దీంతో ఆ రంగంలోని కంపెనీల విలువ 30 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవి చూశాయి. వీటిలో అత్యధికంగా హెర్మెస్ ఇంటర్నేషనల్ 5.5శాతం నష్టపోగా, ఆర్నాల్ట్‌కు చెందిన ఎల్‌విఎంహెచ్ కూడా సుమారు5శాతం పడిపోయింది. ఫ్రెంచ్ లగ్జరీ సంస్థ కేరింగ్ ఎస్‌ఎ కూడా రెండు శాతం నష్టపోయింది. ఇలా లగ్జరీ బ్రాండ్ల షేర్ల పతనం అత్యంత కుబేరుడైన బెర్నార్డ్ ఆర్నాల్ట్‌పై తీవ్రంగానే పడింది. ఆయన మొత్తం సంపదలో కేవలం ఒక్కరోజే 11 బిలియన్ డాలర్లు కలిగిపోయింది.


## నంబర్ 2 బిలియనీర్ అదానీ

**న్యూఢిల్లీ, మే 24:** దాదాపు నాలుగు నెలల తర్వాత గౌతమ్ అదానీకి మంచి రోజులు మళ్లీ తిరిగొచ్చాయి. భారత బిలియనీర్ కొన్ని నెలల కిందట ఆసియాలోనే కాక ప్రపంచ కుబేరుల జాబితాలో రికార్డులను సృష్టించారు. హిండెన్ బర్గ్ నివేదికతో ఏర్పడిన తుపాను అదానీ గ్రూప్ వ్యాపారాలను అతలాకుతలం చేసేసింది. దీని నుంచి తేరుకోవడానికి అదానీ గ్రూప్ చేయని ప్రయత్నం లేదు. అయితే తాజాగా సుప్రీం కోర్టులో సెబి దర్యాప్తు వ్యవహారంలో ఊరట లభించిన తర్వాత గ్రూప్ షేర్లు పరుగులు తీస్తున్నాయి. దీంతో ఆయన సంపద రోజు రోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతం ఆసియాలో భారత వ్యాపారి ముఖేష్ అంబానీ మొదటి స్థానంలో ఉండగా, గౌతమ్ అదానీ రెండవ స్థానానికి పరిమితమయ్యారు. అలాగే బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో అదానీ ఇప్పుడు 23 స్థానాల నుంచి 18వ స్థానానికి చేరుకు న్నారు. ప్రస్తుతం ఆయన ఆస్తుల విలువ 64.2 బిలి యన్ డాలర్లుగా ఉంది. నికర విలువ 4.38 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. ప్రపంచంలోని టాప్-10 సంప న్నుల్లో తొమ్మిది మంది అమెరికన్లు ఉన్నారు. బిల్గేట్స్ 125 బిలియన్ డాలర్లతో 4వ స్థానంలో, వారెన్ బఫెట్ 113 బిలియన్ డాలర్లతో 5వ స్థానంలో, లారీ ఎల్లిసన్ 111 బిలియన్ డాలర్లతో 6వ స్థానంలో ఉన్నారు. లారీ పేజ్ 111 బిలియన్ డాలర్లతో 7వ స్థానంలో, స్టీవ్ బాల్మెర్ 110 బిలియన్లతో 8వ స్థానంలో, ఎస్గ్గే బ్రిన్ 105 బిలియన్ డాలర్లతో 9వ స్థానంలో, 90.3 బిలియన్‌లతో మార్క్ జుకర్‌బర్గ్ 10వ స్థానంలో కొనసాగుతున్నారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. చైనా, అమెరికా ఆర్థిక వ్యవస్థలపై ఆందోళనలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీనపరిచాయి. దీంతో మార్కెట్లు నష్టపోయాయి. చివరికి సెన్సెక్స్ 208 పాయింట్లు క్షీణించి 61,773 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 62 పాయింట్లు నష్టపోయి 18,285కి దిగజారింది. సన్‌ఫార్మా, టైటాన్, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టి, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మహీంద్రా సిఐఇ ఆటోమోటివ్ లిమిటెడ్ ప్రమోటర్ కంపెనీ మహీంద్రాఅండ్‌మహీంద్రా తమ మిగిలిన మొత్తం వాటాలను విక్రయించినట్లు కంపెనీ తెలిపింది. దీంతో మహీంద్రా సిఐఇ షేరు ఇంట్రాడేలో 9శాతానికిపైగా పుంజుకొని రూ.493.65 వద్ద రికార్డు గరిష్టానికి చేరింది. చివరికి 4.55 శాతం పెరిగి 473.45 రూపాయల వద్ద నిలిచింది.



## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

**ముంబై, మే 24:** ఇటీవలి కాలంలో వరుసగా తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు బుధవారం మళ్లీ పెరిగాయి. 22 క్యారెట్లు 10 గ్రాముల బంగారానికి రూ.250, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.260 మేర పెరిగింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,250, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.61,360 వద్ద ట్రేడవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,400, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.61,510 మేర కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్లు రూ.56,250, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.61,360 మేర ట్రేడవుతోంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర 56,250 రూపాయలు, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.61,360మేర ఉండగా, చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,650, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర 61,800 రూపాయలుగా ఉన్నాయి.



## ఉద్యోగులపై వేటువేస్తున్న అలీబాబా

**చైనా, మే 24:** చైనాకు చెందిన అలీబాబా గ్రూప్ కూడా తాజాగా ఉద్యోగుల కోతలకు ఉపక్రమించింది. ఆన్‌లైన్ కంప్యూటింగ్ అండ్ స్టోరేజ్ సేవలను అందించే క్లౌడ్ డివిజన్‌లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించాలని నిర్ణయించింది. అలీబాబా గ్రూప్ తీసుకున్న లేఆఫ్ నిర్ణయం వల్ల క్లౌడ్ యూనిట్‌లో పనిచేస్తున్న దాదాపు 7శాతం మంది ఉద్యోగులు ప్రభావితం అవుతారని తెలుస్తోంది. త్వరలో ఐపిఒకు వెళుతున్న సంస్థ తన కార్యకలాపాలను క్రమబద్ధీకరించినందున ఈ నిర్ణయం వచ్చిందని తెలుస్తోంది. కంపెనీ బాధిత ఉద్యోగులకు కంపెన్సేషన్ ప్యాకేజీని అందించడం ప్రారంభించింది. చైనీస్ టెక్ దిగ్గజం ఇటీవల కైనియావో అనే దాని లాజిస్టిక్స్ విభాగంతో సహా, నాలుగు వ్యాపార యూనిట్ల కోసం లిస్టింగ్, నిధులను సేకరించే ప్రణాళికలను వెల్లడించింది. ఈ ప్రణాళిల్లో భాగంగా చైనాకు చెందిన అతిపెద్ద క్లౌడ్ సేవల కంపెనీ వచ్చే యేడాది పబ్లిక్ ఇష్యూకి వెళ్లనుందని తెలుస్తోంది. చైనా సాంకేతికత రంగంపై రెండేళ్ల పాటు కొనసాగిన రెగ్యులేటరీ అణచివేతల తర్వాత కంపెనీని మొత్తం ఆరు ముక్కలుగా విభజించాలని అలీబాబా గ్రూప్ నిర్ణయించింది. ఇటీవలి త్రైమాసికంలో అలీబాబా క్లౌడ్ విభాగం 2.69 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని నివేదించింది. గత యేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది దాదాపు 2శాతం తక్కువని తెలుస్తోంది. టెక్ కంపెనీలు గత యేడాది చివర్లో ఉద్యోగులను తొలగించడం ప్రారంభించిన విషయం విదితమే.




## మాల్స్‌లో ఫోన్ నంబర్లకు కేంద్రం బ్రేక్

**ముంబై, మే 24:** సాధారణంగా మనం షాపింగ్‌కి వెళ్లినప్పుడు బిల్లింగ్ సమయంలో చాలా సంస్థలు వినియోగదారులను మొబైల్ నంబర్ అడుగుతుంటాయి. ఇది చాలా చోట్ల జరుగుతూనే ఉంటుంది. అయితే దీనిపై ఫిర్యాదులు పెరిగిపోవడంతో ప్రభుత్వం ఇప్పుడు చర్యలు చేపట్టింది. వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ పద్ధతికి స్వస్తి చెప్పే దిశగా కసరత్తు చేస్తోంది. ఇందుకోసం ఒక హెచ్చరికను జారీచేయాలని నిర్ణయించింది. ఈ సమస్యపై అనేక ఫిర్యాదులు అందినందున తాజా చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ వెల్లడించారు. ఎవరైనా వ్యాపారి కస్టమర్ల నుంచి మొబైల్ నంబర్ ఇవ్వాలని పట్టుబట్టడం అన్యాయమైన వాణిజ్య విధానం కిందకు వస్తుందని ఆయన అన్నారు. కొన్ని చోట్ల మొబైల్ నంబర్ ఇవ్వడానికి నిరాకరిస్తే, వారికి సేవలు అందించడానికి నిరాకరిస్తున్నట్లు ఫిర్యాదుల్లో అనేక మంది తెలిపారు. అదే సమయంలో మొబైల్ నంబర్ లేకుంటే బిల్లు జనరేట్ కావడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. అయితే ఈ చర్యలు చట్టానికి విరుద్ధమైనవి కాబట్టి కస్టమర్లు సమ్మతిస్తే తప్ప వారి మొబైల్ నంబర్లు తీసుకోకూడదు. భారతదేశంలో వినియోగదారులు కొనుగోలు తర్వాత బిల్లింగ్ కోసం మొబైల్ నంబర్ వివరాలు అందించాల్సిన అవసరం లేదు. వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా సమస్యను పరిష్కరించడానికి రిటైల్ పరిశ్రమకు, సిఐఐ, ఫిక్కీ, అసోచామ్ వంటి సంస్థలకు ఒక సలహా పంపబడుతుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14